Vol. VII
No, 1.

10th August, 1971.
19th Sravan, 1893 S. E

# ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

1. Oral Answers to Questions ... 1

2. Short - Notice Qestions to Answers ... 31

3. Notice of Privilege Motion against on Officer of the Legislature Secretariat ... 35

4. Failure to conduct elections to the Boards of Ayurveda and Homoepathi in Telangana. ... 40

5. Acknowledgment by Ministers of letters from Members. ... 44

6. Business of the House. ... 34

7. Motion re.: Congratulations to Prime Minister on the Indo - Soviet Friendship Treaty. ... 44

8. Papers laid on the Table of the House.

   1. Amendments to Rules relating to Registry of Transfer of ownership of properties under the Hyderabad Municipal Corporation Act. ... 64

   2. Amendments to Scavengers Service Rules issued under the Hyderabad Municipal Corporation Act. ... 64

9. Annual Financial Statement (Budget) for 1971-72. ... 64

   Voting of Demands for Grants - Co-operation- Demans No. XXIII, ... 64

APPENDIX ... 88

PRINTED BY THE DIRECTOR OF PRINTING
GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD
AT M/S. THE NELLORE PRINTERS ASSOCIATION, NELLORE.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

Twentieth day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Tuesday, the 10th August, 1971.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS.

### 'FIVE DAY WEEK' FOR GOVT. OFFICES

341—

*1973 Q:— Smt. J. Eshwari Bai (Put by Sri Vavilala Gopalakrishnayya (Sattenapally): Will hon. the Chief Minister be pleased to state:

(a) Whether the Andhra Pradesh Government will have 'Five Day Week' for Government Offices on the lines of Mysore Government; and

(b) if not, the reasons, therefore?

The Cheif Minister (Sri K. Brahamananda Reddy)

(a) The answer is in the negative.

(b) This Government have not considered any proposal to adopt 'five day week' for Government Offices in this State.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- మైసూరు స్టేటు 5, 6 డేస్ ఎడ్మినిస్ట్రేషన్ నడుపుతున్నది. దాని వివరాలు ఏమైనా మీకు తెలిసినవా ? అది ఎఫెక్టివ్‌గా ఉంటుందని గవర్నరుగారు కూడా చెబుతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మండే టు ఫ్రైడే వర్కు చేస్తామని సాటర్‌డే, సండే సెలవని ఇది మూడునెలలు ట్రయల్ ఇస్తామని చెప్పినారు. ఆఫీసెస్ ఫంక్షనింగు 10 ఎ. ఎమ్. దగ్గరనుంచి 5-45 పి. ఎమ్. వరకు ఉంటుందని అరగంట లంచ్ 1-30 నుంచి 2 గంటల వరకు ఉంటుందని, ఇవి సెక్రటేరియట్, ఆ సెక్రటేరియట్‌కు దగ్గరవున్న ఆఫీసెకు ఈ అవర్సు అని మిగిలిన ఆఫీసెస్, 9-15 ఎ. యమ్. టు 5-00 పి. యమ్. అని Distilleries; Breweries: Supervisory staff of the P. W. D working on the projects throughout the State; Industrial Training Institutes; Enginering Research Institute; Field, executive and supervisory staff working in gardens, public works, nurseries, research stations, laboratories, zoological gardens etc. వీళ్లకు ఎప్లయి కాదని తరువాత గవర్నమెంటు ప్రింటింగు ప్రెస్‌లో ఏదో కండిషన్సు పెట్టి వర్కు చేయాలనివుంది. తరువాత ఇంకొకటి ముఖ్యమైన విషయం ఏమంటే Goverment printing press. There were complaints that some of the employees had been coming late and leaving the office

earlier and also the majority of the employees in the Secretariat had expressed themselves in favour of the old system of six-day a week.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం):- మే మాసంలో మైసూరు అసెంబ్లీ [illegible] తరువాత అప్పుడు గవర్నరుగారు ప్రవేశపెట్టిన విషయం ఇది. మన [illegible] ఇటువంటిది ప్రవేశపెట్టిన తరువాత మంచిచెడ్డలు చూసేటంత [illegible] చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- లేదండి.

AMENDING THE CONSTITUTION OF INDIA

342—

*2152 Q— Sri R. Mahananda (Darsi) :— Will hon. the Chief Minister be pleased to state :

Whether our State Government has been consulted by the Central Government in regard to the various proposals for amending the Constitution of India to achieve the benefits of ten points programme sponsored by the new Congress headed by Sri D Sanjeevaiah?

Sri K. Brahmananda Reddy :- No, Sir.

శ్రీ ఆర్. మహానంద :- చీఫ్ మినిస్టరుగారిని అడిగినారా అంటే నో అన్నట్లు ఉంది. One of the topmost national leaders అనే దృష్టితోనైనా [illegible] సలహాలు తీసుకున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- నేను అనేకసార్లు ఈ శాసనసభలో మనవిచేశాను.

CEILING ON URBAN PROPERTY

343—

*2108 Q. Sri S. Vemayya (Sarvepalli) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) Whether this Government have sent a reply to the Government of India regarding the Central Bill for imposition of Ceiling on Urban Property ; and

(b) if so, the nature of the reply sent ?

Sri K. Brahmananda Reddy :-

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అసలు ఆ ఆలోచనే లేదంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఆలోచన ఏమిటి? Whether the Government have sent a reply. Not yet as you know

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- వాళ్ళు పంపించారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఆ మోడల్ బిల్లు పంపించడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అది మాకు అందజేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అది సీక్రెట్ డాక్యుమెంటు అన్నారు. నేను మనవి

చేస్తున్నాను. Any way, we have appointed a committee. The committee is in the final stages. Probably before the 15th of next month, it will submit a report. దానిపైన కామెంట్సుతో సహా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపిస్తాము. అసలు సెంట్రల్ గవర్నమెంటులోనే ఈ అర్బన్ సీలింగు విషయమై వారే ఒక యూనిఫారమ్ లెజిస్లేషన్ ఫర్ ఆల్ ది స్టేట్సు చేయాలనే సంకల్పం ఒకటివుంది. అట్లా వచ్చినట్లయితే మనం ఒక రిజల్యూషన్ పాస్ జేయవలసి ఉంటుందేమో, agreeing to the proposal by the Central Parliament to pass a legislation on the subject.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇప్పుడు 6 లక్షల రూపాయలవరకు ఉంటే బాగుంటుందనే అభిప్రాయం ఒకటి ఉంది. అసలు ఆ బిల్లులో ఏం అభిప్రాయం ఉంది? ఆ బిల్లును ఆధారం చేసుకొని ఇక్కడ కమిటీ వేశారు. వారు బిల్లు తయారుచేసి ఇక్కడ కమిటీకి ఇస్తే ప్రయోజనం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- ఒక మోడల్ బిల్లు తయారుచేశారు. దానిలోనే కొన్ని సాధక బాధకాలు ఉన్నాయి. ఫర్ ఇన్‌స్టెన్సు మన కమిటీకి ఇచ్చినటువంటి- The peasibility and desirability of imposing a ceiling on urban properties; the manner in which urban property should be defined for the purpose of imposing a ceiling, the level at which the ceiling should be fixed for different categories of owners such as individuals, Hindu Joint families, partnership firm, co-operative societies, compaes and other corporate bodies etc; the purposes for which urban properties in excess of the ceiling may be acquired ard the manner in which they may be utilized after such acquisition; the principles to be adopted for the payment of compensation for the pr perties so acquired from the beneficiaries; the categories of properties and owners, if any, which should be exempted from the operation of the c-iling; the procedure to be followed in implementing the ceiling on urban property ఇంకా దీనికి సంబంధించిన విషయాలను గురించికూడా వారు రాష్ట్రంలో పర్యటన చేశారు. చాలామంది యొక్క అభిప్రాయాలను సేకరించారు. దాని దృష్ట్యా వారు రికమండేషను సబ్‌మిట్ చేస్తారు.

శ్రీ వెంకటరెడ్డి :- సెంట్రల్ గవర్నమెంటుకు పంపించిన బిల్లు కాన్ఫిడెన్షియల్ అన్నారు. పోనీ If they suggest any methods or suggestions, ఈ పద్ధతిలో ఉండాలనే అభిప్రాయం ఏమైనా తెలియజేశారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అదేమీలేదు. కమిటీవారు ఏమి సిఫారసు చేస్తారో చెప్పలేము. త్వరలోనే వస్తుంది. Generally, I said on the floor of this House at one time that I am in favour of 5 lakh ceiling.

TENANCY CASES

344—

1614 A (1675-G) Q. Sri P. Mahendra Náth (Achampet):— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the District Revenue Officer, Mahaboobnager throgh his Office Proceedings Nos. B-7/15081/70, dated

17-9-1970 has illegally and irregularly ordered the Tahsildar of Kollapur Taluk in Mahaboobnagar District directing him to send the Tenancy cases under his enquiry as per the provisions of the law bearing file Nos. A-2/4452/69, A-2/360/69, A-2/4479/69, A-2/4450/69, A-2/961/67 and A-2/5125/64 to the Revenue Divisional Officer, Nagarkurnool irrespetive of his competence as per Law ; and

(b) if it is true, what are the reasons for such orders and what is the action to be taken by the Government in this respect ?

Sri K. Brahmananda Reddy :

(a) It is a fact that the transfer of the cases to the Revenue Divisional Officer was originally ordered.

(b) This was done not suo-mouto but at the instance of the parties and in the interest of speedy disposal of work as it was found that there was inordinate delay with the Tahsildar. The cases have since been retransferred to the Tahsildar as it was noticed that under the rules, he is the competent authority.

శ్రీ వెంకటరెడ్డి :- ఈ టెనన్సీ మేటర్సు అన్నీకూడా ఇదివరకు మన బిల్లు ట్రాన్స్‌ఫర్‌చేసేది అంటే టౌను రెగ్యులరైజేషను బిల్లువుంది. హౌసెస్ రెగ్యులరైజేషన్, అంతాకూడా డిస్ట్రిక్టు మునిసిఫ్సుకు ఇచ్చినారు. అదే రెంటు కంట్రోలుయాక్టు. ఆ విధంగానే ఈ టెనన్సీ యాక్టుకూడా డిస్ట్రిక్టు మునిసిఫ్సుకు ఇచ్చే ఆలోచన ఉందని తమకు మనవి చేశారు. ఇప్పుడు ఏమైనా ఇంప్లిమెంటు చేస్తారా ? ఆ ఆలోచన విరమించినారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- చెప్పినమాట నిజమే- at what stage it is I do not know, Sir, but if you can kindly put a specific question on that subject, I will get the answer.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- టెనెన్సీ యాక్టులో తెలంగాణా టెనెన్సీయాక్టు ఉంది. ఆంధ్రలో ఒకటి ఉంది. మిషనరీ ఏమిలేదు. ఎవరికి చెప్పుకోవాలో తెలియదు. 8, 10 సంవత్సరాలనుంచి పాతయాక్టునుంచే జరుగుతోంది. ఇంతవరకు పెండింగ్ కేసెస్ ఎన్నిఉన్నాయి, ఎన్ని సంవత్సరాలనుండి ఉన్నాయి అనేది కనుక్కుంటే మీకు అర్థం అవుతుంది. దీనికి ఏమైనా మెషనరీ పెడతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మేము పాసచేసిన టెనెన్సీ లా యింకా ప్రెసిడెంట్ ఎసంట్ రాలేదనుకుంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- పాతయాక్టువుంది. దానిమీద ఇంతవరకూ మిషనరి ఏమీలేదు. 5, 6 సంవత్సరములనుండి కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అన్ని సంవత్సరాలు ఉండిఉండదు. కొంత ఆలస్యంగా జరిగివుండవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- చూపిస్తానండి. తీసుకవచ్చి యిస్తాను.

## High Court Judgment On Inam Lands

345—

*1512 (1667-W ) Q- Sri G. Satyanarayana (Jayakaraopeta) : Will hon. the Chief Minister be pleased to state :

(a) is it a fact that High Court has given judgment in March, 1970 that Inam lands are not patta lands;

(b) if-so, is it a fact that Co-operative Department has issued direction to Land Mortgage Banks not to give loans to the Inam Lands ;

(c) if so, is the peasantry not being effected by this ; and

(d) what steps Government is taking in this regard to remedy the situation ?

Sri K. Brahmananda Reddy :- (a) The High Court through its judgment dt. 31-3-70, had struck down the Andhra Pradsh (Telangana Area) Abolition of Inams Act, '67.

(b) The Andhra Pradesh Co-operative Central Land Mortgage Bank Limited, Hyderabad advised the Primary Land Mortgage Banks not to advance loans on the security of Inam lands.

(c) & (d) The Government have decided to go in appeal to the Supreme Court against the Judgment of High Court. A petition for leave for appeal to Supreme Court is pending before the High Court. The Collectors concerned have been instructed to with-hold all further action under the impugned Act of 1967.

శ్రీ జి. సత్యనారాయణరావు :- అధ్యక్షా, కోర్టు జడ్జిమెంటు ప్రకారం కొట్టివేసిన తదుపరి ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు లోన్సు విషయంలో అభ్యంతరాలు ఉన్నాయి. కనుక తక్షణమే దీని విషయంలో హరిజనులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- మేము అప్పీలుకు పోవడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ సెంట్రల్ లాండు మార్టగేజ్ బాంకువారు ముందు కాకుండా వెనుకదికూడా అడిగారు. మేము ఇంతవరకు యిచ్చిన లోన్సు విషయం ఏమి అవుతుంది ? ఈ రకమైనటువంటి యీ నాములాండుకు వారు ఒప్పుకోవచ్చునా యివ్వవచ్చునా లేదా అనేది being examined.

శ్రీ టి. వి. రాఘవులు :- అబాలిషన్ యాక్టు 3 (2) డి. క్రింద యీ నాములాండ్సు విషయంలో హైకోర్టువారు ఏమి ఆక్షేపించారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- జడ్జిమెంటు నాదగ్గర లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ఈ యీనాము భూములపైన తెలంగాణా ప్రాంతంలో చాలామంది రక్షిత కౌలుదారీలు ఉన్నారు. అర్చకులు మొదలగు వారికి యీనాము భూములుంటే కౌలుదారీకి యివ్వవలసిన హక్కులు యివ్వకుండా భూములు వేలమువేసి తొలగిస్తామన్నారు. ఈ మధ్యలో వారికి రక్షణ కల్పిస్తారా ?

Sri K. Brahmananda Reddi :- I shall get the suggestion examined.

శ్రీ ఆర్. మహానంద :- తెలంగాణాకు సంబంధించి అన్నారు. ఆంధ్రకు సంబంధించి 700 కేసులున్నాయి. ఇవి రావడానికి కారణంగా definition of inams అనేటువంటిది క్లియర్‌గా లేకపోవడంవల్ల యిబ్బందులు జరుగుతున్నాయి. వందలాది కేసులు సుప్రీమ్ కోర్టుకు పోతున్నాయి. దానిని సవరించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- రావడానికి కారణం ఎన్నాళ్ళు వాదించినా మాకు తెలియదండి. 3 డి. సి ఎమెండు చేయవలసిన అవసరం ఉందని అంగీకరిస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఎస్టేట్స్‌గా డిక్లేర్ కాకుండా యినాము అబాలిషన్ యాక్టు ఆంధ్రప్రదేశ్ క్రింద ఉన్నదానిని అబాలిషన్ చేస్తారా ? పట్టాలు యివ్వడానికి వచ్చేసరికి రెవిన్యూబోర్డు స్నాగ్‌వచ్చింది. ఇప్పటికి పెండింగ్‌లోవున్నాయి. ఈ యాక్టువచ్చి సుమారు 8 సంవత్సరాలుపైన అయింది. ఒక పట్టాకూడా యివ్వలేదు. యాక్టు మార్చవలసిన అవసరం ఉందన్నారు. భూమివుంది పట్టాలేదు. అది పరిశీలన చేస్తారా ?

Sri K. Brahmananda Reddy :- It is under examination. It is a very complicated matter. There are many interpretations of Courts into the definition of Section 3 (2) (d).

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- నేను మనవిచేస్తాను. ఎస్టేట్సు 3-డి క్రింద డిక్లేర్ అవుతుందా ? కాదా అనేది యిక్కడ పాయింట్. 3-డి డిక్లేర్ కాకుండా ఉన్నందువల్ల హోల్ యినాముక్రింద డిక్లేర్ చేస్తారు. అందువల్ల అది ఎస్టేట్ కాదు. యినాము విలేజ్. యినాము విలేజ్ అయితే యినాము అబాలిషన్ యాక్టుక్రిందకు వస్తుంది. పట్టా యివ్వాలి. పట్టా యివ్వడానికి స్నాగ్ వచ్చింది అన్నారు. దాని విషయంలో రెవిన్యూబోర్డును కనుక్కున్నాను. రెవెన్యూ సెక్రటరీని కనుక్కున్నాను.

Sri K. Brahmananda Reddy :- I would request the Legislature Secretariat to send all these questions to the Revenue Secretary so that these aspects could be examined by them.

శ్రీ వెంకటరెడ్డి :- యినాము ఎబాలిషన్ యాక్టు క్రింద డిప్యూటీ తహసిల్‌దార్స్‌కు పవర్సు యిచ్చారా ? ఈ యినాములు చాలాకాలంగాయున్నాయి. మంగలి, చాకలి, దేవదాసి యినిస్టిట్యూషన్స్ వున్నాయి. వాటికి పట్టాలు యివ్వలేదు. ఒక గ్రామంలోనే యీ యినిస్టిట్యూషన్స్‌లో పట్టాలు యిచ్చినవాళ్ళు బెనిఫిట్ పొందుతున్నారు. లేనివాళ్ళులేదు. ఇవి సక్రమంగాలేవు. వీటిని పరిశీలించవలసివుంది. ఈ దేవదాసు మొదలైన సర్వీసు యినాముల విషయంకూడా క్షుణ్ణంగా ఆలోచిస్తారా ? Some people are getting; some people are not getting.

Sri K. Brahmananda Reddy :- Certainly, Sir, I shall get the matter examined. But I do not know why this question is put to me; it should have been put to the Revenue Minister.

Sri K. Prabhakara Rao :- The Chief Minister was pleased to state that the Government was considering amendment of Section 3 (2 (d). Will the Government also take into consideration the fact that some individuals for whom Section 3 (2) (d) was introduced and who were expected to have benefited by it, did not get justice. Will the Chief Minister kindly see that this is rectified ?

Sri K. Brahmananda Reddy:- All aspects will be taken into consideration.

## ABOLITION OF LAND REVENUE

346—

*687 Q.— Sri Dhanenkula Narasimham (Udayagiri) :- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government have any proposal to abolish land reuenue ; and

(b) if so, when it will be abolished ?

The Minister for Revenue (Sri P. Thimmareddy) : (a) No, Sir. (b Does not arise.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- (ఎ) లేదండి.

(బి) ఉత్పన్నంకాదు.

శ్రీ డి. నరసింహం : చంద్రగిరిలో జరిగిన కృషిక్ సమాజ్ సమావేశంలో గౌరవనీయులు రెవిన్యూ మంత్రిగారు ప్రసంగిస్తూ భూమిశిస్తును రద్దుచేయడానికి ఆలోచనలు ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా దానికి సుముఖంగా ఉన్నారని శలవిచ్చారు. అయినపుడు రెవిన్యూ మంత్రిగారికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : గవర్నమెంటు విషయంలో లేదు. ముఖ్యమంత్రిగారి ఆలోచనలో ఉన్నట్లు ప్రశ్నలేదు. మేము కూర్చున్నప్పుడు ఏమో ఆలోచిస్తూ ఉంటాము. ప్రోగ్రెసివ్‌గా ఏమిఉంటుంది అనేది ఆలోచిస్తూ ఉంటాము. గవర్నమెంటు ఆలోచనలో ఉన్నదాఅంటే ఆలోచనలో లేదని మనవిచేస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :- అధ్యక్షా, యిప్పుడు మూడు ప్రాంతాలలో - కరువు ప్రాంతాలలో శిస్తు రెమిషన్ చేస్తున్నాము. పంటలు పండటంలేదనికాదు. ఒక హద్దుపెట్టి- 50 ఎకరాలు ఎంతో హద్దుపెట్టి - యీలోపల మెట్టప్రాంతానికి రద్దుచేయడం న్యాయమే. ఇలా ఎందుకు చేయడంలేదు ప్రభుత్వం?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- 50 ఎకరాలుకాదు. మొత్తానికి తీసుకోవాలనేది ఉన్నది. ముఖ్యమంత్రిగారి ఆలోచనలోఉంది. అయితే ఎపుడుచేయాలి అంటే గవర్నమెంటు మెషినరీలో ముందు పెట్టినదానికి అభిప్రాయం వచ్చిన తరువాత చెబుతాము.

శ్రీ కె. మునుస్వామి :- ప్రస్తుతం 10 రూపాయలు శిస్తును రద్దుచేశారు. చాలా సంతోషం. మొత్తం రద్దుచేస్తామంటున్నారు. ప్రస్తుతానికి 10 ఎకరాలు లోపున వారికి శిస్తు రద్దుచేసే ఆలోచనవుందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- 10 ఎకరాలు లేదు. 10 రూపాయలు శిస్తు రద్దుపెట్టాము.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపురం) :- భూమిశిస్తు రద్దుచేసినటువంటి ఆలోచనలేకపోతే కనీసము దీనిని రద్దుచేసి దీని స్థానే వ్యవసాయ భూములమీద వచ్చే టటువంటి ఆదాయం దృష్టిలో పెట్టుకొని ఆదాయం పన్నువేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- Progressive thinkers చాలా ఆలోచనలు చేస్తారు. చూస్తున్నామండి యీ విషయాలన్నీను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :- 10 రూపాయలు శిస్తు మాఫీ చేయడం జరిగింది. సక్రమంగా అది implementation కావటంలేదు. ప్రతిచోట 5 ఎకరాలు ఉన్నాయి. వారిదగ్గరకూడా dry lands మీద వసూలు చేస్తున్నారు. దీని విషయంలో constructive గా ప్రయత్నం చేస్తారా ? 10-5 ఎకరాలు dry land అయితే మాఫీ చేస్తున్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఈ 10 రూపాయల విషయంలో కొంత అశ్రద్ధ notice కు వచ్చింది. We have given very strict instructions and we have sent reminders also. Again when the Collectors met recently they were told.

శ్రీ కె. ప్రభాకరరావు :- అధ్యక్షా land revenue మీద వసూలువచ్చే మొత్తం ఎంత Various cess లు వస్తున్నాయి. లాంసు రెవిన్యూమీద ఎంతవస్తుంది చెప్పగలరా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఆ వివరాలు నాదగ్గరలేవు

మిస్టర్ స్పీకర్:- Budget proposals లో ఉంటాయి. మొన్న Present చేశారు కదా approximate income on land revenue అందులో వుంటుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- రెవిన్యూ డిమాండుమీద చెబుతాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా మంత్రిగారు అన్నట్లు 10 రూలు లోపు అన్నది ఆచరణలో సాధ్యంకావడంలేదు. ఇది దుర్వినియోగం అవుతోంది. మెట్టభూములమీద 10 రూపాయల లోపలకూడా వేస్తున్నారు. Wet land కు లేదన్నాము. ఈ complication తొలగిస్తూ 10 రూపాయలను enhance చేసి 15, 20 రూపాయలు లోపలవరకు చేశాము అంటే మంచిదికదా. 10 రూలలోపున అయినా మెట్ట, మాగాణీ రెంటికీ శిస్తు మాఫీచేసి ఏర్పాటు చేస్తారా ? అమలులో సులభం అవుతుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- చూస్తున్నాము. 10 రూపాయల లోపు మెట్టకుపెట్టాము. As I have mentioned యిది సక్రమంగా జరగలేదు. We have taken all steps to see that it is done properly. 10 రూపాయలు wet land కి అన్నది యిక్కడ ప్రశ్న.

శ్రీ టి. పి. రాజన్ (పలమనేర్) :- ఈ 10 రూపాయలు శిస్తు కట్టేవారు ఎవరు అన్నది మాకు తెలియదు. ఎవరికీ తెలియదు. కట్టేవారికి తెలియదు. ఇది ఒక కరణానికి మాత్రమే తెలుసు. ఎవరు అయితే 10 రూ॥లు లోపల శిస్తులు కడుతున్నారో ఒకలిస్టు చేస్తారు. ఈ లిస్టులు సరాసరి కరణాలకు కట్టేవారికి తహసిల్దారు పంపాలి. అపుడు ఆశిస్తు కట్టేవారు వారు కట్టనక్కరలేదని తృప్తిఉంటుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- సర్వేచేసి యీలిస్టు యిస్తున్నాము. ఆ తరువాత everybody will know. We have taken all steps to see that it is implemented.

శ్రీ ఆర్. మహానంద :- 10 రూపాయలు లోపున అన్నది గవర్నమెంటు మంచి ఉద్దేశ్యంతో చేసినారు. కాని joint పట్టాలలో యిది చిక్కు అవుతున్నది. జాయింట్ పట్టాలలో ఒకరు హైదరాబాదులో ఒకరు సికింద్రాబాదులో యింకా ఎక్కడో ఉంటే concerned statement తహశీల్‌దారు దగ్గర submit చేయడంలేదని 10 రూ॥లు క్రింద అన్వయించడంలేదు. కరణం దగ్గర awards ఉన్నాయి. కరణాలు చేస్తున్నారు కాబట్టి దానిమీద base అయ్యేట్లు అన్వయించేట్లు ఉత్తర్వులు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడి :- వారిదగ్గర డాక్యుమెంట్సు ఉంటే ఆ documents మీద యివ్వడానికి అభ్యంతరం ఏమీలేదు. It should not be very difficult, Sir.

శ్రీ డి. వెంకటేశం :- ఈ జాయింటు పట్టాలు విభజన కానందువల్ల యీ 10 రూపాయలు శిస్తు మాఫీకావడంలేదు. ఈ జాయింట్ పట్టాల విభజన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- జాయింటు పట్టాలు విభజన కాకుండా ఎంతోమంది ఉన్నారు. దీనికి యీ విభజన అవసరంలేదు. మామూలుగా పారీకత్తులు ఉంచేచాలు.

శ్రీ డి. వెంకటేశం : మహానందగారు చెప్పినట్లుగా ఒకరు ఒకచోట ఉంటారు. మరొకరు వేరేచోట ఉంటారు. తహశీల్దారుకు తమపట్టాలు, పత్రాలు అందజేసే వీలులేదు. కాబట్టి వారికి యీ benfites ముట్టకుండాపోతున్నాయి. దీనివల్ల మనం seperate గా accounts తయారు చేయవచ్చుకదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- దీనికి అంతపెద్ద difficulty ఏమీలేదండి.

శ్రీ జి. వెంకటరెడ్డి :- మనం కర్నూలు గవర్నమెంటులో ఉండగా ప్రకాశంగారు 10 రూపాయలలోపు శిస్తును మాఫీచేసినారు. ఆ రోజులలో progresive taxation చేసినారు. Surcharge on land revenue 150 మొదలుకొని gradation taxation వెయ్యమని మన సోషలిష్టు సమాజం చెబుతోంది. అగ్రికల్చరల్ రాబడిమీద income tax వెయ్యాలని మన socialist సమాజం చెబుతోంది. Is there any proposal before the Government to have surcharge on Agricultural land revenue.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇంకో ప్రశ్న వేయండి.

## ABOLITION OF JAMABANDI

347—

*1676 Q —Sri Dhanenkula Narasimham:- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government are contemplating to abolish Jamabandi; and

(b) if so, the reasons therefor ?

Sri P. Thimmareddy :- (a) & (b) :- Sir, the matter is under consideration of the Government.

జమాబందీ పూర్తిగా తీసెయ్యాలని కొన్ని సూచనలు ఉన్నాయి. అది పూర్తిగా తీసెయ్యడంలో కొన్ని యిబ్బందులు ఉంటాయి. I mav give further details also.

ఈ జమాబందీ తాలూకాలో కాకుండా ఫిర్కా లెవెల్‌లో పెడితే గ్రామస్థులు చెప్పుకోవడానికి అవకాశం వుంటుంది, జమాబందీ తీసుకోవడానికి బాగుంటుంది. అక్కడ accounts చూసుకోవాలి. రెమిషన్ చూసుకోవాలి. దూరంగా ఉన్నప్పుడు నేను కూడా అట్లాగే జమాబందీ విషయంలో అనుకున్నాను. ఈ administration చూసిన తరువాత యీ జమాబందీ చాలా అవసరం అనిపిస్తోంది. పాత పద్ధతిలో కాకుండా మార్పులు చేసి ఫిర్కా లెవెల్‌లో చూస్తే బాగుంటుందని అనుకుంటున్నాము, అట్లా జరుగుతోంది కూడా.

శ్రీ ఆర్. మహానంద :- ఫిర్కా లెవెల్‌లో జమాబందీ చేయడం అనేటటువంటిది చాలా మంచి సూచన. ప్రతి సంవత్సరం రైతులందరికీ ఉండే యిబ్బందులు చెప్పుకోవాలంటే on the snot విచారణ చేసే పరిస్థితులు లేవు. ప్రభుత్వంవారు రెండు మూడు రోజులు యీ జమాబందీ జరపాలి. అలాకాకుండా రోజుకు 10, 15 గ్రామాలు త్వరగా చేయడం జరుగుతోంది. అన్నీ detailed గా yearly once జరగాలి అన్నది ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- తప్పని సరిగా అవుతుంది. ప్రజలకు సంతోషకరంగా ఉండేట్లు యీ జమాబందీ ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఈ జమాబందీ ఏదో చేస్తామన్నారు. చాలా సంతోషం, ఇది చాలా ఎఫెక్టివ్. నిజంగా ప్రజాప్రతినిధులుగా మనము యీ జమాబందీలో కనుక విషయాలు సాల్వు చేస్తే మనం ప్రజలకు చాలా సేవ చేసినవారము అవుతాము. అయితే ఒకటి ఉంది. పిటిషన్ జమాబందీ, అకౌంట్స్ జమాబందీ ఉంది. అకౌంట్సు జమాబందీ ఆలస్యం చేసినా పిటిషన్ జమాబందీ రెగ్యులర్‌గా చేయాలి. అది చాలా ఎఫెక్టివ్‌గా ఉంటుంది. తహశీల్‌దారుతో డిప్యూటీ కలెక్టర్ కూడా వచ్చేటట్లు చూడండి. తాహశీల్‌దారు ఒకరితో రికార్డ్సు పూర్తి కావు. ఫిర్కా లెవెల్‌లో పెడితే, మూడు రోజులలో అయిపోతుంది. ఆ విధంగా చేయించండి.

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :- జమాబందీవల్ల మామూళ్లు పుచ్చుకోవడం, 400 దాకా వసూలు చేసుకోవడం జరుగుతోంది. జమాబందీ క్యాన్సెల్ చేసి పంచాయతీ ఆడిట్ చేసినట్లే అకౌంట్స్ ఆడిట్ చేసే ఏర్పాటు చేయడానికి గవర్నమెంటు ఆలోచిస్తున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- మంచివి వాడుకలు కూడా ఉన్నాయి. ఇప్పుడు మారుస్తున్నాము.

## Surcharge on Land Revenue

348—

*2149 Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal before the Government to levy surcharge on the land revenue instead of Agricultural Income Tax;

(b) if so, the details of the proposal; and

(c) if not, the reasons for not considering the above proposal to increase the finances of the State ?

Sri P. Thimma Reddy :- (a) No, Sir.

(b) Does not arise.

(c) At the time of enacting the Andhra Pradesh Land Revenue (Enhancement) Act, 1967, it was decided to replace the multiplicity of land levies, (and in particular the measure for levy of surcharge) by a single consolidated additional assessment.

శ్రీ ఆర్.మహానంద :- ఈ భూమి శిస్తు విధానము మన రాష్ట్రంలో చాలా లోపభూయిష్టంగా ఉంది. పండినా పండకపోయినా శిస్తు యివ్వవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇలాంటివి లేకుండా సర్‌ఛార్జీ విధానం పెడితే ప్రభుత్వానికి డబ్బు రావడానికి బాగుంటుంది. ఇతర రాష్ట్రాలలో యిట్లా చేస్తున్నారు. ఇది ప్రొగెసివ్ మెజర్. దీనిని ఎందుకు ఆలోచించరు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- చాలా అనుభవాలు ఉన్నాయి. ప్రభుత్వం ముందుకు పోయి వెనుకకు వచ్చేట్లు కాకుండా నిదానంగా ముందుకు పోయి సక్రమంగా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాము.

## Posts of Health Inspectors

349—

*1133 (1689) Q. — Sri P. Sanyasi Rao :— Will the hon. Minister for Healh and Medical be pleased to state :

(a) whether it is a fact that over 1500 posts of Health Inspectors could not be filled up for want of qualified Sanitary Inspectors; and

(b) if so, the action taken on the proposals of the District Medical and Health Officers to fill up the vacancies by posting H. S. C. passed candidates as in the case of Malaria Surveillance Inspectors ?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari) :— a) No, Sir. Only to the extent of about 400 only.

(b) No proposals have been received from any District Medical and Health Officer to fill up these posts by H. S. C. passed candidates so far. Sanitary Inspectors' courses are being run to train adequate personnel.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- ఇదివరకు హెల్త్ ఇన్స్పెక్టర్స్ ఉంటున్నారు. తరువాత శానిటరీ ఇన్స్పెక్టర్స్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్యాసు అయినవారు ఉన్నారు. ఈ సర్వీసు కమిషను ప్యాసు అయిన యీ శానిటరీ ఇన్స్పెక్టర్స్ క్రింద లో గ్రేడ్ చేసి పారేశారు యీ హెల్త్ ఇన్స్పెక్టర్స్‌ను. ఈ హెల్త్ ఇన్స్పెక్టర్స్‌లో 20 సంవత్సరాల సర్వీసు

ఉన్నవారు కూడా ఉన్నారు. ఇది చాలా అన్యాయం. వీరు ఎక్స్‌పీరియన్స్ ఉన్నవారు కాబట్టి వారికి కూడా యీ స్టేటస్ యిస్తారా అని అడుగుతున్నాను. Previously there were Health Inspectors at the headquarters of a Taluk. After the re-organisation of the Health Department, some Sanitary Inspectors were posted. Now they are being degraded. Will the Government continue them in their own scale.

Sri Mohd. Ibrahim Ali Ansari :— The posts have been kept vacant for want of qualified candidates. Immediately after they are available we shall fill them up.

Sri K. Munuswamy (Satyavedu) :- There are Health Visitors in the Family Planning. That is disbanded. Is there any proposal to upgrade Health Visitors as Health Inspectors ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— No, Sir.

Sri Kona Prabhakararao (Bapatla) :- The Hon'ble Minister was pleased to say that there were only 400 But some more were taken as Health Inspectors. Will the Government consider proposals to increase the intake of training facilities for these Sanitary Courses?

Sri Mohd. Ibrahim Ali Ansari :- Yes Sir. We have already started training courses in Kurnool and Guntur Medical Colleges for an intake of 200.

Sri D. Venkatesam :- May I know the minimum qualification for the recruitment of Sanitary Inspectors ?

Sri Mohd. Ibrahim Ali Ansari :- H. S. C

Sri R. Mahananda :- There are Health Inspectors. At present the Sanitary Inspectors are working in Municipalities and Maternity Departments. In other Places there are Health Inspectors Grade I and II. Whether it is the First Grade one or the second Grade one who are working in the Taluks ?

Sri Mohd. Ibrahim Ali Ansari :- These are the posts created in Malaria Department.

VYDYA VIDWAN DIPLOMA HOLDERS

350—

*1138 (1714) Q —Sri R Mahananda :- Will the hon. Minister for Helth and Medical be pleased to state :

(a) whether there is any proposal before the Government to recognise "Vydya Vidwan" diploma holders as "A" Class Medical Practitioners;

(b) whether there is any representation from the said diploma holders; and

(c) if so, what is the action taken thereon by the Government ?

Sri Mohd. Ibrahim Ali Ansair :- (a) No, Sir.

(b) Yes, Sir

(c) The matter is under consideration.

Sri R. Mahananda :- There is dearth of hands for A class also because in al-most all the rural dispensaries the Government wants A class people. The Minister says that it is still under consideration. Indian Medical Council has also recommended for the recognition of these diplomas. It is also the case in the other States. Will the Government consider to recognise Vidya Vidwan so that the dearth may not arise ?

Sri Mohd. Ibrahim Ali Answari :- Vidya Vidwan is not Institutionally trained. We are only recognising the 'A' Class Institutionally trained class alone.

IMPORT OF RAW SILK

352—

*1510 (1667-T.) Q—Sri P. Venkatesan (Dharmavaram) :- Will the hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to State :

(a) whether it is a fact that the Central Government have adopted a policy to import compulsorily Raw Silk 25% out of the total cost of the Silk fabrics exported to other countries;

(b) if so, how much quantity of foreign Raw Silk has been imported during this year and distributed to the Silk Handloom Weavers in Andhra Pradesh;

(c) if not, what are the reasons;

(d) what is the rate fixed for the foreign Silk by the State Trading Corporation : Bombay; and

(e) is it a fact that the centre has thought it imperative to strengthen the Production base of Raw Silk Industry, if so what is the aid given by the Centre to the State so far in this aspect ?

The Minister for Handlooms and Co-operative Factories (Sri A. Bhagavantha Rao) :— (a) Ye , Sir.

(b) & (c) It is reported by the Central Silk Board that 50,000 K. Gs of Japanese and Korean raw silk has been imported during the year 1970-71 on behalf of the Registered Exporters. It is the registered Exporters who distribute raw silk to the producers who produce goods and supply them. The registered Exporters are in Tamilnadu State. They are independent private merchants who are not bound to disclose to whom they have distributed the imported raw silk. They are at liberty to distribute it. The Central Silk Board which was requested to obtain the details of imported raw silk distributed to Weavers in Andhra Pradesh expressed its inability to send these details.

(d) It is not the State Trading Corporation that is importing raw silk from foreign countries. It is only the Central Silk Board

which is importing the raw silk for supply to registered Exporters against their import entitlements.

The Prices as quoted by the Central Silk Board for the Raw Silk imported by it are as follows :

Japanese : 20/22 D. R. Rs. 253per K. G. Ex-Godown excluding Taxes
Korean : - do - Rs. 227.50 - do -

(e) No, Sir.

శ్రీ పి. వెంకటేశం :- ఇంపోర్టర్స్ వారికి వచ్చే కోటా అంతా బ్లాక్ మార్కెట్టులో ఎక్కువ ధరకు అమ్ముతూ ఉండేది గవర్నమెంటు దృష్టిలోకి వచ్చిందా ? దానికి కంపల్సరీగా కొంత హేండ్‌లూమ్ వీవర్సుకు డిస్ట్రిబ్యూట్ చేసేదానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

శ్రీ ఎ. భగవంతరావు :- రిజిస్టర్డ్ యింపోర్టర్సు ఎంత సిల్కు ఆంధ్ర దేశంలో డిస్ట్రిబ్యూట్ చేసినది మనకు తెలియ జేయడానికి వారు సెంట్రల్ సిల్కుబోర్డువారు రిఫ్యూజ్ చేశారు. అందుచేత బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతుంటున్నారా, లేదా అనే ప్రశ్న మనకు తెలియడంలేదు.

శ్రీ పి. వెంకటేశం :- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమే గాదు, కేంద్ర ప్రభుత్వం దీనికి తగినచర్య తీసుకొనే దానికి ప్రభుత్వం సలహా యిస్తుందా ?

శ్రీ ఎ. భగవంతరావు :- కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెడితే వారు తగిన చర్య తీసుకోవాలి. ఇక్కడ యింపోర్టు అయినటువంటి రా సిల్కు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముబడుతున్నదో లేదో అనే సమాచారం తెలుసుకోడానికి అవకాశం లేకుండా యున్నది. On account of the refusal by the Central Select Committee to furnish the information.

శ్రీ పి. వెంకటేశం :- మన రాష్ట్రంలో సంభవిస్తున్నటువంటి సిల్కు మార్కెట్ లేకుండా యితర రాష్ట్రాలలోకి పోయి ఏదో మర్చెంట్స్ వారు అడిగిన రేటుకు అమ్మ వల సంలో మనం తయారు చేసుకుంటున్నాము. దానిని గురించి మన రాష్ట్ర ప్రభుత్వం అయినా మనం ఉత్పత్తి చేసిన దానికి తగిన మార్కెట్ సెంటర్ ఏర్పాటు చేసేదానికి ప్రయత్నిస్తుందా?

Sri A Bhagavantha Rao:- I think it is a genuine request We will look into the matter.

## ONE JOB FOR ONE FAMILY

353—

*2110 Q. — Sri S. Vemmayya :— Will the hon. Minister for Labour be pleased to state :

(a) whether it is a fact that the Government have introduced a scheme called "One Job for One family" in the State; and

(b) if so, the details of the scheme ?

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy) :- (a) Yes, Sir.

(b) A copy of the Press Note issued on the scheme is placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE
VIDE CLUSE (b) OF THE L. A. Q. No. 2110, (Starred) S. No. 353, BY SRI S. VEMAIAH, M. L. A..

PRESS NOTE.

No. 20

Reg. No. H-354
5th Jyestha, 1993 S. E.
Dated 26th May, 1971.

GOVERNMENT'S NEW POLICY OF ONE JOB FOR ONE FAMILY

Unemployment, especially among the educated classes throughout the country is assuming alarming proportions. Andhra Pradesh is no exception to this. The numbers of those in the waiting lists of the State Employment Exchanges are swelling day by day inspite of the best efforts of the Government and the private enterprises to create employment potential.

Normally whenever the employing agencies send in requisitions to the Employment Exchanges, candidates are sponsored mainly on the basis of seniority and suitability. Economically backward families especially those who do not even have a single earning member are able to secure quick placement of their educated youth on account of the existing procedure adopted by the employment exchanges. The Government after carefully examining the entire procedure adopted by the exchange for registration and placement, consider that exchange is called for in the matter of the procedure adopted by the exchange in keeping with the needs of the time. The Government have, therefore, evolved a new procedure of providing atleast one job for one family.

The following scheme is introduced on a trial basis in Hyderabad city exchanges in the first instance with effect from June 1, 1971.

(1) If any unemployed registered person brings a certificate from a Gazetted Officer (not less than the rank of a Tahsildar) to the effect that no one in his family is employed. He should be given priority in the list of candidates sent to the recruiting authority, eventhough he is a Junior in the registration list, on the basis of one job for one family.

(2) If any unemployed person who has registered his name in the Exchange, brings a certificate from a Gazetted Officer (Not less than the rank of Tahsildar) to the effect that he has been suffering for a long time for want of employment and that he has no property to provide for his livelihood, he should be given priority, while the names of candidates are sent to the recruitment authority, by the Exchange.

Instructions have been issued to the Director of Employment and

Training to keep the above criteria in view while sponsoring candidates.

శ్రీ జి. రాజారాం (బాల్కొండ):- ఇంత నిర్లక్ష్యంగా మంత్రులను పదవి పెట్టడం చే అదియింతా నిర్లక్ష్యానికి దారి తీస్తుందని మనవి చేస్తున్నాను.

Mr. Sreaker :- The Minister is not here. I do not know why he has not come. I will call it at the end.

శ్రీ జి. రాజారామ్ :- ఏమైనా పని ఉంటే కనీసం కాలింగు ఆఫ్ అటెన్షన్ యిచ్చేది ఉంటే మీకు యిన్‌ఫర్మేషన్ యిచ్చేది ఉండె.

Mr. Speaker :- Let us see what the Minister has got to say. Let him come, we will see whether he turns up at all. If he turns up let us see what he has got to say.

Sri G. Rajaram :- My requst is that you should take serious view of it.

Mr. Speaker - How do you know whether I am not going to take a serious view? Wait and see what I am going to do. I will call the question towards the end.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- ఒక మాట చెప్పారు. If any unemployed registered person brings a certificate from a gazetted officer not less than the rank of a Tahsildar to the effect that none in his family is employed ఇక్కడ రిజిస్ట్రేషను వచ్చేసరికి తెలంగాణా ఏరియావారు కాకపోతే ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్‌లో రిజిస్ట్రేషను లేదు. ఇది రాష్ట్రం మొత్తానికి సంబంధించినదా? The following scheme is introduced on a trial basis in the Hyderabad city exchanges. అన్నారు. హైదరాబాదు సిటీ ఎక్స్ఛేంజ్ అన్నారు. ఈ ఎక్స్ఛేంజికి వచ్చేసరికి తెలంగాణావారు కాకపోతే రిజిస్ట్రేషను లేదంటున్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి :- ఒక కుటుంబానికి ఒక ఉద్యోగం యిచ్చే స్కీము మొట్టమొదట మొత్తం దేశంలో మన రాష్ట్రం మొదలు పెట్టింది. ఎట్లా ఉంటుందంటే ఏ విధముగా అన్‌ఎంప్లాయిడ్‌కి సహాయ పడగలం, ఏ ఫ్యామిలీస్ ఉద్యోగాలు లేకుండా వున్నారో వారికి ప్రత్యేకంగా ఏ విధముగా సహాయపడగలుగుతాం అనే అభిప్రాయంతో ఈ స్కీము అసలు వేయబడింది. దాని విషయంలో ట్రయల్ బేసిస్‌పైన హైదరాబాదు సిటీలో పెట్టాము. అవ్యాక్తే, ఈ మధ్య ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దీనిని ఓరాఖపట్నంకు వరంగల్లు జిల్లాకు ఎందుకు ఎక్స్టెండ్ చేయకూడదని ఆలోచిస్తున్నాం. ఈ రిజల్ట్ వచ్చిన తరువాత.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో ఒక తెలంగాణా ఏరియా వారినే తప్పితే తక్కిన వారిని రిజిస్ట్రేషను చేయడానికి వీలులేదంటున్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి :- అటువంటిది ఏమీ లేదు. రూల్సు ప్రకారం ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజెస్‌కి ఎవరు వచ్చినా రిజిస్ట్రేషను చేసుకోవాలి. ఫాంప్సు మాత్రము యిది

వరకు యిచ్చాం. ఎవరయితే రిజిష్టరు చేసుకున్నారో వారికి ఫారం యిస్తున్నారు. కుటుంబంలో ఎవరికీ ఉద్యోగం లేకుండా ఎవరైతే ఉన్నారో అటువంటివారు రిజిష్టరు చేసుకుని ప్రత్యేకంగా ఫస్టు ప్రిఫరెన్సు యిస్తున్నాం.

శ్రీ పి. సుబ్బయ్య :- అధ్యక్షా, వన్ జాబ్ ఫర్ వన్ ఫ్యామిలీ అనేది స్లోగనా లేకపోతే ప్రాజెక్టులో పది సంవత్సరాలుగా పని చేస్తున్నవారిని రిట్రెంచి చేసి యింటికి పంపించడం ఎందుకు జరుగుతున్నది ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- సుబ్బయ్యగారికి స్లోగన్సు యివ్వడం అలవాటేమో గాని మాకు లేదు. ఉన్నవారిని తీసివేస్తే మాకు చెబితే చూస్తాం.

శ్రీ పి. సుబ్బయ్య :- ఇప్పుడే స్లోగనని తేలిపోయింది. ఎన్. ఎం. ఆర్. గాని వర్క్ చార్జ్డ్ గాని 10 సంవత్సరాలుగా పని చేస్తున్నటువంటి వారిని తీసివేయకుండా వన్ జాబ్ ఫార్ వన్ ఫ్యామిలీ అనేది అమలు జరిపారా ? అమలు జరపకపోతే స్లోగనే కదా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- ఉద్యోగంలో ఉన్నవారికి అమలులో రాదు. వర్క్ చార్జ్డ్ గాని ఎన్. ఎం. ఆర్. గాని ఉన్నవారిని తీసివేస్తారంటే అది వేరే సమస్య. యిండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ ఆక్టు క్రిందకు వస్తుంది. తీసివేయడం న్యాయమా కాదా అనే సమస్య వేరు. వన్ జాబ్ ఫర్ వన్ ఫ్యామిలీ క్రింద ఎవరైతే రిజిష్టరు చేస్తారో వారికి ప్రిఫరెన్స్ వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :- రిట్రెంచి చేయడం అంటే ఉద్యోగమునుంచి యింటికి పంపించడం కాదా ? వారు రిజిష్టరుకూడా చేసుకున్నారు. వారిని యింటికి పంపించకుండా ప్రభుత్వ పాలసీ ప్రకారం నిలబెట్టాలికదా ? ఎందుకు నిలబెట్టడం లేదు, అది స్లోగన్ కాకపోతే ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- సుబ్బయ్యగారు రెండింటినీ కలిపేస్తున్నారు. దేశంలో పరిశ్రమలలో, వ్యాపారంలో, రిట్రెంచిమెంటు వస్తుంది. దానికి కారణాలు వేరు. ఇదివరకు రిట్రెంచి కాకుండా ఉన్న వారి మాట కాదు. ఇంతవరకు ఉద్యోగం చేయనివారు చాలా మంది వున్నారు. వారికి ఏ విధముగా సహాయం చేయాలనేది సమస్య. ఏ యిండస్ట్రీలోనైనా ఉద్యోగం నుంచి తీసివేస్తే కారణాలు ఏమిటో చెప్పండి. తప్పకుండా అవి దానికి వీలుందో లేదో ఎగ్జామిన్ చేస్తాం.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :- సభవారికి సప్లయి చేసిన ఆన్సరులో ఒకటి రెండు యినస్ట్రక్షన్సు పరస్పర విరుద్ధముగా ఉన్నాయి. ఈ రెండు రకాలయిన సర్టిఫికేట్సు తీసుకువస్తే ఏది ముందు పంపాలనేది ఎంప్లాయిమెంటుకు గైడ్‌లైన్స్ యినస్ట్రక్షన్సు యివ్వడానికి సక్రమంగా ఆలోచిస్తారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- కాన్‌ఫ్లిక్టు ఏమీ లేదు. కుటుంబంలో ఉద్యోగం ఒక్కరికీ లేనటువంటి కుటుంబాలలో వీకర్ సెక్షన్సుకు ప్రిఫరెన్సు యివ్వాలని ఒకటి ఉంది. అందులో కన్‌ఫ్యూషన్ ఉంటే స్పష్టంగా యినస్ట్రక్షన్సు యివ్వడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ జి. రాజారాం :- ఇది గవర్నమెంటు ఉద్యోగం వరకే వర్తిస్తుందా లేక ప్రయివేటు రంగంలో ఫ్యామిలీలో ఉద్యోగం చేస్తుంటే అది కూడా పరిగణనలోకి తీసుకుంటారా ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- అన్ని రంగాలలో యిదివరకు చెప్పినట్లు రిజిస్టర్ చేసుకునే హక్కు ఉంది. ఈ సమస్య వారు కంపల్సరీగా రిగరుగా పట్టానికి రాలేకపోయినా పిలిపించి బ్యాంక్సు, యిన్సూరెన్సు, పబ్లిక సెక్టారు యిండస్ట్రీసును పిలిచి వాటి ద్వారా ఉద్యోగం తీసుకోవాలని చెప్పడం, తూర్పు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ వర్తించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- తహసీల్దారు సర్టిఫికేట్సు ప్రవేశ పెడుతున్నారు. వారు ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు సర్టిఫికేట్సు యివ్వడానికి అవకాశం ఉన్నది. అందుచేత ఏ కుటుంబాలకు ఉద్యోగాలున్న కుటుంబాలున్నాయో ఒక లిస్టు చేయించి ఎంప్లాయిమెంటు ఆఫీసులో ఎందుకు ఉంచుకోకూడదు ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- అధ్యక్షా, అది వీలుకాదు. ఏ కుటుంబంలో ఉద్యోగాలున్నాయనిమేము రిజిష్టరు చేసుకోవడం కష్టం, ఎంక్వైరీ ఆఫీసరు, సెన్సస్ ఎంతైనా సాధ్యపడదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఒకసారి తీసుకుంటే సరిపోతుంది.

శ్రీ జి. సంజీవరెడ్డి :- ఇప్పుడు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలలో కనీసం ఉద్యోగం వున్నవారి రిజిస్ట్రేషన్ ప్రకారంగా రెండులక్షల పైచిల్లర రిజిష్టరై ఉన్నారు. వారి కుటుంబాలలో ఎంతమందికి ఉద్యోగాలున్నాయో చెప్పడానికి వీలుపడదు. ఫిగర్సు చూస్తే మనం ఈ స్కీము పెట్టిన తరువాత అప్లికేషన్సు వచ్చినవి 12,000 అప్లికేషన్సు తీసుకు వెళ్ళారు. అందులో 4,000 మంది అప్లికేషన్సు సర్టిఫికేట్సు ద్వారా యున్నాయి. అందులో తహసీల్దారు రాంగ్ సర్టిఫికేటు ఇవ్వడంవల్ల రిజెక్టు అయినవి- 1232 అప్లికేషన్సు రిజెక్టు అయినవి. కుటుంబంలో ఉద్యోగం వున్నప్పటికి రిజిస్ట్రేషను సర్టిఫికేట్ పొందింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అంత పెద్ద ఎత్తున ఫాల్సు సర్టిఫికేట్సు పట్టినారని కనిపిస్తున్నది. అందుచేత నేను చెప్పిన రికార్డు కోసం ఎందుకు ప్రయత్నం చేయకూడదు ?

శ్రీ జి. సంజీవరెడ్డి :- అది ప్రాక్టికల్ కాదు. ఆలోచించే వీలు లేదు.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :- అధ్యక్షా, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజెస్ కు సంబంధించినంతవరకు ప్రయారిటీ యివ్వబోతున్నారు. అపాయింటింగ్ అథారిటీస్కు యిట్లాంటి కేసెస్ వచ్చినపుడు వారికే యిచ్చేదానికి ఏమయినా యిన్స్ట్రక్షన్సు ఉన్నారా?

శ్రీ జి. సంజీవరెడ్డి :- అపాయింటింగ్ అథారిటీ ముందు ప్రయారిటీ లిస్టులో ఫర్ వన్ జాబ్, వన్ ఫ్యామిలీ సభ్యుల పేర్లే ఉంటాయి. కాబట్టి అందుమూలంచే అపాయింట్మెంటు చేయవలసి వస్తుంది. ఇతర మందితో కలిపి పంపడం లేదు. ప్రయారిటీ లిస్టు పంపుతారు. వారిలో ఎవరికి వచ్చినా ఆ కుటుంబానికి జాబ్ వచ్చినట్లవుతుంది.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :- అధ్యక్షా, చాలా సీరియస్‌గా, సిన్సియర్‌గా, అనెంప్లాయిమెంట్ ప్రాబ్లెం సాల్వ్ చేయడానికి ప్రభుత్వం ఒక ఫ్యామిలీకి ఒక ఉద్యోగం అని ప్రయత్నం చేస్తున్నదా, లేకపోతే రాబోయే ఎలక్షన్ను స్టంటుగా కన్నీళ్ళు తుడవడానికి అక్కడక్కడ కొంచెం చేస్తున్నదా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి :- అధ్యక్షా, కొంతమంది జీవితాలలో స్టంట్ మీద ఉండ వచ్చునేమో కాని మా పని తప్పకుండా కార్యక్రమం రూపంలో ఉందని మనవి చేస్తున్నాను.

## HOUSING COLONIES FOR HARIJANS IN KRISHNA DISTRICT

354
*1568 (1671-X) Q :—

Dr. T. V. S. Chalapathi Rao :— Will the Hon. Minister for Social Welfare be pleased to state :—

a) whether it is not a fact that (1) the Minister for Social Welfare and (.) the Collector of Krishna laid foundation stones to Housing Colonies for Harijains of some villages in Krishna District;

(b) if so, what is the amount of money provided for the same in the current budget (1) for Harijan Houses in the villages (2) for Harijan Houses in Municipal towns; and

(c) what is the amount of money provided in the current budget for building houses to Harijans in Municipal towns in general and the Vijayawada Municipal town in particular?

The Minister for Social Welfare (Sri D. Perumallu) :- cls. (a), (b) and (c) :— The answer is placed on the Table of the House.

STATEMEMENT LAID ON THE TABLE OF THE HOUSE — VIDE L A Q. No. 1671. X. (Started) BY DR. T. V. S. CHALAPATHI RAO, M. L. A.

Clause (a) : Yes, Sir The Minister for Social Welfare for the Harijan colony at Peddaprolu of Divi Taluk and the Collector, Krishna laid the foundation stone for the colonies at Bhujabalapatnam, Chintapadu, Eelakurru, Gajulapadu h/o. Rudrapaka.

Clause (b) :— The amount sanctioned to Krishna District for the purpose of constructing colonies for rehabilitation of the flood affected victims is Rs. 12-00 lakhs. There was no distinction made in the funds released between the colonies in the villages and colonies in the Municipal towns:

Clause (c) :— Does not arise in view of (b) above.

No colony was taken up in any municipal town or Vijayawada as the expenditure for the colonies is proposed to be shared by Government, Panchayat Raj institutions and Beneficiaries.

శ్రీ పి. సుబ్బయ్య :- మంత్రిగారు శంఖుస్థాపన చేసిన ఆ కాలనీ తయారైనదా ? మంత్రులు యిన్‌డిస్‌క్రిమినేట్‌గా పోయి శంఖుస్థాపనలు చేయడం అవి కాలనీలుగా తయారు కాకుండా పోవడం, పేద ప్రజానీకంలో అలజడి నిరాశ కలుగుచుంది, కాబట్టి ఏవైతే తీసుకుంటారో వాటికి శంఖుస్థాపన చేస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్లు :- మినిష్టర్ ఫర్ సోషల్ వెల్‌ఫేర్ ఫౌండేషన్ స్టోన్ వేసిన కాలనీ యింకా తయారయినట్లు భోగట్టా లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :- మినిష్టరుగారు వేశారు అంటే, ఆ పేద ప్రజానీకంలో తప్పకుండా అవుతుందనే ఆశ ఉంటుంది. ఎప్పుడైతే అది కాకుండా పోయిందో అది నిరర్ధకమే గదా ? అందుచేత ఏవైతే చేయగలరో వాటికే శంఖుస్థాపన చేయండి.

శ్రీ డి. పెరుమాళ్లు :- కొన్ని పూర్తి అవుతున్నాయి. ఇంకా కొన్ని పూర్తి కాబోతున్నాయి.

శ్రీ ఆర్. మహానంద :- అన్‌టచ్‌బిలిటి పోవాలంటే ఈ హరిజనులను ప్రత్యేకంగా పెట్టబడులు తక్కిన వాళ్ళమధ్య మిగతా కులాలు బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్ గాని షెడ్యూల్ ట్రైబ్స్, డినోటిఫైడ్ ట్రైబ్స్ వాళ్ళకు కూడా కలిపి కాలనీలు కడితే మంచిది. హరిజనులు అని ప్రత్యేకంగా పెడితే మళ్ళీ వేళ్ళు పెట్టి చూపించే పరిస్థితులు వస్తాయి. అందువల్ల ఈ విషయాన్ని ప్రభుత్వం గమనిస్తుందా ?

శ్రీ డి. పెరుమాళ్లు :- అందరికి కలిపి కట్టించాలనే ఉద్దేశ్యం. ఒకొక్కప్పుడు స్థలాలు లేకుండా వుండవచ్చు. అందరికి కట్టి యిచ్చి అందరు కలిసి ఉండాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. ఆదే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :- ఈ హరిజన కాలనీస్ గ్రామాలకు చాలా దూరంగా కడుతున్నారు. గ్రామాలకు అంటిపెట్టికొనివుంటే భూములు ను ఎక్వయిర్ చేసి, హరిజన కాలనీస్ ఏర్పాటుచేసి, వాటికి యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ డి. పెరుమాళ్లు :- గ్రామాలకు అంటివున్న ప్రదేశాలలోనే హరిజన కాలనీస్ కట్టాలని ప్రభుత్వ ఉద్దేశం. స్థలం లేని సందర్భంలో స్థలం వున్న చోట కడుతున్నారు.

శ్రీ ప్రభాకర చౌదరి :- మన రాష్ట్రంలో ఎక్కడయినా మునిసిపల్ ఏరియాలో హరిజన కాలనీ కట్టారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- సపరేట్ కొశ్చన్.

శ్రీ ప్రభాకర చౌదరి :- మునిసిపల్ ఏరియా గురించి కూడా ఇందులో ఉన్నది.

శ్రీ డి. పెరుమాళ్ళు :- ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ కె. మునుస్వామి :- హరిజన కాలనీస్ కట్టారు, సంతోషం. వాటికి ఎట్లా

అప్లయ్ చేయాలో తెలియని అమాయకమైన స్థితిలో వారు వున్నారు. కలెక్టరుకు కూడా తెలియదు. అందువలన పి. ఆర్. ఓస్ ద్వారా గానీ, పి. డబ్ల్యు. డి. వారిద్వారా గానీ దీనికి ఏ విధంగా అప్లయ్ చేసుకోవలసి వుంటుందో, ఏమేమి నిబంధనలు పూర్తి చేయవలసి వుంటుందో, ఆ తేది గడువు మొదలయిన వివరాలతో వైడ్ పబ్లిసిటీ యిచ్చే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- పబ్లిసిటీ యిచ్చి, సక్రమంగా హరిజనులకు యివి ఉపయోగ పడాలనే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

శ్రీ డి. నరసింహం :- హరిజన వాడలు హరిజన వాడలుగానే వుంచే పద్ధతి కాకుండా, అన్ని కులాలలోని పేదలకు కలిపి కాలనీస్ కట్టించి, సహాయం చేస్తే, దాని వలన అస్పృశ్యత పోయి, సామ్యవాదం వస్తుంది. ఆ విషయమై ఆలోచిస్తారా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- ఇది అన్ని కులాలకూ సంబంధించినది కాదు. హరిజనులకు, గిరిజనులకు, న్యుమాడిక్ ట్రైబ్స్, డి - నోటిఫైడ్ ట్రైబ్స్‌కు హరిజన కార్పొరేషన్ ఇళ్ళు కట్టడానికి నిర్ణయం వుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- బీద ప్రజలందరికి ఒక పథకం ప్రకారంగా ఇళ్ళు కట్టించే ప్రయత్నం చేస్తున్నాం, ప్రభుత్వ ఉద్దేశ్యం అదే అంటున్నారు. ఇక్కడ, ఈ కార్పొరేషన్‌లో కేవలం హరిజనుల కొరకే స్థలాలు ఎక్వయిర్ చేయడం, ఇళ్ళు కట్టించడం అందుకు గాను ప్రయత్నిస్తున్నారు. ఈ రెండు విషయాలు ఎట్లా కలుస్తాయి ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- హరిజన కార్పొరేషన్ - హరిజన అండ్ గిరిజన, డినోటిఫైడ్ ట్రైబ్స్, న్యుమాడిక్ ట్రైబ్స్‌కు కట్టడానికి నిర్ణయించింది. ఇది కులాలకు కాదు.

శ్రీ మాలె వెంకటనారాయణ (ఏలూరు) :- ఇవాళ పత్రికలో ఒక వార్త చూశాను. ఒక జిల్లా కలెక్టరుగారు ఫామిలీ ప్లానింగ్ - ఎవరయితే అండర్‌గో అయితే వారికి టాప్ ప్రియారిటీ యిస్తామని అన్నారు. అది చాలా బాగా వున్నదని నాకు అనిపిస్తున్నది. ప్రభుత్వం ఆ విషయం ఆలోచిస్తుందా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- చూద్దాం.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి :- హైదరాబాదులో హరిజనులు, గిరిజనులు కాకుండా, చాలా బ్యాక్‌వర్డుగా వున్న ముస్లిమ్స్, చాలా దయనీయమైన స్థితిలో వున్నవారున్నారు. వారి విషయమై కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ డి. పెరుమాళ్ళు :- సిటీలో కూడా కట్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముస్లిమ్స్ విషయంలో యీ ఆలోచన ప్రస్తుతం లేదు.

శ్రీ డి. వెంకటేశం :- మనుస్వామిగారు హరిజనులకు కట్టించే యీ కాలనీస్ విషయంలో యివ్వవలసిన పబ్లిసిటీ గూర్చి అడిగారు. ఇప్పుడు అన్ని కులాలకూ కేటాయించబడిన శాత మెంత ? హరిజన కాలనీస్‌లో యితర కులాలకు సంబంధించి కేటాయించిన శాత మెంత ?

శ్రీ టి. పెరుమాళ్ళు :- ఇతర కులాలు లేవు అని చెప్పాను.

శ్రీ బి. వెంకటేశం :- హరిజన కాలనీస్‌లో పది పర్సెంట్ ఇతర కులాలకు యివ్వాలని స్పెసిఫిక్‌గా వున్నది.

శ్రీ టి. పెరుమాళ్ళు :- లేదు.

Mr. Speaker :- This scheme does not apply to other communities. It applies only to Harijans and Girijans and Nomadic Tribes.

Sri Pooli Subbaiah :- It applies to house - sites, Sir

శ్రీ టి. పెరుమాళ్ళు :- హౌస్‌సైట్స్ విషయంలో 25 పర్సెంట్ ఇతర కులాలకు యివ్వాలనే నిర్ణయం తీసుకున్నాం.

శ్రీ జి. వెంకటరెడ్డి :- ఈ హరిజన కాలనీస్ స్కీములో ఎస్టిమేషన్ 1200-00 రూపాయలు అని వేస్తున్నారు. రూ. 1200 లకు ఇళ్ళు కడితే, సూపే యాలో కొన్ని ఇళ్ళు పడిపోవడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని దీనిని కనీసం రూ. 1800 లకు అయినా పెంచవలసి వుంది. ఇందులో రూ. 250 సమితి, రూ. 250 శ్రమదానం.........రూ. 250 కడితేనే ఇళ్ళు అంటున్నారు. ఇది చాలా కష్టం. శ్రమదానం విషయంలోను, యీ పేమెంట్ విషయంలోను రూల్సు రిలాక్సేషన్‌కు సంబంధించి, కలెక్టర్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తారా ?

శ్రీ టి. పెరుమాళ్ళు :- ఇది సైక్లోన్ రిలీఫ్ ఫండ్. హరిజన కాలనీస్ కట్టించారు. హరిజన కార్పొరేషన్ ఏర్పాటుచేసే హరిజన కాలనీస్ పద్ధతివేరు. దీనిపద్ధతి వేరు. దీనిలో పంచాయితీవారు, ప్రభుత్వం వారుకూడా కొన్ని భాగాలు యివ్వడం జరిగింది. ఆ పద్ధతిలో వారు నిర్ణయం చేశారు.

Sri G. Venkatareddy :— Not of housing, but cyclone effected colonies. In view of that అన్నీ గవర్నమెంటు ప్రిపేర్ చేసే స్కీమ్స్, గవర్నమెంటు ఆలోచించి చేసేవే. కొన్ని కాలనీస్‌లో 250 రూపాయలు కట్టండి, లేకపోతే ఇళ్ళు యివ్వము అంటున్నారు. ఆ పద్ధతి మార్చుతారా, హరిజనులు అంత మొత్తం కట్టలేరుగదా!

శ్రీ టి. పెరుమాళ్లు :- Technical people ఈ ప్లానును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్రకారమే కట్టించడం జరుగుతున్నది.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :- కాలనీస్ విషయంలో ఇప్పుడు రు. 1800 లతో గృహనిర్మాణం జరపడం సంతోషమే. ఈ గృహాలు 4 గజాల గచ్చం, నాలుగు గజాల వెడల్పు, మొత్తం 16 చ॥ గజాలకంటె ఎక్కువలేదు. ఇంకొక రెండు వందల రూపాయిలు అదనంగా అయినప్పటికి, ఇప్పుడు పదిరూపాయిలు share capital తీసుకుంటున్నారు, దాన్ని 20 రూపాయిలు చేసినప్పటికి- యీ గృహాలు వారికి సరిపడే విధంగా, యీ కొలతలు పెంచి, కట్టించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ టి. పెరుమాళ్ళు :- ఇది ఇంజనీర్సు ఆలోచించవలసిన విషయం. ఇదివరకు ప్లాన్ ప్రకారంగా రు. 1200 లు నిర్ణయం చేయడం జరిగింది. ఆ విధంగానే నిర్మాణం

చేస్తున్నారు. ఇంకా ఎక్కువగా కావాలంటే, ఎక్కువ డబ్బు అవసరముంటుంది. దీనిని గురించి ఆలోచిస్తాం.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు) :- ప్రభుత్వం ఈమధ్య ఏ ఏ జిల్లాలలో ఎన్నెన్ని ఇళ్ళు శాంక్షన్ చేశారో మంత్రిగారు సెలవిస్తారా. తరువాత, యీ హరిజనులు, గిరిజనులు వెనుకబడిన తరగతుల వారిని ప్రభుత్వ దృష్టిలో వున్నది. అది యదార్థంకూడా. అయితే, ఈ 1800 రూపాయిలు loan basis పై యిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందులో కనీసం రు 900 లు సబ్సిడీగాను రు 900 లు loan గాను యిస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తుందా ?

"This House expresses its sense of gratification and happiness at the historic Indo-Soviet Treaty signed yesterday by the Government of U. S. S. R. and Government of India.

Sd/ Ch. Rajeswararao etc.

Can this be taken up as a resolution ?

Shri Kona Prabhakararao :- One member from each party can be allowed to speak.

MR. SPEAKER :- Provided you take this as a resolution.

"This House expresses its sense of gratification and happiness at the historic Indo Soviet Treaty signed by the Government of U. S. S. R. and Government of India."

Shri Kona Prabhakara Rao :- That may be taken as a Resolution and all the parties may be associated with it.

MR. SPEAKER :- The point is that if I take it as a resolution, the rules of procedure come in the way Unless we follow the procedur laid down with regard to the resolutions, I cannot admit it. The only thing is it must come under a motion

Sri Kona Prabhakara Rao :- The Speaker has got the discretion to admit it under a motion

Mr. Speaker :- That is what I say. If you take it as a motion it gets priority. I can put it to vote. The question is whether it should be taken as a motion, and discussion should be allowed.

శ్రీ సి. వి. కె. రావు :- తమరు ఒప్పుకుంటారో లేదోఅని మొత్తంక్రింద ఒక స్టేట్ మెంట్ చేసాను. ఇంతవరకూ ట్రెడిషన్ ఎస్టాబ్లిష్ కాలేదు. హవుస్ లో వచ్చేటప్పుడు. హౌస్ బయట పోయి స్టేట్ మెంట్ యివ్వడానికి పంచిదికాదు. నా ఎక్స్పీరియన్స్ అది కాబట్టి....అనేకము జరగలేదండి....

Mr. Speaker :- Why do you presume that I am not going to admit anything ? After all it depends on the position.

శ్రీ సి. వి. కె. రావు :- మాకు కొంచం టైము ఇవ్వండి.

Mr. Speaker :- You need not have such fears. We will decide If it is the concerned matter it will be certainly allowed. Why do you think that everything that is given by Mr C. V. K. Rao is going to be disallowed by me ? Now let us hear the Chief Minister :

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అధ్యక్షా, నిన్న సుమారు 11-30 గంటలకు నాకు యీ సమాచారం అందింది. తెలియగానే నేను పి. టి. ఐ. వారికి యు. ఎన్. ఐ వారికి మనవిచేశాను. నా స్టేట్ మెంట్ లో ఏమి చెప్పానంటే "Gratified to hear of Indo-

Soviet Treaty to-day. It will futher strengthen the close understanding which we have already with Russia and Congratulations to the Prime Minister." అని నేను స్టేటుమెంట్ చెప్పానండి. అటువంటి టెలిగ్రాఫ్ మెస్సేజి కూడా పంపించాను. ఇపుడు ఉన్నటువంటి ఇదివరకు మనదేశానికి సోవియట్ - రష్యాకు ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలు వారు అనేక రూపాలలో ఎకానమిక్ ఫ్రైవ్ విషయంలో గాని, పొలిటికల్ యిస్యూస్‌లోగాని మనకు అన్‌డర్‌స్టాండింగ్ ఉన్నటువంటి సంగతి మనకందరకూ తెలుసు. ఈ సందర్భంలో ప్రత్యేకంగా ప్రపంచంలో వస్తున్నటువంటి దేశాలయొక్క దృక్పథాలలో మార్పులు అనుసరించికాని లేకపోతే బెంగాల్ దేశ సందర్భంగాగాని ఏర్పడినటువంటి పరిస్థితి సందర్భంగాగాని ఈ Indo-Soviet treaty has far-reaching consequences అని మా అభిప్రాయం. అది ప్రపంచంలో పీస్‌కేగాని, ఈ ఏషియాలో పీస్‌కేగాని ఉపకరిస్తుందని, ఇది మన నాన్ ఎలైన్‌మెంట్ సిద్ధాంతానికి ఏమి అడ్డురాదని ప్రైమ్ మినిష్టర్‌గారు కూడా చెప్పడం మనం పత్రికలలో చూచినాము. We on behalf of our party welcome wholeheartedly this Indo-Soviet Treaty.

Mr. Speaker:- I am allowing this under Rule 52 of the Assembly Rules as a motion for discussion on a matter of public interest. I take it as a motion and if all the members agree, straightaway the House will discuss for about one hour. I am only allowing leaders of the parties and few others who would like to speak. It may not be possible to allow all the members. I take this as a motion admitted under Rule 52.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, నిన్న జరిగిన యిండో సోవియట్ ట్రీటీ ననుసరించి ఏదైతే మోషన్ యివ్వబడిందో దానిని మా పార్టీనుంచి పూర్తిగా సమర్థిస్తున్నాము. దేశంలో ఉన్న క్లిష్టపరిస్థితుల ననుసరించి ఈ ట్రీటీని మనం కేవలం వెల్‌కం చేయడమేకాదు, పూర్తిగా సమర్థించవలసిన అవసరంకూడా యున్నది. బైట సహాయమే కాకుండా యింటర్‌నల్‌గా కూడ ఏ అభిప్రాయాలు లేకుండా దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు ఒక్కుమ్మడిగా సహకరించి ఈ విపత్తును ఎదుర్కోడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం యున్నది. ఇతర దేశాలు పెద్దదేశాలు వాళ్ళ పాలసీలలో గాని, సిద్ధాంతాలలోగాని ఏ విధంగా వాటికి సంబంధం లేకపోయినప్పటికి ఏదోవిధంగా కలిసి పాకిస్తాన్‌ను సమర్థించడానికి పాకిస్తాన్ యాక్షన్‌ను సమర్థించడానికి ప్రయత్నం చేయడం ఎంతో దురదృష్టకరం. ఈ సందర్భంలో భారతదేశం గట్టిగా నిలబడి ప్రజా స్వామ్యాన్ని ప్రపంచంలో నిలబెట్టడానికి ప్రయత్నం చేయకపోయినట్లయితే ముందు ప్రపంచం ఎటువంటి పెడమార్గాలలో పడుతుందో అనే భయంకూడా యున్నది. కనుక ప్రజాస్వామ్యం ప్రపంచంలో వర్ధిల్ల డానికి ఈ చర్య యిప్పుడు తప్పకుండా అవసరం ఉంటుంది. అన్ని దేశాలయొక్క సహకారం తీసుకొనడానికి ప్రయత్నం చేయాలి. కేవలం రష్యాయేకాదు. రష్యా యిచ్చిన సహకారాన్ని మనం తప్పకుండా తీసుకోవలసిందే. వారిని అభినందించవలసి యున్నది. ఈ స్నేహ సహకారం ఎప్పటికి అదేరకంగా ఉండాలని మన

మందరము కోరవలసి యున్నది. ఇదేవిధంగా ప్రజాసామ్యమే విపత్తులో ఉన్నది అని అనుకునేటప్పుడు యితర దేశాలు కూడ వాస్తవాన్ని గ్రహించవలసిన అవసరం ఉంటుంది. పెద్దదేశాలు, ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటూ ప్రజాస్వామ్యానికే వెన్నుపోటు పొడవాలని కొన్నిదేశాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఆ దేశంలో పవర్ పాలటిక్స్‌గా, బాలన్స్ ఆఫ్ పవర్‌గా ఉపయోగం చేసుకోడానికి ఆ విధంగా ప్రయత్నం చేయడం సమంజసంగాదు అనేది ఆ దేశాలు గ్రహించవలసిన అవసరం ఉంటుంది. వారు న్యాయం ఏమిటి ? అన్యాయం ఎక్కడ యున్నది, ప్రజాస్వామ్యం ఎట్లా వర్ధిల్లగలుగుతుంది అని ఆలోచన చేయాలి. ఇప్పుడు పాకిస్థాన్ విషయం వచ్చినప్పుడు, ఈస్టుబెంగాల్ విషయం వచ్చినప్పుడు మనం చూస్తున్నాము. కేవలం ప్రజాస్వామ్యమే కాదు. మానవతకే భంగం కలుగుతున్నది అనే విషయం వచ్చినప్పుడు ప్రపంచంలో పెద్దదేశాలు అనుకొనే దేశాలు కండ్లమూసుకొని ఏమి మాట్లాటకుండా నోరుమూసుకొని కూర్చోవడం ఎంతో దురదృష్టకరమైన విషయం. ఇప్పటికి జరిగింది ఏదో జరిగింది. ఆ దేశాలు కండ్లుతెరచి ప్రజాస్వామ్యానికే కాదు, మానవతకు కూడ భంగం కలిగించుతున్నాము. మనిషిని మనిషి ఆ విధంగా పీర్చి పిప్పిచేసి వ్యక్తికి స్వేచ్ఛలేకుండా ఆ విధంగా చేస్తున్నప్పుడు, యిన్ని సంఘటనలు జరిగినప్పుడు యునైటెడ్ నేషన్స్‌కూడ కండ్లుమూసుకొని యిప్పుడు లిప్ సింపతి చూపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది చాలదు. పెద్దవిపత్తు ప్రపంచానికి వచ్చినది అనుకోవాలి. కేవలం భారతదేశానికి వచ్చినదనే విషయం కాదు. ఇటువంటిది యిప్పుడు ఈ దేశానికి రావచ్చు. ఇతర దేశాలకుకూడ వచ్చే ప్రమాదం ఉన్నది. కనుక అన్నిదేశాలు దీనిలో సహకరించవలసిన అవసరం ఉంటుంది. ఒకవేళ ఏదైనా దేశం సహకరించలేకపోయింది అంటే అటువంటి దేశాలయొక్క చర్యను మనం పూర్తిగా ఖండించవలసిన అవసరం ఉంటుంది. మీవద్ద మానవత ఉన్నదా లేదా, లేకపోతే ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడానికి ప్రయత్నం చేస్తారా లేదా ఇప్పుడు కాకుంటే యింకా రెండురోజులు తరువాత అయినా గట్టిగా అడగవలసిన పరిస్థితి ఉంటుంది. ఇండో సోవియట్ ట్రీటి ఏదైతే జరిగిందో దాని ననుసరించి నిన్న ప్రధానమంత్రిగారు స్పష్టం చేసినారు. ఇది యితర దేశాలపై యుద్ధం ప్రకటించడంకాదు అని చెప్పడం జరిగింది. పరస్పర స్నేహం చూపెట్టడానికి ఈ పాక్ట్ ఉపయోగపడుతుందిగాని యితర దేశాలపై యుద్ధం చేయడానికి ఈ పాక్ట్ చేసుకొన్నదికాదు అనేదికూడా స్పష్టం చేసినారు. ఈ యొక్క పాక్టును సమర్థిస్తూ ఏదైతే తీర్మానమును ప్రవేశ పెట్టినారో దానిని పూర్తిగా బలపరుస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ బి. రత్నసభాపతి :- అధ్యక్షా, ఈరోజు రాజేశ్వరరావుగారు, మిగతా మిత్రులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వతంత్రపార్టీ తరపున నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ ట్రీటి మనదేశ చరిత్రలో ప్రప్రథమంగా జరిగింది. ఇదివరకు యిట్లాంటి ట్రీటి ఎప్పుడూ జరగలేదు. ఇదివరకు ప్రపంచంలో భారతదేశానికి స్నేహితులులేరు అనే వాదన ఉండేది. అటువంటి పరిస్థితులలో ఈ ట్రీటి రావడం అనేది May be a silver lining in the dark. ప్రత్యేకించి యిప్పుడు మనం విచిత్రమైన పరిస్థితిలో ఉన్నాము. ఒకవైపు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన రిఫ్యూజీస్ లక్షలు లక్షలు పెరిగిపోతున్నారు, మరొక

వైపు పాకిస్థాన్ మనపైన దాడి చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని అనుకుంటున్నాము. చైనావారు అమెరికావారు భిన్నమైన దృక్పథాలు, భిన్నమైన సిద్ధాంతాలు భిన్నమైన వ్యవస్థలు, భిన్నమైన యింటరెస్ట్స్ ఉన్న రాజ్యాలు రెండు కలిసి పాకిస్థాన్‌కు సహాయంచేసే పరిస్థితులలో మనం నిస్సహాయులం కాదు, మనకు స్నేహితులు ఉన్నారు అని ఒకహామి రావడం నిజంగా సంతోషించాల్సిన విషయం. రెండవది, యిది ప్రప్రథమంగా జరిగింది. ఇట్లాంటివి మనకు ప్రక్కన ఉన్నటువంటి దేశాలతో సరైనటువంటి ట్రీటీస్ చేసుకొని యింకా వాటితో స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడం, బలపరుచుకోవడం మంచిది. మనం ఒక్కరమే కాకుండా ప్రపంచంలో మనలాంటి వ్యవస్థలు ఉన్నవారు, మనలాంటి సిద్ధాంతాలు అనుసరించేవారు, శాంతి కావాలని కోరేవారు యింకా ఉన్నారు అని వాటితో స్నేహితం సంపాదించుకోవడం మనకు మంచిది. ఈరోజు చేసినటువంటి ట్రీటి అటువంటి పరిస్థితికి దారితీస్తుందని ఆశిస్తూ ఈ తీర్మానాన్ని మళ్ళీ బలపరుస్తున్నాను.

Sri K. Prabhakar Rao :- Mr. Speaker Sir. On behalf of my party, I wholeheartedly support this motion. The recent events in Bangla Desh have thrown into prominence the important tendencies and the important interests and better holding of the various nations. India had been under the impression that the Nations, big Powers would react favourably for setting right conditions which adversely affect smaller nations or undeveloped nations. But what we find from the outcome of Bangla Desh is no nation has got any ideal but it has its own self-interest. India has tried its level best to talk to the nations what exactly is happening in Bangla Desh. But it failed. We hoped that America would come forward and use its influence to set right matters in Pakistan in Eastern Pakistan or Bangla Desh. But what we find is a great disillusionment. On the other hand, China which was supposed to be a fighter against imperialist tendences also started supporting Pakistan Now when we are hemming between two forces China on the one hand and America on the other, Pakistan says that any moment "a war may break down between Pakistan and India." Under these circumstances what is India to do? It has to get the influence and the support of friends who are prepared to stand by us. So if to-day India is forced to enter into a treaty which we have not done for the last 20 years it is not our making. It is a forced circumstance under which we have been placed by the world powers. So no body be apologitic about it. I am glad the Prime Minister has stated that it is not going to be an only treaty and we are welcoming friendship treaties from other nations also On the other hand, the Prime Minister also told that this is not going to effect our non-alignment policy. But, may I suggest to the Prime Minister whether it is not high time now that we should think of recasting or reassessing our foreign policy of non-alignment which has not paid any dividends so far. Every time and any time when we are in the crisis what we find is empty promises and empty slogans and nothing more and nothing lost. So, what I feel from my experience is that non-alignment has not come to our succour. It is not going to come up and we cannot live in isolation So I plead with the Prime Miniter to reassess her foreign policies and think what is best for our nation and not in another in any other circumstance.

While thanking the Speaker for giving me the opportunity I say on behalf of my party that we wholeheartedly support this motion.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, ఈనాడు మనదేశం ఆంతరంగిక రంగంలోనే కాకుండా అంతర్జాతీయ రంగంలోకూడా చాలా అపూర్వమైన సమస్యలను ఎదుర్కొంటున్న విషయం నేను గౌరవ సభ్యులకు క్రొత్తగా చెప్పనక్కరలేదు. మనదేశం స్వరాజ్యం సంపాదించుకున్న నాటినుంచి నేటివరకూ కీర్తిశేషులు పండిట్ నెహ్రూగారి నాయకత్వంలోగాని, ఆతరువాత లాల్‌బహదూర్‌శాస్త్రిగారి నాయకత్వంలోకాని, ప్రస్తుతం శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలోకాని అంతర్జాతీయరంగంలో ప్రపంచంలో వివిధ సిద్ధాంతాల, వివిధ కార్యక్రమాలుగల దేశాల మధ్యన వ్యవహారం చేయడానికి, మనదేశం ఆంతరంగిక వ్యవహారాలు అభివృద్ధి చేసుకోడానికికాని, అంతర్జాతీయంగా మనమనుగడను రక్షించుకోడానికి అనుకూలమైన నాన్‌ఎలైన్డ్ విధానాన్ని అనుసరిస్తూ వచ్చాము. ఎవరైనా యీ నాన్‌ఎలైన్డ్ విధానమంటే మడి కట్టుకొని కూర్చునే విధానం అనుకోవచ్చు. కాని, నాన్‌ఎలైన్డ్ విధానమంటే- ప్రపంచ శాంతికి దోహదకారిగా, ప్రపంచంలో యుద్ధోన్మాదాన్ని, వైషమ్యాలను, భేదాభిప్రాయాలను పరిష్కరించుకొనే మార్గాలు యుద్ధంవరకూ దారితీయకుండా శాంతి యుతంగా పరిష్కరించుకొనే పద్ధతిలో మనం చెబుతూ, మనకు తోచిన మేరకు, బాధ్యతలు యిచ్చిన మేరకు నిర్వహిస్తూ వచ్చాము. నాన్‌ఎలైన్డ్ విధానాన్ని వాస్తవంగా ఆచరణలో ప్రపంచ శాంతికి దోహదకారిగా చేయడానికి ఉపయోగించిన ఘనత మనదేశానికి దక్కిందనీ, ఆ ఘనతకు మనం వారసులమని, దానిని యింకా ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మనమీద వున్నదనీ ప్రప్రథమంగా నేను సగౌరవంగా మనవి చేస్తున్నాను. ఇటువంటి వాతావరణంలో మనకు మిత్రులుగా వున్నవారు కొందరు, మనప్రక్కన — యిరుగు పొరుగు దేశాలలో వున్నవారు మన చిత్తశుద్ధిని, మన సత్సంప్రదాయాలను అపార్థం చేసుకొని, వారి సంకుచితమైన, స్వార్థపూరితమైన ఆకాంక్షలకూ, కోరికలకూ వినియోగించు కుందామనే ప్రయత్నాలు చేయడం, దానికి మనం నిరాకరించడం, ఆత్మగౌరవంతో మన సరిహద్దులనూ, మన స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకునే బాధ్యతతో మనం మెలగినప్పుడు కొందరు మనపై ప్రక్కచూపుచూచి, కన్నెర్ర చేసుకొని, కవ్వింపు చర్యలకు దిగే ప్రమాదాలు అప్పుడప్పుడు మనం ఎదుర్కొన్నప్పుడు మనజాతి యావత్తు సమైక్యంగా ఒక్క మనిషిలా నిలబడి, ఒక్క త్రాటిపైన నడుస్తూ అంతర్జాతీయ రంగంలో మనం మనబలం చూపించామనే విషయం నేను ఈ సందర్భంలో జ్ఞాపకం చేస్తున్నాను. దురదృష్టవశాత్తు మనదేశాన్ని యింకా అపార్థం చేసుకొని అనేక చర్యలకు దిగజారిన ప్రక్కదేశం పాకిస్తాను చర్యలు చూస్తుంటే మనకు ఆందోళన కలుగుతున్న విషయం వాస్తవం. వెస్ట్ పాకిస్తాను బంగ్లాదేశ స్వాతంత్ర్యాన్ని హరించడమే కాకుండా వారిపైన అమానుష చిత్రహింసలు జరిపి, దేశాన్ని సమూలంగా సర్వనాశనం చేయడానికి, చరిత్రలో కనీవిని ఎరుగని పద్ధతిలో జాతిజాతినే సమ్మూలనం చేసివేద్దామనే దురహంకారంతో, దుష్టబుద్ధితో పాకిస్తాను పాలకులు చేస్తున్న యీ దుష్టకాండను మనం యింకా చూచి సహించలేము, యావజ్జాతి దానికి వ్యతిరేకంగా నిలబడి ఆందోళనలోవున్న విషయాన్ని నేను మళ్ళా ఒకసారి మనవి చేస్తున్నాను. ఇటువంటి సందర్భంలో బాంగ్లాదేశాన్ని గుర్తించి ఆ దేశానికి స్వాతంత్ర్య ప్రతిపత్తిని కలిగించే పద్ధతిలో మనదేశం ముందుకు పోవాలనే ప్రయత్నంలో పాకిస్తాను,

పాకిస్తాను వెనుకవున్న— అనేక సిద్ధాంతాలు చెబుతూవున్న చైనాదేశంకూడా తమ బాధ్యతకు తగిన విధంగా కాకుండా వ్యవహరించడంవల్ల మనదేశానికి ప్రమాదం ఏర్పడ్డ విషయం వాస్తవం. అంతర్జాతీయ రంగంలో ప్రపంచంలో ప్రపంచశాంతికి పెట్టిన కోటగా వున్న సోవియట్ రష్యా యీనాడున్న సమస్యలను గ్రహించి తమచరిత్ర ప్రసిద్ధికెక్కిన. సాంప్రదాయ బద్ధమైన శాంతిని నెలకొల్పే పాత్రను నిర్వహించడానికి చొరవతో మన దేశానికివచ్చి— అక్కడి విదేశాంగమంత్రి యిక్కడకువచ్చి మన విదేశాంగ మంత్రితోనూ, మన ప్రధానితోనూ సంప్రదింపులు జరిపి, ఎక్కువకాలం తీసుకోకుండానే, వెంటనే ఒకరి నొకరు అర్థంసుకొని ఒక ట్రీటీకి రావడం జరిగింది. పంచశీలాలపై ఆధారపడి మనదేశం యిదివరకే 15-20 సంవత్సరాల నుంచీ ప్రచారంచేస్తూ, ప్రపంచానికి అందజేసిన పద్ధతిలో వారుకూడ అంగీకరించి ఒక ట్రీటీకి రావడం, ఆ ట్రీటీపైన సంతకాలు చేయడం యీనాడు భారతదేశానికి హిమాచల పర్వతము ఏలాంటి రక్షణ శ్రేణిగా నిలబడిందో అట్లాగే రెండవ హిమాచల పర్వతాన్ని సంపాదించుకున్నాము, సాధించుకున్నాము యీ ట్రీటీద్వారా అని నేను మళ్ళా ఒకసారి మనవి చేస్తున్నాను. ఇది మనదేశానికి అపూర్వమైన బలాన్ని చేకూర్చడమే కాకుండా, ఆత్మధైర్యం యినుమడింప చేయడమే కాకుండా మన శత్రువులకు ప్రక్కలో బల్లెంగా పనిచేసి మనపైన కన్నెత్తి చూడడానికి ఎన్నిగుండెలు వుండాలో ఆలో చించుకొని మాట్లాడవలసిన అవసరాన్ని కలుగజేసిందని హెచ్చరిక చేస్తూ యీ ట్రీటీపట్ల నా తరపున, మా పార్టీ తరపున సంతోషాన్ని, ఉత్సాహాన్ని ప్రకటిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, ఇది సడెన్‌గా వచ్చింది. అయినా అధ్యక్షుల వారు దయతో అంగీకరించారు. నేను నా అమెండుమెంటుకూడ యిచ్చాను. తమరు ఒక సారి ఆ అమెండుమెంటును చదివితే బాగుంటుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు సవరణ అని యివ్వకుండా లీడర్స్ ఆఫ్ ది పార్టీస్‌తో మాట్లాడితే బాగుంటుందికదా.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :- అధ్యక్షా, నిన్న జరిగిన ఇండియా-సోవియట్ రష్యా ఒప్పందాన్ని మేముకూడ హర్షిస్తున్నాము. అయితే యీమధ్యకాలంలో పాకిస్తానులో వచ్చిన సంఘటనలే త్వరితంగా యీ పాక్టు రావడానికి దారితీశాయని నా అభిప్రాయం. ఈ పాక్టు విషయంలో ఎంత శ్రద్ధ తీసుకున్నారో బంగ్లాదేశ్‌లో జరుగుతున్న మారణ హోమాన్ని ప్రతిఘటించి అక్కడ జరుగుతున్న స్వతంత్ర పోరాటాన్ని బలపరచడంలో కూడా అంత చొరవగాను చర్య తీసుకుని అన్నివిధాల వారికి సహాయం చేయాలని ప్రపంచంలో అన్ని దేశాలకంటె భారతదేశమే బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో చొరవ తీసుకోవాలని అప్పుడే భారతదేశ ప్రతిష్ట ఇనుమడించ గలదని నొక్కి చెబుతున్నాను. ఇందుకు ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Speaker in the Chair)

Smt. J. Eswari Bai :- On behalf of the Ruputlican Party I support the m t on and welcome the Friendship Treaty with Soviet Russia. When Pakistan has been threatening the very security of India and

resorting to provocative actions, this Friendship Treaty will act as a deterrent. I feel that this Treaty is a unique one and our Prime Minister has risen to new heights in her diplomcy at a time when the very existence of this country is threatened by enemy countries.

శ్రీ జి. వెంకటరెడ్డి :- అధ్యక్షా, 18, 19 వ శతాబ్దములలోని ప్రపంచ చరిత్ర మనం చూస్తే అంతా పాక్టులతో నిండిపోయిందని మనకు తెలుస్తుంది. అన్నీ మిలటరీ పాక్టులే. భారతదేశం స్వర్గీయ జవహర్లాలు నెహ్రూ నాయకత్వం క్రింద మిలటరీ ఒడంబడిక లనేవి దేశంయొక్క శాంతికి ప్రమాదకరమనే పద్ధతిలో పంచశీల సిద్ధాంతం చెప్పడం జరిగింది. పంచశీల సిద్ధాంతం మనకు ఒక ప్రిస్టేజిని ప్రపంచంలో కల్పించడం జరిగింది. 20వ శతాబ్దంలో మనం ఉన్నాము. మిలటరీ పాక్టులకు వ్యతిరేకంగా మనం అనేక విధానాన్ని అనుసరించినాము. ఒకప్రక్క నాటో మొదలైన ఒడంబడికలు జరిగి ఆ కూటమికి అమెరికా, మరొకప్రక్క వార్సా ఒడంబడికలు జరిగి రెండవ కూటమికి రష్యా నాయకత్వం వహించిన కాలంలో మనం రెండు కూటములకు దూరంగా ఉండి శాంతి ఉండాలంటూ పంచశీలమే పరమావధి అని చెప్పుకున్న రోజులున్నాయి, పరిస్థితులు మారిపోయాయి. ఈ మార్పులను ఆధారం చేసుకుని ఇప్పుడు ఇండో సోవియటు ఒడంబడిక జరగడం అనేది నిజంగా ప్రధాన మంత్రిగారి రాజకీయ నీతికి నిదర్శనంగా చెప్పుకోవచ్చును. బంగ్లాదేశ్ సమస్యకు పరిష్కారం రావలసివుంది. అమెరికా అధ్యక్షులైన నిక్సన్ చైనా పర్యటన చేస్తున్నారు. వారు ఇతర దేశాలతో పాక్టు ఏర్పాటు చేసుకుని భారతదేశాన్ని వీకెన్ చేయాలని చూస్తున్నారు. ప్రధానమంత్రిగారు చెప్పింది గుర్తుంచుకోవాలి. I can say definitely that it is a diplomatic triumph for the Prime Minister and a mile stone in the history of the two nations దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు స్వర్ణసింగు గారు, గ్రోమికోగారు చేసుకున్న ఒడంబడిక చరిత్రాత్మకమైనది. 20 సంవత్సరాలు తరువాత ఐదు సంవత్సరాలు పొడిగించుకుంటామనే పద్ధతిలో ఉంది. ఒకటి జ్ఞాపకం చేస్తున్నాను, If we are strong then tens of countries will come to our aid; If we are weak nobody will help.

Let us not repeat the fate of Panchsheel that we entered into with China. How this Treaty will help we have to wait and see. At the present juncture it is a Pact which we have to welcome and which will strengthen the bonds between the Soviet Union and India.

శ్రీ సి. వి. కె. రావు :- నా సవరణను ఒక్కసారి చదవండి. ఎట్లాగు మెన్షన్ చేసారుకదా.

Mr. Speaker :- There is an amendment given notice of by Sri C. V. K. Rao......

"This House expresses its happiness and wholeheartedly welcomes this historic Indo-Soviet Treaty signed by......". Instead of 'gratification' we are saying 'and wholeheartedly welcomes'.

Anyway, you might say several things on the 18th morning when the Bangla Desh issue is coming up. So far as this is concerned, you confine yourself to Indo-Soviet Treaty.

Sri K. Brahmananda Reddy :- It is clearly out of order:

Sri C. V. K. Rao :- Have I no right to move an amendment ?

Sri K. Brahmananda Reddy :- My submission is that it is out of Order.

Sri A. Madanmohan :- At the outset I whole - heartedly congratuate the Prime Minister on her dynamic move and bold decision and also welcome this Indo - Soviet Treaty. It is unfortunate that we are seeing so many international conflicts that are going on obviously dominated by a few countries who seem to think that it is the might that is going to be right. This Treaty has come about just at a time when such a thing was necessary, at a time when the Bangla Desh issue was before us all and when all of us felt that it had been assuming giagantic proportions of human genocide that Bangla Desh should have been recognised right then and there. When we look back, we now really see the wisdom of the Prime Minister in trying to tackle the situation and also in trying to organise puplic opinion in the world capitals by sending various emissaries to all countries of the world to convince the people at the helm of affairs there of the human values involved. We really appreciate the statesmanlike manner of Indiraji in taking this decision. Sri Jawaharlal Nehru was said to be an idealist. I do agree with it, but all the same I do not agree with such of those critics who only say that he always lived in idealism. Times change and the world is not static; it is always dynamic Forces move and a particular theory holds good at a particular time. The policy of non-alignment did serve its purpose and served the cause of peace and harmony. In Indiraji I have found an idealist and a realist. She is an idealist as far as human values are concerned, and she is a realist in the sense that she does not live only in the theory of idealism but always mixes a harmonious blend of ideaslim and realism and is pragmatic in her dealings both at the national and the international level. In this context I would say she has gone much ahead of her father and has provided leadership which this country requires for many years to come.

I once again welcome the bold decision of the Prime Minister.

Thank you.

శ్రీ జి. సత్యనారాయణ :- అధ్యక్షా, మన భారతదేశ చరిత్రలో ఇండో-సోవియట్ ట్రీటీ చాలా సువర్ణాక్షరాలతో వ్రాయతగినది. భారతదేశానికి చాలా ప్రమాదమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ఈ ట్రీటీ జరగడం ముదావహం. నిజానికి ఒకవైపు పాకిస్థాన్‌వారు బంగ్లాదేశ్‌లో మారణహోమం జరుపుతూంటే మరొకవైపు చైనావారు సమర్థించడంతో ప్రమాదం వచ్చే పరిస్థితి ఏర్పడినది. అలాంటి తరుణంలో ఇండో-సోవియట్ ట్రీటీ జరగడం చాలా గొప్పవిషయం. ఇప్పటివరకు మిలిటరీ పాక్ట్సు జరిగినవి. వార్సాపాక్టు సీటోపాక్టు జరిగినవి. అలాంటి సందర్భంలోకూడా భారతదేశం తటస్థ విధానం అవలంబించుకుంటూ వచ్చింది. పండిత జవహర్లాల్ నెహ్రూగారి హయాంలో అవలంబిస్తూండేవారు. ఈరోజు ప్రమాదం ఉండగా తటస్థ విధానం అప్పటికీ భారతదేశ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ

రియలిస్టిక్ ఔట్‌లుక్‌తో దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఇండో-సోవియట్ ట్రీటీ జరపడం ఘనమైన కార్యక్రమం. ఈ పరిస్థితులలో చైనావల్లను పాకిస్థాన్‌వల్లను భయోత్పాత వాతావరణం ఏర్పడిన ప్పుడు ఈ ట్రీటీ దానిని పరిమితిలో పెట్టడానికి అవకాశం ఉంది. దేశభద్రతను దేశశ్రేయస్సును దృష్టిలో పెట్టుకున్నప్పుడు యిది చాలా అవసరం. మన స్వరన్‌సింగ్‌గారు దిస్ ఈజ్ ఏన్ యింపార్టెంట్ మైల్‌స్టోన్ యిన్ ది యిండో-సోవియట్ రిలేషన్సు అని చెప్పారు. ఇది ఘనకార్యం. దీనివల్ల చైనానుగాని పాకిస్థానును గాని పరిమితిలో పెటడానికి అవకాశం ఉంది. ఇలాంటి తరుణంలో మన ప్రభుత్వం వారిని కంట్రోలులో పెట్టడానికి అవకాశం ఉంది. అది గొప్పవిషయం. దానిని ప్రత్యేకంగా వెల్కం చేస్తున్నాను. 20 సంవత్సరాల వరకు ట్రీటీ యిలా వుండాలని ప్రాక్టికల్ ఔట్‌లుక్‌తో విదేశాంగ విధానం దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ప్రవర్తించాలని కోరుతూ దీనిని సమర్థిస్తున్నాను.

Mr Speaker :- Mr C. V. K. Rao' samendment is not in the nature of an amendment; it is in the nature : of a big statement. Secondly, a motion as it has been agreed by all political parties, has been evolved. So far as this is concerned, if you want to move a separate motion it is altogether different. You can move a separate motion ..

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, తమరు నా అమెండుమెంటును రూల్ ఔట్ చేస్తున్నారా ? రూల్ ఔట్ చేయవచ్చును. What is there in the nature of amendments ?

Mr. Speaker :- If you are moving an amendment to the motion which is before the House it is altogether different. This amendment which you have given notice of is a different one. It contains several things which are not in the motion. If you want me to read it out it is not in the interests of this House or the country.

శ్రీ సి. వి. కె. రావు :- ఎందుకు కాదు ?

Mr. Speaker :- As I said, it contains several things which are not referred to in the motion.

శ్రీ సి. వి. కె. రావు :- తమకు రూలింగు యిచ్చేహక్కు ఉంది. నేను అనేది ఏమిటంటే అమెండుమెంటు మూవ్ చేయనీయండి. తమరు నేను ఒప్పుకోను అనవచ్చు కదా.

Mr. Speaker :- It is ruled out.

శ్రీ సి. వి. కె. రావు :- కాదండి. మోషనుకు అమెండుమెంటు యిచ్చేహక్కు ఉందికదా. అందులో రీడ్‌చేసి యిది సెపరేటు మోషను అని చెప్పడం ధర్మంకాదు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :- అధ్యక్షా, సోవియట్-ఇండియా పాక్టు రాబోయే 20 సంవత్సరాలకు నిన్నటి రోజున పెద్దలు అంగీకారం తెలుపుతూ అక్కడ సైను చేయడం జరిగింది. We congratulate the Prime Minister in doing such a thing పలువురు సభ్యులు యివ్వాళ మీ ఎదుట చెప్పినారు. బంగ్లాదేశ్‌ను గుర్తించాలని

చెప్పినారు. కాని నేను పూజ్య రాజగోపాలాచారి గారితో ఏకీభవిస్తున్నాను. వారు ఏమి చెప్పారంటే ఎల్డర్ స్టేట్స్‌మన్ ఆఫ్ అవర్ కంట్రీ ఏమిచెప్పారంటే ప్రస్తుతానికి వెను వెంటనే రికగ్నయిజ్ చేయకుండా ఉండాలి. రికగ్నయిజు చేసేదానివల్ల వెనువెంటనే గ్లోబల్‌వార్‌కి దారితీస్తుందని భయాందోళన తెలియచేశారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను.

Mr. Speaker :- The question is whether you are agreeing with the motion

Sri A. Eswara Reddv :- I am agreeing with the motion moved in the House నేను ఈ మోషనుకో అగ్రీ అవుతున్నాను. దేశంలో ఒక ప్రపంచయుద్ధం వాటిల్లే సమయం అవతరించింది. రెండు బ్లాక్సు ఏర్పడే సమయం అనప్పుడైనప్పుడు మనం మన ప్రభుత్వంవారు సోవియట్ రష్యాతో సంబంధ బాంధవ్యాలు ఉంచుకోవడం జరిగింది. అది 20 సంవత్సరాల పాక్టు పాలసీ ఆఫ్ నాన్ అలైన్‌మెంట్ ఫారిన్‌పాలసీ రూపొందించుతూ పాక్టు చేసుకున్నందుకు అభినందనలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు :- అధ్యక్షా, సరియైన సమయంలో సముచితమైన ఒప్పందం జరిగింది. అందుకు నిజంగా భారత ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది. అధ్యక్షా, భారత స్వాతంత్ర్య పోరాటం జరిగే సందర్భంలో పూజ్య జాతి జనకుడు మహాత్మాగాంధీ చెప్పారు. ఏమిటంటే భారతదేశానికి స్వతంత్రం రావడం అంటే ప్రపంచశాంతికి దోహదం చేసినట్లు అవుతుందన్నారు. దానికి అనుగుణంగానే స్వతంత్రం వచ్చిన తరువాత భారతప్రభుత్వం అలీన విధానాన్ని అనుసరించింది. అనేక సందర్భములలో అలీన విధానం ప్రపంచంలో ఒక సుస్థిరమైన శాంతి విధానంగా పరిగణించబడినది. ఒక్కొక్కప్పుడు అది బలహీనంగా పరిగణించబడకపోలేదు. అయినప్పటికీ ఆచరణలో యింతకంటె ఉత్తమమైన విధానం ప్రపంచ శాంతికి మరొకటి లేదని స్పష్టంగా ఆనాటికి ఆనాడు రుజువైనది. దురదృష్టవశాత్తు పూర్వం పశ్చిమ దేశాలలో ఉండే యుద్ధ వాతావరణం యిప్పుడు ఆసియా ప్రాంతానికి వర్తించడం విచార కరమైన విషయం. అయినప్పటికీ మనం స్వరాజ్యం వచ్చిన తరువాత స్వతంత్ర్యాన్ని పటిష్టంగా నిలుపుకోగలిగినప్పుడే అలీన విధానము, శాంతిని మనకు వర్తింపచేసు కోవడమే కాకుండా యితర దేశాలకు క్రమంగా వర్తింప చేయడానికి అవకాశం ఏర్పడు తుంది. ఇటీవల బంగ్లాదేశ్ పరిణామాలుగాని కిసింజర్ వచ్చి పాకిస్థాన్ నుంచి చైనాకు పోయి రహస్యంగా మంతనాలు వ్యవహారాలు జరిగినందువల్ల ఈ ఒప్పందాన్ని కొంచెం త్వరితం చేశాయి. అలాంటి సందర్భంలో ఈ ఒప్పందం రావడంవల్ల ఈ రెండుదేశాల రక్షణ మాత్రమే కాదు, సైనిక సంధికాదు. ప్రధానమంత్రిగారు అనుసరించినది చాలా సముచితమైన శాంతిని వ్యవస్థీకరించడంలో సముచితమైన ఒప్పందముగా భావించవలసి ఉంటుంది. రెండు బలమైన దేశాలు శాంతిని వ్యాపి చేయడానికి యుద్ధనివారణకు ఒక ఒప్పందం చేసుకున్నప్పుడు కొన్ని బలహీన రాజ్యాలుకూడా చేదోడు వాదోడుగా ఉండ డానికి అవకాశాలు ఏర్పడినవి. ఈ రకంగా ప్రపంచంలో ఒక శాంతివర్గం ఏర్పడి ఆ రకంగా యుద్ధనివారణ చేసుకొనడానికి అవకాశం ఏర్పడుతుంది. అందుచేత ఈ ఒప్పందాన్ని చాలా ఉత్తమమైన ఒప్పందం దీనిద్వారా ప్రపంచ శాంతికి దోహదం

కలుగుతుంది. అందులో ఏమాత్రం ఆక్షేపణలేదు. దానికి ఎంతో అభినందించవలసిన అవసరం ఉంది. దీనిద్వారా ప్రపంచంలో మరింత శాంతి కలగడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నారు. జై హింద్.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు) :- అధ్యక్షా, భారతజాతి చరిత్రలో ఆగస్టు 9వ తేదీ చాలా విశిష్టతగలది. ఆనాడు 1942 వ సంవత్సరంలో క్విట్ ఇండియా రిజల్యూషను పాసు చేసుకున్నాం. ఈనాడు ఆగస్టు 9వ తేదీన ఇండో-రష్యా పాక్టు జరిగిందని వింటున్నాం. అదేమాదిరిగా యిప్పుడు ఆనాటి క్విట్ ఇండియా రిజల్యూషను పాసు చేసినప్పుడు ఏ పరిస్థితులు ప్రపంచంలో ఉండినవో యిప్పుడు మన నాలుగు మూలలా హిట్ యిండియా స్లోగన్సే కనిపిస్తున్నాయి. అంతర్జాతీయరంగంలో అర్థంకాని చట్టాలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులలో రష్యాతో మనం ఒప్పందం ఈ పాక్టు చేసుకోవడం చాలా గొప్పవిషయం. చాలా సంతోషించవలసిన విషయం. నేను ఈ తీర్మానానికి ఆమోదం తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

Sri Vasudev Krishnaji Naik (Gaganmahal) :- I rise to support the motion moved in the House As has been told by my friend Sri Bezwada Papireddy 9th August is a very very important date in the history of our freedom struggle, earlier and post-independence days as well. As he has rightly pointed out it was on that date that we stood like a rock and expressed our intention to show to the world, the foreign countries that we are one and we are not alone but we are having others also along with us. We are repeating it in 1971 as we did in 1942, saying that we are not alone. Our friendship with some is not to show that we are hostile towards others. We are equally interested in establishiug our friendship with others too. That is the significance of this day. It is to show that other countries are with us and we are not alone. To-day our Prime Minister has timely signed the treaty and timely action was taken only to express that we are not alone and we want to establish peace. But there are other countries who help us in establishing peace, tranquility in this world. Therefore no one can take it that this is a departure from the non-alignment policy. Nobody can take it that this Treaty is to wage war against any body but this is only to promote peace, tranquility and progress between one courtry and another.

శ్రీ మాతె వెంకట నారాయణ (ఏలూరు) :- అధ్యక్షా, 1971వ సంవత్సరంలో చరిత్రాత్మకమైన రెండు సంఘటనలు జరిగాయి. మొన్న మార్చిలో జరిగిన ప్రముఖ్యంత మైన ఎలక్షన్సులో శ్రీమతి ఇందిరాగాంధీ తిరుగులేని మెజారిటీతో రావడం బహుశా దానియొక్క ప్రభావం కావచ్చు. నిన్న ఆగస్టు 9వ తేదీన సోషలిస్టు రాజ్యంతో జరిగిన ఒడంబడిక చరిత్రాత్మకమైనది, అపూర్వమైనది అనడంలో సందేహంలేదు. ఇది మన దేశానికే కాకుండా మన ప్రక్కన శత్రుదేశానికి ఏ గుణపాఠం కలగాలో ఆ గుణపాఠం కలుగుతుందని చెప్పడంలో సందేహంలేదు. ఏదయినప్పటికీ విదేశాంగ విధానం ఈమధ్య దుయ్యబట్టిన ప్రతిపక్ష సభ్యులకు కూడా యిది సరియైన సమాధానం. మన యొక్క విదేశాంగ విధానం సరికాదని సరియైన సమాధానంచెప్పే అగ్రిమెంటు

అగష్టు 9వ తేదీ సువర్ణాక్షరాలతో వ్రాయబడేటటువంటిది. ఏమి అదృష్టమో భారత దేశానికి ఆగస్టు 9వ తేదీ ఎప్పుడూ కూడా ఆ తేదీన స్వాతంత్ర్య ఉద్యమం 1942 ఆగస్టు 9వ తేదీన మహావిప్లవం జరిగింది. మహావిప్లవానికి సంబంధించిన కార్యక్రమమే యివ్వాళ మనం అంతర్జాతీయంగా జాతీయంగా అభివృద్ధి చెందిన ఒక సోషలిస్టు రాజ్యంతో చేసుకోవడం చాలా చరిత్రాత్మకమైనదని చెప్పడానికి సందేహం ఏమిలేదు. ఈమధ్య బంగ్లాదేశ్ యొక్క సమస్యలనుబట్టి యింకో కారణంవల్ల నైతేనేం పాకిస్థాన్ గాని చైనాగాని వేస్తున్న రంకెలకు యిది సమాధానం అని చెప్పడంలో సందేహంలేదు. ఇది పెట్టుబడిదారి సామ్రాజ్యవాద నిరంకుశ అభివృద్ధి నిరోధక శక్తులకు చెంపదెబ్బ అని చెప్పడంలో సందేహంలేదు.

శ్రీ ఆర్. మహానంద :- అధ్యక్షా, ఈ మోషనును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. దేశంలో ప్రశాంతమైన పరిస్థితులు లేవు. ఒకవంక బంగ్లాదేశ్‌కు సంబంధించిన సమస్యలు ప్రభుత్వం ఏలాంటి విషమ సమస్యలను ఎదొర్కొన వలసి వస్తున్నదో ప్రజలందరు అట్టుడికినట్లున్న పరిస్థితులలో రాజ్యాంగ సవరణద్వారా కొంతబలం, శక్తి సామాన్య ప్రజలలోకూడా వచ్చింది. అలాంటి పరిస్థితులలో ప్రపంచంలో ఉండే యితర దేశాలు న్యాయంమీద, ధర్మంమీద ఆధారపడి ఉన్నప్పటికీ సంపూర్ణమైన సహకారాన్ని యివ్వకుండా ఊగిసలాడే పరిస్థితిలో సోషలిస్టు దేశం మొదటినుంచి మనకు కొన్ని పరిశ్రమలలో తక్కిన విషయాలలో చేదోడు వాదోడుగా ఉంటూ లోగడ పాకిస్థాన్‌తో ఘర్షణ ఏర్పడినప్పుడు మధ్యవర్తిగా వ్యవహరించి రాజీకి తీవ్రమైన కృషిచేసినవారు, ఈనాడు మనదేశాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితులలో పరిస్థితులను సరిగా ఆకళింపు చేసుకుని మొదటిసారిగా బంగ్లాదేశ్ పరిస్థితులలో భారత ప్రభుత్వాన్ని సరియైన సమయంలో ఆదుకోవలసిన అవసరం ఉందని పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం మంటగలిసి పోయినదని చెప్పడమే కాకుండా ముందుకువచ్చి సంధిని చేసుకొనడానికి ప్రయత్నం చేయడం సామాన్యమైన విషయంకాదని మనవి చేస్తున్నాను. ఎందువల్లనంటే మనకంటె అది పెద్దదేశం ఆర్థికంగా అన్నివిధాల శక్తి ఉన్నపట్టికీ వారు యిక్కడకివచ్చి ప్రపంచంలో మిగతావారు వారేమి అనుకుంటారో వీరు ఏమి అనుకుంటారో అని ఊగులాట ఆడుతున్న సమయంలో బోర్డరులో ఉన్నదేశం కార్మిక శక్తి అజేయంగా ఉన్నదేశం ముందుకువచ్చి మహత్తరమైన అవకాశంలో సంధి చేసుకొన్నది అంటే ప్రమానిభావం దేశంలో సామాన్య ప్రజలమీద ఉంది. దానిద్వారా సెంట్రలు గవర్నమెంటుకు సంపూర్ణమైన మద్దతు వస్తుందనే దానిలో ఏమాత్రం సందేహంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :- మన విదేశాంగ చరిత్రలోనే మన దేశము సోవియట్ రష్యాతో సంధి చేసుకొన్న విషయాన్ని మహత్తరమైన ఘటనగా పేర్కొనవచ్చును. సోవియట్ యూనియన్ మన మిత్రదేశమని వేరే చెప్పవలసిన అవసరములేదు. మనకు అవసరమైనప్పుడు మనతోపాటు వుండి, మిత్రరాజ సమితిలోగాని, బయటేగాని మనతోపాటు వుంటూ, మనకు ఆర్థికముగా పారి శ్రామికముగా కావలసిన సహాయాన్ని ఎప్పుడూ అందచేయడానికి సిద్ధముగావున్న

సోవియట్ రష్యాతో మన సంబంధాలు మెరుగుపడటమే కాకుండా మొన్న స్వరణ్ సింగ్‌గారు చెప్పినట్లు చైనాతోకూడ సంధి చేసుకొనే అవకాశము కన్పించుచుండుట చాల శుభావహమైన విషయము. ప్రపంచంలో ఏకాకిగా నిలబడుచున్నాము అని, ఎవ్వరూ మిత్రులులేరు అని అనుకొనే తరుణములో మనకు ప్రక్కనున్నట్టి ఈ సోషలిస్టు దేశాలతో మిత్ర సంబంధాలు ఏర్పడడమనేది చాల సంతోషించవలసిన విషయము. మన భవిష్యత్తుకు ఎవరిని గురించి భయపడవలసిన అవసరములేదు. ఎవ్వరూకూడా మన మీదకు రావడానికి సాహసించలేని విధంగా మనకున్న శక్తియే కాకుండా ప్రక్కన వున్న పెద్దదేశముకూడ బాసటగావున్న విషయము మనకు అంతటి ఉత్సాహాన్ని యిచ్చినది. మనదేశము ఆర్థిక రంగములో తీసుకురావలసిన సంస్కరణలు, ఇక్కడ మన సంఘములో తీసుకురావలసిన మార్పులు విషయములో మనము ఎంతో ముందుకు పోవడానికి ఎంతో అవకాశము కలుగుతోందని చెప్పక తప్పదు. అందువల్ల ఇప్పుడు జరిగిన ఒప్పందానికి నేను సంతోషిస్తూ హృదయపూర్వకముగా ఈ తీర్మానమును బల పరుస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, చరిత్ర అనేది జరిగిపోయినదికాదు. జరగబోయేది. జరిగి పోయినది జరుగుతున్నదానికి వర్తిస్తుంది. ఏ రాజకీయ నాయకుడుగాని, ఏ రాజకీయ పార్టీగాని, ఏ తెలివైన వ్యక్తిగాని ఇంతటితో అయిపోయినది చాలు అని అనుకొన్నట్లయితే రాజకీయ దృక్పథము కలిగిన మనిషి దూరదృష్టి లేకుండా పోతారు. అందుచేత మానవునికి ప్రత్యేకముగా మన భారతదేశములో రాజకీయ దూరదృష్టిపథము అత్యవసరమని మనవిచేస్తున్నాను. ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. మన శాసన సభ ఈ తీర్మానాన్ని బలపరిచేటపుడు దీనినికూడ చేర్చాలని కోరుచున్నాను. అది చదువుతాను.

Mr. Speaker :- It is not in the interest of the House. I have gone through the whole thing. You express what you want.

శ్రీ సి. వి. కె. రావు :- ఎందుకు వద్దు అంటున్నారో నాకు అర్థముకాలేదు. అయినప్పటికి భావాన్ని త్రోసివేయడానికి వీలులేదుకదా. మానవులకు ప్రత్యేకముగా వాంఛితాలు వున్నవి. ఆ వాంఛితాలు అమలు జరుపుకోడానికి అవకాశాలు కోరడము విషయములో వీలులేదని ఘోరమైన హత్యాకాండను యాహ్యాఖాన్ జరుపుతున్నారు. ఈ హత్యాకాండను అక్కడున్న నాయకత్వము ఊహించలేకపోయినది. మనముకూడ వూహించలేకపోయాము. శాంతియుతముగా అభివృద్ధి చెందాలనే దృక్పథముతో ప్రపంచ దేశాలమధ్య సౌమనస్య వాతావరణము ఏర్పడి వుంటుందని ఆశించాము. కొన్ని రాజకీయ మహాశయుల ప్రబోధమువల్ల దేశములో వైషమ్యాలు, రక్తపాతము, అక్రమాలు వ్యాపించకుండా వుండాలని ఆశిస్తున్నాము. దురదృష్టవశాత్తు విప్లవాత్మకమైన మార్పు వస్తేతప్ప దేశములో మానవునికి సౌభాగ్యము లేదనే విషయము బంగ్లాదేశ్ ఋజువు చేస్తున్నది. అటువంటి సమయములో ఒంటరి అయిపోయి వున్నాము. దానిని గుర్తించాలి. దేశములో వున్న రాజకీయ అనుభవము, రాజకీయ పరిపక్వతతో ప్రపంచములోవున్న అనుభవము నుండి గుణపాఠాన్ని నేర్చుకొనలేకపోవడమువల్ల ఒంటరి అయివున్నాము. అటువంటి

సమయములో మిత్రులు ఎవరు అనేది చాల దూరదృష్టితో చూచుకొనవలసి వుంటుంది. ప్రపంచము యుద్ధపు సరిహద్దులలో వుంది. ఒక్క ఇండియాకు, పాకిస్థానుకు మాత్రమే కాదు యుద్ధము. ప్రపంచమంతాకూడ అగ్నిగుండాలలో పడిపోతున్నది అనే దృక్పథాన్ని సోవియట్ రష్యా గుర్తించి బహు సాహసమైన ట్రీటీని చేసుకొన్నందుకు చాల హర్షించాలి. 1930లో మనము చిన్నవయస్సులో వున్నప్పుడు ప్రపంచము యుద్ధ గుండములో మునిగిపోతున్నది. దీనిని సంరక్షించాలని ఎవరి సోషల్ సిస్టిమ్ ఏదైనప్పటికి సంధి చేసుకోవాలని సోవియట్ యూనియన్ కోరినది. హిట్లరిజం ప్రజ్వరిల్లేదికాదు. రెండవ ప్రపంచయుద్ధము ముందు సోవియట్ వాక్కు బ్రిటన్, ఫ్రాన్సు వినివున్నట్లయితే ఇది వుండేదికాదు. అందువల్ల నలుగురితోపాటు మనముకూడ పోగిడామని కాకుండా లోటుకు పోవాలని హెచ్చరిస్తున్నాను. ఇంతటితో అయిపోయినదా? ట్రీటీ అయినది పోగిడాము. కాని మనము చేయవలసిన కార్యక్రమము యింకావుంది. వెళ్ళవలసిన దృక్పథము వుంది. బంగ్లాదేశ్‌ని గుర్తించాలి. అక్కడ సంకుచిత దృక్పథమును అవలంబిస్తే ఈనాడు వచ్చిన ట్రీటీ విలువ నీరు అయిపోతుందని భావిస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :- అధ్యక్షా, ఈ తీర్మానాన్ని హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ఏ నిర్ణయమైతే కేంద్ర ప్రభుత్వము నిన్న తీసుకొన్నదో అది 62 సంవత్సరము ముందే తీసుకొనివుంటే ఈ దేశము అవమానముపాలు అయివుండేది కాదు. తటస్థ విధానమునుంచి దూరమవుతున్నామనే అనుమానము కొంత మననాయకులకు వున్నా the events that have taken place at Delhi have proved that we have permanent interest in the country leaving neither friends nor foes.

శ్రీ కె. మునుస్వామి :- అధ్యక్షా, శాంతి, సహనము, సౌలభ్యము, సమతా కరుణకు మనదేశము పెట్టినది పేరు. వంశపారంపర్యముగా జరుగుతున్నందుకు సంతోషిస్తున్నాను. విశ్వాంతరాళములో విప్లవము చెలరేగి ప్రపంచము భయంకర నినాదములో వున్న రోజులలో నెహ్రూ శాంతి కపోతాన్ని ఎగురవేస్తూ శాంతిని ఈ దేశములో చాటుతూ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈనాడు యుద్ధభేరిలు దేశముచుట్టూ ఆవరించి వున్న రోజులలో, దేశము ఏమి అయిపోతుందన్న ఈ రోజులలో సరియైన సమయాన్ని గుర్తించి ఇందిరాగాంధీ ట్రీటీ చేసుకొనడము ఆనాడు మనపెద్దలు విశ్వశాంతే సుఖం, శుభం అని పాడిన పాటకు నాంది అంటున్నాను. ఇంతటి త్యాగయుక్తముతో చేసిన ట్రీటీవల్ల తండ్రిని మించిన కుమార్తె అనిపించుకొన్నది అని ధన్యవాదాలు అర్పిస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అధ్యక్షా, భారతదేశ చరిత్రలో నిన్నటిరోజు ఒక ప్రధాన ఘట్టమని అనుకొంటున్నాము. ఇంతవరకు ఇతరదేశాలతో సౌహార్ద్ర ఒడంబడికలు చేసుకొనడము జరిగింది. ఇవాళ వచ్చినంత క్లియర్‌గా మ్యూచ్‌వల్ అగ్రిమెంటు ఎప్పుడూరాలేదు. ఈవిధంగా ఈనాటికైనా నిర్ణయము తీసుకొని ముందుకు నడిపి, డిప్లమసీ సక్‌సీడ్ అయినందుకు దేశ నాయకత్వాన్ని, స్వరణసింగ్ గారిని

అభినందించక తప్పదు. మనలను మనము అభినందించుకొనేటట్లు సోవియట్ యూనియన్‌ని అభినందించవలసి వుంటుంది. ఇండియా, సోవియట్ రష్యా, చైనా మూడు దేశాలు ఏకముగా వుంటే ప్రపంచములో సోషలిజమే స్థాపనలోనేకాదు, ఒక ఉన్నత స్థాయికి వెడతామని ఆనాడు లెనిన్ చెప్పారు. అది అమలు జరగలేదని బాధగావుంది. అటువంటి దశ రానందుకు చైనా విషయములో విచారపడవలసిన అవసరము వుంది. పాకిస్తానును బలపరుస్తున్నందుకు చైనాను విమర్శించవలసిన అవసరము వుంది. ఇప్పుడైనా స్వర్ణసింగ్‌గారు చైనాతో ఒడంబడిక చేసుకొనే పరిస్థితి తీసుకురావాలి. ఇంపీరియలిస్టు ఫోర్సెస్ ఆసియాను యుద్ధభూమిగా చేయాలన్న కుట్రను భగ్నము చేయకపోతే చైనా ఏ ఉన్నత ఆశయాలకు నిలబడి వున్నదో అదిపోతుంది. నెహ్రూగారు చెప్పిన పంచశీల సూత్రాలు దీనిలో ప్రాతిపదికగా కొన్ని వున్నవి. మా శత్రువుకు సహాయము చేయడానికివస్తే వారిని వ్యతిరేకించేటట్లు, మీ శత్రువు మీ మీదకు వస్తే వ్యతిరేకించేటట్లు, మా మిత్రుడు మీ మీదకు వస్తే వారిని అరికట్టేటట్లు చేయాలనే ఖచ్చితమైన నిర్ణయము యింతవరకు రాలేదు. మనము బలపరచటమే కాకుండా ప్రజలనుకూడ తయారు చేయవలసిన అవసరము వుంది. సోషలిస్టు దేశముతో అగ్రిమెంటుకు రావడము చాల సంతోషించవలసిన విషయము. ఇదివరకు అమెరికా, ఇంగ్లండులతో సగము అగ్రిమెంట్సుకు వచ్చాము. మధ్యలో ఎలా గంగలో మునిగామో తెలియదు. మనము, సోవియట్ యూనియన్ భాయి, భాయి అని ఉపన్యాసాలు చేయడమే కాకుండా మీదకు వచ్చేవారిని ఇద్దరము కలిసి కొడదాము అనే నిర్ణయానికి రావడము జరిగింది. ఈ ఒడంబడిక 20 సం.లు వుంటుంది. అవసరమైతే ప్రతి 5 సం.లకు రెన్యూ చేసుకొందామని అనుకొన్నారు. అందువల్ల, భారతదేశములో వున్నటువంటి యీ నాయకత్వము ముందుకువెళ్ళి ఆసియా ఖండములో యుద్ధము రాకుండావుంచే పరిస్థితులలో నాయకత్వము వహించాలని, ఏషియన్స్ ఏషియన్స్ మధ్యన కొట్లాటలు పెట్టాలనే ఇంగ్లాండు అమెరికావాళ్ళ నాటకాన్ని భగ్నము చేయాలని కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چارمینار) مسٹر اسپیکر سر - جو ریزولیوشن هاوز میں پیش کیا گیا ہے میں اسکی بھرپور تائید کرتا ہوں - ملک کی سالمیت اور بقا کے لئے جو بھی باوقار معاہدہ کیا جائے میں اور تمام مسلمان اسکی تائید کرتے ہیں - یہہ سمجھنا کہ مسلمان علحدہ ہیں غلط ہے - جہاں تک ملک کی سالمیت کا مسئلہ ہے اسمیں دو رائیں نہیں ہوسکتیں -

శ్రీ యం. వెంకటనారాయణ :- శ్రీ ఓవైసీగారు బంగ్లాదేశ్ గురించి వారి అభిప్రాయము చెబితే బాగుంటుంది....

మిస్టరు స్పీకరు :- ఆ విషయము 18వ తేదీనాడు వుంది.

شری [illegible] — بنگلہ دیش کے بارے میں اپنی رائے
کیا ہے میں [illegible]

శ్రీమతి జె. ఈశ్వరిబాయి :- ఈ రెజల్యూషన్‌పైన మాట్లాడాలిగాని బంగ్లాదేశ్ గురించి ఎందుకు ?

మిస్టరు స్పీకరు :- బంగ్లాదేశ్ గురించి 18నాడు వుంది, ఓవైసీగారి అభిప్రాయము చెబితే ఎఫెక్టివ్‌గా వుంటుందని వారు చెబుతున్నారు, వేరే ఏమీగాదు, అవి ముస్లిం కంట్రీస్, గాబట్టి వారి అభిప్రాయము ఏమిటోనని వారు అడుగుతున్నారు, అంతేగాని వేరే ఏమిలేదు.

శ్రీ టి. వి. రాఘవులు :- అధ్యక్షా, సభవారి ఎదుటవున్న తీర్మానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో నేను మనవిచేసేదేమంటే ఆగస్టు 9 మనదేశచరిత్రలో ప్రఖ్యాతి చెందినరోజు. ఆరోజున యిటువంటి చక్కని ఒడంబడిక జరుగడము అనేది మనదేశానికే గాకుండా ఆసియా దేశానికి ప్రపంచ శాంతికి మంచిదని భావిస్తున్నాను. పండిత నెహ్రూగారు కలలుకన్న తటస్థ విధానములో మరొక అడుగు ముందుకు వెళ్ళాము, ఇప్పటివరకు తటస్థ విధానము ప్యాసివ్ కన్‌సెప్ట్ అనుకున్నాము. యీనాడు ఆ విధానము కేవలము ప్యాసివ్ కాన్‌సెప్టెగా కాక డైనమిక్ కాన్‌సెప్ట్ అని పాజిటివ్ కాన్‌సెప్ట్ అని యీ రెండుదేశాల మధ్యన కుదిరిన ఒడంబడికవల్ల రుజువు అయింది. శాంతిభద్రతలు కాపాడడానికి, మరింత పటిష్టంగా కృషి చేయడానికి ప్రపంచ శాంతిని కాపాడడానికి యిది పనికివస్తుంది. అంతేగాకుండా రెండు సోషలిస్టుదేశాలు యిటువంటి ఒడంబడిక చేసుకోవడమంటే, యిది యిందిరాగాంధీగారి విదేశాంగ విధానానికి చాలా గొప్ప మకుటాయమానంగా వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వై. సుబ్రమణ్యం (గుడివాడ) :- అధ్యక్షా, యీతీర్మానాన్ని నేనుబలపరుస్తున్నాను. ఇది మనకుకూడా హెచ్చరిక. ఇప్పుడు మళ్ళీ స్వతంత్ర భారతదేశముయొక్క శక్తిని లోకానికి తెలియజేయవలసినటువంటి సమయము ఆసన్నమైంది. ఆమె యీసమయములో చాలా శక్తితో హర్షించదగినటువంటి రష్యా భారతదేశముల సంబంధ బాంధవ్యాలను పెంచడానికి చేసినటువంటి కృషి చాలా సంతోషించవలసిన విషయమేగాకుండా అందరికి అదొక కనువిప్పు. మనమందరము విభేదాలను విస్మరించి క్విట్ ఇండియా వుద్యమము కొరకు తీర్మానము చేసినరోజు తిరిగి అదేరోజున యీ ఒడంబడిక చేసుకోవడము చాలా పుత్తమోత్తమమైన పని. ధర్మనీతిని పటిష్టముచేసి, విభేదాలను విస్మరించి యీ క్లిష్ట సమయములో ప్రపంచ శాంతిరక్షణకు పనిచేయడానికి యీ ఒడంబడిక ఉపయోగ పడుతుంది, రష్యా మనకు కావలసిన దోహదమిచ్చి ఆపత్సమయములో సహకరిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ, యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :- రష్యా ఇండియా స్నేహ

పూర్వక సంబంధానికి నా సంతోషాన్ని తెలియపరుస్తున్నాను. రాజ్యాంగ విధానానికి సిద్ధాంతాలకు లోపము రానటువంటి విధంగా యీ ఏకీభావము కలిగి యీ రాజీ కుదిరినందుకు, యిది ప్రపంచములోని శాంతికాముక రాజ్యాలన్నిటికి మార్గదర్శకమైనది. ఈ ఉభయ రాజ్యాల ప్రయోజనము గురించి యీ రాజీ అనుకున్నప్పుడు ఒక విషయము మనవిచేస్తాను. భారతదేశము రానున్న ప్రమాదాన్ని తట్టుకోడానికి యీ రాజీ అనేదానికి ఎంతమాత్రము నా అభిప్రాయముగాదు. ఇండియా తనకాళ్ళపైన తాను నిలబడి రక్షించుకోగల బలవత్తరమైన శక్తి కలిగినటువంటి దేశము. కాని ఏదేశముతో అయినా సరే స్నేహపూర్వకమైన భావము సమైక్యతా భావము కలిగి వుండాలనుకున్నప్పుడు, ఏదేశమైన యిటువంటి రాజీకి ప్రయారిటీ యివ్వడానికి తాపత్రయపడుతుంది. ఇలాంటి రాజీలు ఏదేశాలు చేసుకున్నా క్షేమకరమే. శాంతి సంబంధ బాంధవ్యాలు కావాలని కోరే ప్రపంచదేశాలు యిటువంటి రాజీలకు ప్రాధాన్యము యిస్తాయి. ఇండియా స్వయం పోషకత్వముగల దేశమని, తనకుతాను రక్షించుకునే శక్తి వుందని భావిస్తూ రాజీ అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తున్నదని వుభయ దేశాలకు క్షేమకరమని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :- ఆగస్టు 9 చాలా చరిత్రాత్మకమైన సుదినము. ప్రధానముగా సోషలిస్టు సమాజ స్థాపన ధ్యేయంగా భావించినటువంటి భారత ప్రభుత్వము యీ ఒడంబడిక చేసుకోవడమనేది భారతదేశ చరిత్రలో ఒక నూతనమలుపు అని గుర్తించాలి. ఈ ఇండో-రూస్ ఒడంబడిక అనేది దేశములో సోషలిస్టు సమాజ స్థాపనకు వుపయోగపడడమేగాకుండా ప్రపంచ శాంతిని నెలకొల్పుటకు, యుద్ధము వాతావరణము నుండి - ఏషియన్స్ ఏషియన్స్ చంపుకోవడము అనేదానినుండి-తప్పించడానికి యిది వుపయోగముగా వుంటుంది. అంతేగాకుండా పండిత్ నెహ్రూగారు అనుసరించిన తటస్థ విధానము దిగ్విజయంగావుంది, ఆ విధానానికి బలవత్తరమైన సహకారముందని ప్రపంచములో అందరు గుర్తిస్తున్నారు. ఈ ఒడంబడిక యీ అలీన విధానాన్ని పూర్తిగా బలపరిచేదిగా వుంది. ఈ ఒడంబడిక ప్రపంచములో శాంతి పరిస్థితులను పునరుద్ధరించడానికి వుపయోగపడుతుంది. దీనిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ టి. సి. మారెప్ప (కళ్యాణదుర్గ) :- అధ్యక్షా, యీనాడు భారతదేశ చరిత్రలో ఒక నూతనమైన ఘట్టము ఏర్పడిందని చెప్పవచ్చు. పండిట్ నెహ్రూగారు పంచశీలను ప్రవేశపెట్టి ఆసియాదేశాలు పటిష్టముగా స్వేచ్ఛగా భద్రంగా సరైనటువంటి రాజ్యాలుగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేయగా యీనాడు మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రపంచము మొత్తానికి ఆశ్చర్యకరమైన పద్ధతిలో తన రాజకీయ చతురతను వుపయోగించి రష్యా భారతదేశాలను ఒకచోటకు తెచ్చారు. సోషలిస్టు వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి యిది ఎంతో తోడ్పడుతుంది. సోషలిజం ప్రజాస్వామ్యం మనుగడకు అనుకూలమైన వాతావరణము వుండాలంటే ఒకదేశములో సెక్యూరిటీ కలిగినటువంటి ప్రభుత్వము వుండాలి, ప్రభుత్వము పటిష్టముగా లేకపోతే ప్రజాస్వామ్యము పటిష్టముగా లేకపోతే ఆ దేశాల మనుగడకే ముప్పు వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు సోషలిజంవైపు మనదేశాన్ని తీసుకుపోవడానికి ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచినటువంటి రష్యాతో చేతులు కలిపినందుకు మనదేశానికి సౌభాగ్యము కలుగ

జేయడానికి యీ ఒడంబడిక చేసుకున్నందుకు ప్రధానమంత్రిని అభినందిస్తూ యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీమతి టి. యన్. అనసూయమ్మ (తంబళ్ళపల్లి) :- అధ్యక్షా, 'Politician thinks of the next election, but the statesman thinks of the next generation' అంటారు. ఆ విధంగా ప్రధానమంత్రిగారు దూరదృష్టితో తరువాత జనరేషనుకు యీ పాక్టు చేశారు. అందుకని ప్రధానమంత్రిగారికి యీ రిజల్యూషను బలపరుస్తూ కంగ్రాట్యులేషన్సు చెప్పాలి. ఆగస్టు 9వ తేది భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించవలసిన దినము. గాంధీగారు క్విట్ ఇండియా మూవ్‌మెంటు పెట్టి ఆగస్టు 9వ తేదిన మనలో ఉడుకురక్తము ప్రవహింపజేశారు. అదేవిధంగా యీ ఆగస్టు 9వ తేది మనదేశచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించవలసిన రోజు. రష్యా కాశ్మీరు విషయంలో మనలను సపోర్టుచేసింది. ఇప్పుడు మనతో సఖ్యత సంతోషించవలసిన విషయం. న్యూట్రలిజం అంటె When wrongs are happening around you, we cannot be reutral. అన్నారు పండిట్ జీ. మన ప్రక్కన భయంకర పరిణామములు జరుగుతున్నప్పుడు మనం న్యూట్రలుగా ఉండలేమని ప్రధానమంత్రి శ్రీమతి గాంధీగారు యీ పాక్టువలన నిరూపించారు. యీ రిజల్యూషనును బలపరుస్తూ ఆమెకు అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అధ్యక్షా, I am very glad that all the Le ders of all Parties and all other Friends have supported this Resolution whole-heartedly. నేను మొదటనే తమకు మనవిచేసినట్లుగా ఇది చరిత్రాత్మకమయిన ఫార్ రీచింగ్ ఎఫెక్ట్స్ ఉండే సంఘటన. ఇది It is a treaty of peace, frindship and Co-operation; it is a treaty of non-aggression; this treaty is not aimed against a third country. But I am sure that this treaty will act as a deterrent if some other country has some aggressive designs on our integrity or sovereignity. మనదేశం ప్రపంచ శాంతిలో ఒక కచ్చితమయిన నమ్మకమున్న దేశం. ఇదికూడ ఆ శాంతియుతమయిన పద్ధతులకు అనుగుణంగా ఉంది. Non-alignment is not neutralism; non-alignment is a dynamic concept as Pandi Nehru said. ఈ ప్రస్తుత ప్రపంచంలో చూస్తె వరల్డ్ పోలిసెన్‌వారి దృక్పథంలో అనుకోని విధంగా మార్పులు వస్తున్నవి. యీ మార్పుల విషయంలో మనం మొదటినుంచి నమ్మి పీస్, నాన్ అలైన్‌మెంట్ ఉన్నవా ఇవి ఇమడకుండా ఉండే సందర్భాలు ఎక్కువగా ఏమీలేవు. నిజంగా రెండుదేశాలకు ఇదివరకే అండర్‌స్టాండింగ్ అండ్ కో-ఆపరేషన్ ఉంది. నేను నిన్న టెలిగ్రాములో మనవిచేసినట్లుగా It is a further step in strengthening our friendship and co-operation. ముఖ్యంగా ఈ ఒడంబడిక కేవలం తాత్కాలిక పరిస్థితులవలన మనం ఆలోచించకుండా దాని ఎఫెక్ట్ ప్రపంచశాంతిని ముఖ్యంగా రీజియన్ శాంతికి దోహదం చేస్తున్నామని నా అభిప్రాయం. ఈ సందర్భంలో ఫారిన్ మినిస్టరుగారు ప్రధానమంత్రిగారు ఇది ఒక డెలికేట్ డిస్కషనుగా నడిపి మనదేశ చరిత్రలో అతిప్రాముఖ్యమయిన రోజు అయిన ఆగస్టు 9వ తేదీన జరగడం చాల సంతోషించవలసిన విషయం. I would request you, Sir, to convey the unanimous resolution of this House to the Prime Minister and to the Foreign Minister.

Mr. Speaker :- I am now putting the motion to vote. The question is:

"That this House expresses its happiness and wholeheartedly welcomes the historic Indo-Soviet Treaty signed yesterday by the Government of U. S. S. R. and the Government of India."

The Motion was adopted amidst renewed cheers.

Mr. Speaker :- There are four matters under Rule 73. For want of time I am postponing them to some other day when it is convenient. I will give notice to the Members when they will be taken up.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

(1) Amendments to Rules relating to Registry of Transfer of ownership of Properties under the Hyaderabad Municipal Corporation Act.

Sri N. Chenchurama Naidu :- Sir, I beg to relay on the Table a copy of the amendment to the Rules relating to the Registry of Transfer of Ownership of Properties in the Assessment Book of M. C. H. framed under sub-section (1) of section 5'5 of the H. M. C. Act as required under sub-section (3) of section 585 of the said Act.

Mr. Speaker :- Paper laid on the Table.

(2) Amendments to Scavengers Service Rules issued under the Hyderabad Municipal Corporation Act.

Sri N. Chenchurama Naidu :- Sir, I beg to relay on the Table a copy of the amendment to the Rules relating to the M. C. H. Scavangers Service Rules issued under sub-section (1) of section 585 of the H M. C. Act, 1955 (Hyderabad Act, II of 1956) as required under sub-section (3) of section 585 of the said Act.

Mr. Speaker :- Paper laid on the Table.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) for 1971-72.

Voting of Demands for Grants.

Demand No. XXIII - Cooperation — Rs. 2,24,28,000/—

Sri R. Narapa Reddi :- Sir, On the recommendation of the Governor, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 2,24,28,000 under Demand No. XXIII - Co-operation."

Mr. Speaker :- Motion moved.

Sri R. Satyanarayana Raju :- Sir, I move.

To reduce the allotment of Rs. 2,24,28,000 Co-operation by Rs. 100/—?

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకాలో రెండు గ్రామాలలో రెండు కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ ఫార్మింగ్ సొసైటీలలో భూస్వాములు ప్రవేశించి పేదల పేరులో వాగు సొసైటీలుగా రిజిష్టరు కాబడి స్థానిక ఫారెస్ట్ బంజరును కొనప్రయత్నిస్తున్నారని వెంటనే చర్య తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు ఎన్నిపర్యాయములు విజ్ఞప్తులు చేసినప్పటికి చర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 2,24,28,000 for Co-operation by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా ఏనుగువానిలంక గ్రామంలోని All cast Field Labour Co-operative Societyలో పేదలను సభ్యులుగా చేర్చుకొనె అవకాశం లేకపోవటం - ఇందులో ఆస్తిగలవారు ఎక్కువగా వున్నవారిని తొలగించి పేదలను చేర్చుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,24,28,000 for Co-operation by Rs. 100/—

సహకార సంఘాలలో పేదరైతులకు. వ్యవసాయ కార్మికులకు వ్యక్తిగత హామీలపైన రుణాలు యివ్వలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,24,28,000 for Co-operation by Rs. 100/—

రాష్ట్రంలో సహకార రంగంలో పెరిగిపోవుచున్న భూస్వాముల, పెత్తందార్ల గుత్తాధిపత్యాన్ని తొలగించలేని ప్రభుత్వ అసమర్థతకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,24,23,000 for Co-operation by Rs. 100/-

పశ్చిమగోదావరి, నర్సాపురం తాలూకా ఏనుగువానిలంక గ్రామంలోని All Cast Field Labour Co-operative Society లో స్థానిక పేదలను సభ్యులుగా చేర్చుకొనలేదు. ఆస్తిపరులు సభ్యులుగా వున్నారు. ఆస్తివున్న వారిని రద్దుపరచి స్థానిక పేదలను సభ్యులుగా చేర్చుకొనని స్థానిక అధికార్ల వైఖరికి నిరసిస్తూ.

Sri G. Rajaram: Sir, I move:

To reduce the allotment ofRs. 2,24,28.000 for Co-operation by Rs. 100/—

To criticise the Government for its failure for not providing adequate funds to the weaker sections of the ryots.

To reduce the allotment of Rs. 2,24,28,000 for Co-operation by Rs. 100/-

To discuss the indiscriminatory policy adopted by the Co-operative institutions in disbursing loans.

Mr. Speaker :- Cut motions moved.

(Pause)

Mr. Speaker :- Today also for want of time I will not be able to give opportunity to all Members who would like to speak. I request the Members to co-operate with me to complete this Demand before 1-30 p. m. today.

Sri K Brahmananda Reddi :- Is there any half-hour discussion oday, Sir ?

Mr Speaker :- The house has already agreed. There is no voting; the Members will speak and the Minister will reply.

శ్రీ కోన ప్రభాకరరావు :- అధ్యక్షా, కోఆపరేషన్ డిమాండు క్రింద రు. 2,24,28.000లు అడుగుతున్నారు. రు. 1,00,00,000లు షేర్ కేపిటల్ ఎడ్వాన్సు క్రింద ఏర్పాటయిందని చెప్పబడిఉంది. The scheme has been included. The provision of Rs. 100 lakhs has been in the budget for contributing to the share capital of the credit co-operatives. అదిపోతే ఒక రు. 1,00,00,000లు ఎల్లర జనరల్‌గా ఉంది. ఈ రు. 1,00,00,000 లలో కూడా లైసెన్సు షేరు ఏమో, సర్వీసెస్ జీతాలక్రింద సరిపోతుంది. అందుచేత ఈ పద్దుక్రింద జనరల్‌గా మనం మాట్లాడవలసింది అట్టేలేదు. ఏమి మాట్లాడినా జనరల్ లైన్సులో చెప్పవలసిన విషయాలేతప్ప పద్దును గురించి చెప్పవలసిన విషయాలు చాలా తక్కువగా ఉన్నాయి. నేను మొదటనే బడ్జెట్‌ను గురించి చెప్పాను. అదే విషయం దీనికికూడా చెబుతున్నాను. విషయం ఏమిలేకపోయినా వారు 22 పేజీలు ఇచ్చారు. వారిపద్దుక్రింద వారి ప్రసంగం What is laking in content is made up in volume. మనకు ఇండిపెండెన్సు వచ్చిన దగ్గరనుంచి కూడా పండిట్ నెహ్రూగారి ఆధ్వర్యంలో మనదేశాన్ని నడుపుకొంటూ పోతున్నప్పుడు గ్రామీణ ప్రాంతాలలో రామరాజ్యం ఏర్పాటు చేయాలని, మన పరిపాలన అంతా రామరాజ్యంగా తయారు చేయాలని అనుకొన్నప్పుడు రెండు ముఖ్యమైన స్థంభాలను ఏర్పాటు చేసుకొన్నారు. 1. విలేజి పంచాయత్సు, 2. కోఆపరేటివ్ సొసైటీసు. మన దైనందిక జీవనలో కావలసిన అన్నివిషయాలు, వ్యవహారాలు కూడా కోఆపరేషను ద్వారా సాధించబడాలి అనే సూత్రాన్ని అంగీకరించి అన్నిరంగాలలో, అన్ని వ్యవస్థలలో కూడా కోఆపరేటీవు పద్ధతిని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ఈ పుస్తకంలో చెప్పబడిన అనేకరకాల కోఆపరేటీవు సొసైటీలు ఏర్పాటు చేయడం, ఫంక్షన్ చేయడం జరుగుతున్నది. ఏ విషయం మనం ఆలోచించుకొన్నప్పటికీ చెప్పే విషయంలో, ఆలోచించే విషయంలో ఏలోపం జరగదు. అన్నీ బాగానే ఉంటాయి, కాని అవి ఆచరణలోకి వచ్చేటప్పటికి చాలాబాధలు జరుగుతున్నాయి. ఇప్పుడు కోఆపరేషను అనేది ఒకప్పుడు కోఆపరేషను అంటేనే ఇదేదో కమ్యూనిస్టు విధానమని, కమ్యూనిస్టు వ్యవస్థ అని అనుకొనే రోజులు ఉండేవి. అది సరైనవాదన కాదని మనం అంతా అంగీకరించక తప్పదు. అందుచేత కేపిటలిస్టు దేశాలలోకూడా చాలా కోఆపరేటివ్ సెక్టార్‌ని సున్నితమైనటువంటి స్థాయికి, చాలా ఆధునికమైన స్థాయికి తీసుకొని పోబడ్డాయి. ఇప్పుడు జపాను తీసుకుంటే ఆ దేశంలో, గ్రామంలో జరిగే ప్రతిపనికూడా కోఆపరేటివ్

సంస్థలద్వారా జరుగుతున్నాయి. పండించే పంటకాని, వ్యవసాయకులకు కావలసిన విషయాలను అందించే పనులుకాని, పండిన పంటలను మళ్ళీ మార్కెట్టులోకి చేర్చే పనులు కాని, మరి పండిన పంటలను ప్రోసెసుచేసి మార్కెట్టుకు అందించే విషయంలోకాని మొత్తం సంస్థల ద్వారానే జరుగుతున్నాయి. ఇదివరకు ఒకసారి నేను మనవిచేశాను. మల్టీపర్పస్ కోఆపరేటీవ్ సొసైటీసు అనిఉండి మనకు. న్యాయానికి ఈమధ్య రెండు, మూడు సంవత్సరాల క్రితం దానికి సర్వీసు కోఆపరేటివ్ అనికూడా నామకరణం మార్చాము. గ్రామంలో ఉన్నటువంటి అన్ని వ్యవహారాలుకూడా ఆ సంస్థద్వారా నడపడానికి సావకాశం కల్పించే పద్ధతిగా మనం మార్చాము. నిజంగా ఈదేశాన్ని, గ్రామస్థులను, గ్రామస్థులయొక్క జీవనాన్ని, ప్రగతి సాధించాలంటే కోఆపరేటీవ్సు ఎంతో ఉపయోగకారులు అని చెప్పడానికి ఏమాత్రం సందేహంలేదు. మనం ఇచ్చే అప్పులుకాని, మనం ఇచ్చే ఎరువులుకాని, మనంఇచ్చే వ్యవసాయిక సామాగ్రులుకాని కోఆరేటీవ్సు ద్వారా అందెంచడానికి సావకాశాలు ఉన్నాయి. అలాగే వారు పండించిన పంటను మార్కెట్‌కు కూడా కోఆపరేటీవ్ సంస్థలద్వారా చేర్చడానికి సావకాశాలు ఉన్నాయి. కాని అన్నిబాగానే ఉన్నాయి. కోఆపరేటీవ్ ఫీల్డు ఇంత అధ్వాన్నపు పరిస్థితికి రావడానికి కారణాలు ఏమిటి ? మంత్రిగారు చక్కగా ఆలోచించినట్లయితే ఒక విషయం చెప్పాలి. ఇది కేవలం మంత్రిగారిని పొగుడుతున్నానని అనుకోవద్దు. వారుకనుక ఈ పరిపాలనా యంత్రాంగంలోనికి, కోఆపరేటీవ్ వ్యవస్థలను పరిపాలించే విధానంలోనికి వారికిఉన్న పెర్సనల్ పాలిటిక్సు ప్రవేశించకుండా చూసుకోగలిగినట్లయితే బాగుంటుంది. నిజంగా వారికి ఈ కోఆపరేటీవు సెక్టారులో విపరీతమైన అనుభవం వుంది. ఎంతో సక్రమమైన మార్గంలో ఈ సెక్టారును నడపడానికి కావలసిన తాహతు, అనుభవం, శక్తి, సామర్థ్యం అన్నిఉన్నాయి. అయితే వారికి ఒకటే నా మనవి. అందులో పెర్సనల్ పాలిటిక్సు రానివ్వవద్దు, పార్టీపాలిటిక్సు రానివ్వవద్దు. నిజంగా విలేజి పంచాయత్సు కాని కోఆపరేటివ్ సెక్టార్‌గాని నడచినట్లయితే వీటియొక్క ధ్యేయం, వీటియొక్క అవసరం, ప్రజలలో వీటి మంచిని గురించి ఈపాటికే ఎంతో ప్రగతి సాధించగలిగేవాళ్ళం. సొసైటీలలో మెంబర్‌షిప్ 33 లక్షలనాకా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. 5 కోట్ల జనాభాలో 33 లక్షల మెంబర్‌షిప్ చేర్చడం అనేది ఒక టార్గెట్ కాదు. ఒక గ్రామంలో ఒకి సొసైటీపెడితే ఆ గ్రామంలో వ్యవసాయానికి సంబంధించిన మనుష్యులందరూ కూడా అందులో సభ్యులు కావలసిన అవసరం ఎంతైనాకలదు. ఎందువల్లనంటే మనం ఇచ్చేది ఇవ్వకలిగింది ఏమైనాఉంటే ఈ పరపతి సొసైటీ సంఘాలద్వారాగాని మనకు ఇవ్వడానికి వీలులేదు. సభ్యుడుగా చేరాలంటే ఎవరిచేతనైతే ఈ సొసైటీఉన్నదో వారికి, వారిపార్టీకి సంబంధించిన మనిషి అయితేగాని అతను మెంబరుగా చేరడానికి అవకాశం లేకుండావుంది. ఒకవేళ చేర్చుకోకపోతే డిప్యూటీ రిజిస్ట్రారుకు అప్లికేషను పెట్టికోవచ్చు. అయన మీరు చేరడానికి అవకాశాలు కల్పించవచ్చు అనేటటువంటి రూలు ఉన్నది. అది నాకూతెలుసు. కాని అది అమలుజరగడంలేదు. ఎందువల్లనంటె ప్రభుత్వం ఈ డిప్యూటీ రిజిస్ట్రారుయొక్క విచిదిన చర్యలనుకూడా కంట్రోల్ చేస్తున్న కారణం

చేత ఏదోమనం అప్లికేషను పెట్టడం జరుగుతుందేగాని అది విచారించే పరిస్థితులలోనికి రావడంలేదు. 1956 సంవత్సరంలో బాపట్లలో అప్పుడు ఉన్నటువంటి కోఆపరేషన్ మంత్రిగారి సమక్షంలో ఒక సెమినార్ జరిగింది. అప్పటినుంచి నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఏ గ్రామంలో అయినాసరే ఒకటే సొసైటిలో ఉండాలి అనేసూత్రాన్ని మార్చండి. ఒకటి అయినా పరవాలేదు, రెండు అయినా పరవాలేదు. ఒకగ్రామంలో ఒకటే సొసైటి ఉండాలి అనేసూత్రం యున్నది. రెండు మూడు పెట్టుకొన్నా నష్టంలేదని చెపుతున్నాను. ఒకసభ్యుడు రెండు సొసైటీలలో ఉండకూడదని ఆంక్షపెట్టినట్లయితే, ప్రతిగ్రామంలో రెండు మూడు ఉంటూనే ఉన్నాయి. ప్రతి పార్టీవాడు ఆ సొసైటీలో రావటానికి సావకాశం యున్నది. కోఆపరేషన్ అనే స్పిరిట్‌కు అడ్డం అంటున్నారు. నిజమేకావచ్చు. కాని ప్రాక్టికల్‌గాలేదు. కనుక అమార్పు తీసివేసినట్లయితే అందరు కూడ కో అపరేటివ్ సొసైటీలోచేరి దానిలోవచ్చే లాభాలను పొందటానికి సావకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఒకటి రెండు యిన్‌స్టెన్‌సెస్ చెపుతాను. అవి కేవలం సంకుచిత దృక్పథంతో చెపుతున్నాను అనుకోవద్దు. మంత్రిగారి గైడెన్స్‌కు మాత్రం చెపుతున్నానని మనవిచేస్తున్నాను. గుంటూరుజిల్లాలో కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంక్ యున్నది. ఈమధ్యనే వైజాగ్ సెంట్రల్‌బ్యాంక్ గురించి చాలాగొడవ విన్నాము. గుంటూరు జిల్లా సెంట్రల్‌బ్యాంక్‌లో వైస్‌ప్రెసిడెంట్ గారికి సంగంజాగర్లమూడిలో ఎమ్. పి. సి. ఎస్ ఉన్నది. 5సంవత్సరాల నుంచి 74 వేల రూపాయలు బకాయిఉన్నది, సెంట్రల్‌బ్యాంక్‌కు వైస్‌ప్రెసిడెంట్‌గా ఉండడం కారణంచేత ఆ డబ్బు వసూలుచేయలేదు. అయితే ఓవర్‌డ్యూ అవుతున్నటువంటి డిపాజిట్స్ సొసైటీలో ఉన్నటువంటి సభ్యుడికి వైస్‌ప్రెసిడెంట్‌గా ఎట్లాయిచ్చారు అని అడగవచ్చు. దొంకదారిని వచ్చారు. ఇంకో సొసైటీద్వారా వచ్చారు. కాని వారికి ఈ ఎమ్. పి. సి. సంబంధాలు పోలేదు. వైస్‌ప్రెసిడెంట్‌గా ఉండే కారణం జేత డబ్బు వసూలు చేయకుండా ఊరుకున్నారు. దానిని గురించి చర్యతీసుకోవాలా అక్కరలేదా ? లోగడ ఒకసారి మనవిచేశాను. బాపట్ల తాలూకాలో వెంకటపాలెం అనే గ్రామం ఉన్నది. లక్ష చిల్లర బకాయిఉన్నది. ఆ డబ్బు ఆ ప్రెసిడెంట్‌గారు వసూలు చేయించాడు, తిన్నాడు. పుస్తకాలలోచూస్తే కాష్ బాలెన్స్‌క్రింద అవుపడుతున్నది. న్యాయంగా ఎప్పుడో తీసుకువెళ్ళి జైలులో పెట్టవలసింది. కాని రూలింగ్ పార్టీకి సంబంధించిన మనిషి అవడంవల్ల సంబంధం ఉన్నా, అట్లా అవుతూఉంటే వారిమీద చర్య తీసుకోవడానికి జంకుతారు. చర్య తీసుకోకపోవడమే కాకుండా ఈ మధ్యనే సమితి ప్రెసిడెంట్‌గాకూడ ప్రమోషన్ యిచ్చారు. ఆమాట నేను క్రిందటిసారి చెప్పినప్పుడు మంత్రిగారు ప్రజలు ఎన్నుకొన్నారు అన్నారు. ప్రజలు ఎన్నుకొన్నారో, మీరు ఎన్నుకొనేటట్లు చేశారో మీకుతెలుసు. నాకుతెలుసు. ఉదాహరణ చెపుతున్నాను. ప్రతిజిల్లాలో ప్రతిచోట 100కి 90 వంతులు, అన్ని సొసైటీలు చాల బాడ్‌స్టేట్‌లో ఉన్నాయని అంటే మీరు తప్పకుండా నాతో అంగీకరిస్తారని అనుకుంటున్నాను. ఎందుకు ఉన్నాయని అంటే దానికి కారణాలు లేకపోలేదు. ఈ సొసైటీకి ఎన్నుకోబడినటువంటి ప్రెసిడెంట్స్ ఎక్కువగా యిల్లిటరేట్ ఉంటారు. వారికి అకౌంట్స్ వ్రాసే పద్ధతులు తెలియవు.

వీరిని పాలటిక్స్‌లో ఉపయోగించుకుంటూ ఉంటాము. ఇలా అనేక కారణాలచేత ప్రతి సొసైటి తప్పుడు పంథాలో నడవడం సంభవిస్తూ ఉన్నది. యువకుడు ఈ డిపార్ట్‌మెంట్ తీసుకొన్నారు, సరైన ప్రాతిపదిక వేయడానికి ప్రయత్నిస్తారని. అన్ని సొసైటీస్ సరైన పంథాలో నడవడానికి ప్రయత్నిస్తారని యిలా నడవడానికి ముందు ప్రభుత్వపరంగా అడ్మినిస్ట్రేషన్‌లో జోక్యం చేసుకోకుండా న్యాయం కలుగజేయడానికి. అక్కడ వున్నటువంటి ఆఫీసర్స్‌మీద ఒత్తిడి చేయకుండా ఉన్నట్లయితే తప్పులు రెక్టిఫై చేయడానికి సావకాశం ఉన్నదని మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన అధ్యక్షుల వారిని అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. లింగారెడ్డి (మాచర్ల) :- అధ్యక్షా, సహకారశాఖ డిమాండ్‌ను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా సభదృష్టికి తెలియపరచదలుచుకొన్నాను. వాస్తవంగా మన గ్రామాలు బాగుపడాలంటే సహకార సంఘాలవల్లనే బాగుపడాలి. ఈ డిమాండ్‌లో పొందుపరచిన విషయాలుచూస్తే చాల సమృద్ధవంతంగా ఉన్నా అవి అమలు జరిగినట్లయితే మన గ్రామాలు రామరాజ్యంగా ఉండడంలో ఎలాంటి సంశయంలేదు. ఈ సహకార సంఘాలు ఏవిధంగా నడుస్తున్నాయి, అవి ఏవిధంగా అమలు జరుగుతున్నాయి అనేది లోతుగా ఆలోచించినట్లయితే, ఈ డిమాండ్‌లో పొందుపరచిన విషయాలకు వాటికి చాల వ్యతిరేకంగా అగుపడుతున్నది. నాకు తెలిసినంతవరకు ఏ సొసైటికూడ సక్రమంగా జరగడంలేదని చెపుతున్నాను. గ్రామాలలో ఎవరికైతే సహకారం జరగవలెనో అటువంటి చిన్నరైతులకు, సామాన్యులకు ఎలాంటి సహకారం జరగడంలేదు. దీనికి ఉదాహరణ చెపుతాను. ఈ డిమాండ్‌లో మన రాష్ట్రం మొత్తంమీద నాలుగు లేబర్ కంట్రాక్ట్ సొసైటీస్ ఉన్నాయని చెప్పారు. అందులో మాచెర్ల ఒకటి. మాచెర్ల లేబర్ కాంట్రాక్ట్ సొసైటి చూసినట్లయితే దానికి ప్రభుత్వంవారు రెండులక్షలకు పైగా గ్రాంట్ యిచ్చారు. ఆ గ్రాంట్ ఏవిధంగా మాయం అయినదో అర్థం కావడంలేదు. ఇప్పటికి 4 సంవత్సరాల నుంచి ఆ సొసైటీ మూలపడి ఉన్నది. దానికి యిచ్చినటువంటి జీప్‌యొక్క పాతటైర్‌లు కూడ అగుపడడంలేదు. దానిలో ఎవరెవరు ఎంతతిన్నది, ఎవరెవరు ఏవిధంగా వాడుకొన్నది విచారించి మంత్రిగారు చర్యతీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు గౌరవసభ్యులు ప్రభాకరరావుగారు ప్రభుత్వం వారితరఫున మోసంచేస్తున్నట్లు కొన్ని విషయాలు చెప్పారు. దానితో నేను ఏకీభవించను. మాచెర్ల లేబర్ కాంట్రాక్ట్‌లో సొసైటీపేరు చూసినట్లయితే ప్రభుత్వంతోటి సంబంధం ఉన్నవ్యక్తి ఒకరుకూడ లేరని చెపుతున్నాను. అంతా యితరులే డబ్బును కాజేసి దానిని దుర్వినియోగం చేసినారని మనవిచేస్తున్నాను. సహకార సంస్థలు సక్రమంగా జరగవలెనంటే కొన్నివిషయాలు మంత్రిగారు ఆలోచించవలసియున్నది. సెంట్రల్ బ్యాంక్‌వారు కోఆపరేటివ్ సొసైటికి అప్పుగా యిచ్చినప్పుడు గ్రామ సహకార సంఘంవారు మొత్తం చెల్లించక ఎవరో ఒకరిద్దరు బాకీఉన్నంతమాత్రాన ఆ సహకార సంఘానికి మరల అప్పు యివ్వకపోవడంవల్ల ఈ సంఘాలన్ని మూలపడి ఉన్నవి. అటువంటివి లేకుండా యివ్వని వాళ్ళమీద చర్యతీసుకొని డిపార్ట్‌మెంట్ వారికి యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చి వారిదగ్గర వసూలు చేయాలిగాని ఆ సహకార సంఘాన్ని మూల

పెట్టడం మంచిదికాదు. అందుకని యివ్వనివారికి యివ్వకుండా ఉంటూ మిగతావారికి సహకార సంఘాలద్వారా ఋణాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఎరువులు ప్రైవేట్ డీలర్స్ దగ్గర కొన్నట్లయితే చాల కల్తీగా ఉంటున్నవి. ఒక్కొక్క సమితికి 4 లక్షల రూపాయలు ఎరువులు రైతులకు యివ్వడానికి గ్రాంట్ యిస్తున్నారు. కోఆపరేటివ్ సొసైటి ద్వారానే మనం రైతులకు యిప్పించినట్లయితే వారు వాటిని సక్రమంగా వినియోగించడానికి వీలుఉంటుంది. సమితి ప్రెసిడెంట్, బి. డి. ఒ. కలసి ఎక్కడో ప్రైవేటు డీలర్ దగ్గర తీసుకొని వాళ్ళదగ్గర కొంత కమీషన్ ఏర్పాటుచేసుకొని రైతులకు అందుబాటు కాకుండా ఆ ఎరువులు తీసుకోకుండా ఏదోవారికి యిప్పించడం, డబ్బు తీసుకోవడం జరుగుతోంది. అది చాల అన్యాయంగా ఉన్నది. సమితిద్వారా గ్రాంట్ యిచ్చేది కోఆపరేటివ్ సొసైటిద్వారా యిచ్చి ఎరువులు యిప్పించాలని మనవిచేస్తున్నాను. జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులు ఉన్నాయి. జిల్లా కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. వాటియొక్క బ్రాంచ్‌లు ప్రతి సమితిలో ఉన్నాయి. వాళ్ళ దగ్గరకూడ ఎరువులు ఉంటున్నాయి. అందుకని ఆ జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్‌దగ్గరనే ఎరువులు తీసుకొనే ఏర్పాటు చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. ప్రతిఒక్క సొసైటీకూడా జిల్లా మార్కెటింగ్ సొసైటీనుండి, ఆ ఎరువులనే అప్పుగా యిచ్చినట్లయితే కొంత ఆగ్రామ రైతులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఈ విషయాలన్నీ, మంత్రిగారు యువకులు, సమర్థవంతులు, వారి క్రింద ఈ పోర్ట్‌ఫోలియో వచ్చినది కనుక వారు సమర్థవంతంగా చేయగలరని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :- అధ్యక్షా, నేడు సహకార రంగాన్నిగురించి చాలా చెప్ప బడుతున్నప్పటికీ, సామాన్యంగా, ఆచరణలో జరిగేదిమాత్రం ప్రజలకు యిబ్బంది కరంగానే వున్నది. కానీ, అదే సమయంలో దీని ప్రాధాన్యత కూడా వున్నది. ఈ రోజుల్లో ఎక్కడ చూచినా ఫైనాన్స్ కార్పొరేషన్స్ అని నెలకొంటున్నప్పటికి, సామాన్య వ్యక్తికి మాత్రం పరపతి దొరకడంలేదు. తప్పని సరిగా యీ కోపరేటివ్ సొసైటీస్, ల్యాండ్ మార్టుగేజ్ బ్యాంక్స్, సెంట్రల్ బ్యాంక్స్, యివన్నీ అవసర మవుతాయి. కాబట్టి వీటిపై ప్రజలు ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. ఐనప్పుడు, అవి పని చేసే తీరుకూడా మనం దృష్టిలో పెట్టుకోకపోతే, ప్రజలకు సాధ్యమైనంత త్వరగా అప్పులు అందించేట్లు చూడక పోతే, వీటివలన ప్రజలకు ఏమీ వుపయోగం లేకుండా పోతుంది. అంతే గాక యీ కార్పొరేషన్స్ గుప్పిట్లో ప్రజలు పడిపోయి నలిగిపోతారు.

అంతేగాక, ఇంకొక ముఖ్య విషయం యీ సందర్భంలో చెప్పవలసి వున్నది, అప్పు ఎవరయితే కోరతారో వారికి చెక్ ద్వారా యివ్వడం అవసరం. లేకపోతే, వారికి అది పూర్తిగా ముట్టడంలేదు. మధ్యలో చాలా కైంకర్యం అవుతున్నది. ఇందులో అధ్యక్షులు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో కూడా ప్రభుత్వానికి తెలుసు. ఎక్కడయితే అధ్యక్షుడు మొత్తం సొసైటీని ముంచేస్తాడో అక్కడ అందరి దగ్గరనుండి వసూలు చేస్తున్నారు. అప్పు తీసుకున్న వాడికి కూడా అది సరిగా ముట్టని పరిస్థితి వుంది. అందువలన, ప్రతి సొసైటీలోను ఎవరికి అయితే అప్పు మంజూరు చేస్తున్నారో ఆ డబ్బును

నగదు రూపంలో కాకుండా, చెక్కు ద్వారా యిస్తే వారికది చేరడానికి అవకాశమున్నది. అది పెద్ద పని కాదు. అందువలన చెక్కు యిష్యూ చేసేట్లు చూడవలసినదిగా కోరుతున్నాను.

తరువాత, యిప్పుడు యీ కోఆపరేటివ్ బ్యాంక్సుగాని, యీ యిన్‌స్టిట్యూషన్స్ అన్నికూడా దేశంలో ఒక తరగతిని మాత్రమే, ఒక వర్గాన్ని మాత్రమే బలపరచడానికిగాను, సహాయ పడడానికిగాను వీలు వుంది. ఆ ప్రకారమే బడ్జెట్ స్పీచ్‌లో వుంది. భూమి గలిగిన వారికి, ఆస్థులు గలిగిన వారికి మాత్రమే అప్పులు యివ్వడానికి వీరు ముందుకు వస్తున్నారు. కాని, అదే పరిస్థితిలో అర్బను ఏరియాలో వుండేవారికి అప్పు దొరకడం లేదు. హౌసెస్ వున్నాయి. రెంట్సు వస్తున్నాయి. కొందరికి ఫిక్సుడ్ డిపాజిట్స్ వున్నాయి. కొందరికి పి. ఎఫ్. వున్నది. శాలరీడ్ పీపుల్ వున్నారు. కాని వీరెవరికి అప్పులు పుట్టడం లేదు. అందువలన, యీ కార్యక్రమాన్ని మనం కొంత విస్తృతం చేస్తే, అర్బన్ ఏరియాస్‌లో కూడా యీ శాలరీడ్ పీపుల్‌కు, పి. ఎఫ్. వున్నవారికి, ఫిక్సుడ్ డిపాజిట్స్ వున్నవారికి కూడా లాభదాయకంగా వుంటుంది. మరికొంత, ప్రజలకు సహాయం యిచ్చినట్లుగా వుంటుంది. కేవలం వ్యవసాయానికి మాత్రమే దీనిని పరిమితం చేయడం బాగాలేదు. ఇళ్ళ స్థలాలు వున్న వారికి కూడా అప్పు యిచ్చే పరిస్థితిని ప్రవేశ పెట్టాలి. ఇళ్ళస్థలాలను తనఖా పెడితే అప్పు యివ్వడంలో తప్పులేదు. అలాగే, ఇళ్ళులేనివారు కొనుక్కోవడానికి కూడా అర్బన్ ఏరియాస్‌లో అవకాశం కలిగించవచ్చును. అలాగే ఇళ్ళు రిపేరు చేసుకోవడానికి కూడా సహాయం చేయవచ్చును. అందువల, యీ విధంగా, యీ కార్యక్రమాన్ని మరికొంత విస్తృతంచేసి వీరికికూడా సహాయపడవలసినదిగా కోరుతున్నాను. నేను రెండు సంవత్సరాల క్రిందట దీనిపై ఒక మెమోరాండం యిచ్చాను మినిస్టర్‌గారికి. అది ఏమైపోయిందో, చేరినట్లుగాకూడా నాకు వారు తెలుపలేదు. అందులో యీ విషయాలన్నీ నేను తెలిపివున్నాను. అర్బన్ ఏరియాస్ వారికికూడా యీ కోఆపరేటివ్ రంగం సహాయపడేటట్లుగా చూడండి, హౌస్ సైట్స్ కొనుక్కోవాలన్నా, తమ పిల్లల పెళ్ళిళ్ళు చేసుకోవాలన్నా, ప్రభుత్వంవద్ద తమ పి. ఎఫ్ వున్నప్పటికి వారికి అప్పు పుట్టడంలేదు. పి. ఎఫ్ వున్నప్పుడు వారికి కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా అప్పులు యివ్వడం కష్టంకాదు. సెక్యూరిటీ తీసుకుని వారికికూడా సహాయంచేస్తే, నెలజీతాలపై బ్రతికేవారికి కూడా సహకారసంఘం కొంత సహాయపడినట్లవుతుంది. తరువాత, చాలామంది యీ సెంట్రల్‌బ్యాంక్స్, యీ సొసైటీస్ డబ్బు తినేసి సంవత్సరాల తరబడి కూర్చుండికూడా, వారిపై ఎంక్వయిరీస్‌లేవు. ఎవరయితే ఎక్కువడబ్బు తినేస్తారో వారు యింకా కొంతకాలం అధ్యక్షులుగా కొనసాగే పరిస్థితి వున్నది. కాబట్టి, యీ డబ్బు తినేసేవారిపై ఏమాత్రంకూడా కనికరం లేకుండా, తక్షణమే విచారణచేసి రాబట్టేట్లు చూడాలి. ఇది ప్రజలడబ్బు, ఇలా ప్రతి సెంట్రల్ బ్యాంకులోకూడా, యీ యిన్‌స్టిట్యూషన్స్‌లో ప్రెసిడెంట్సుకు మొత్తండబ్బు హేండోవర్ చేయడం, వారు దానినంతా మింగడం జరుగుతున్నది. ప్రజలడబ్బు గనుక దీనిని వసూలు చేయకపోతే అధర్మమవుతుంది. దీనిని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు

తీసుకోవాలి. ఆ అప్పు గ్రాంటుచేసి వారికిన చెక్స్‌ద్వారా బట్వాడా చేయాలి. ఈ విషయాలన్నీ దృష్టిలోకి తీసుకోవాలని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. రామనాధం :- అధ్యక్షా, సహకార రంగంలో మనరాష్ట్ర పురోభివృద్ధి చక్కగానే వున్నదనే విషయం యీ స్పీచ్‌బట్టి తెలుస్తుంది. ఫోర్త్‌ప్లాన్‌లో పెట్టిన టార్గెట్, '74లో చేరవలసిన గమ్యాన్ని అంతకంటే చాలా ముందుగానే, '71 నాటికే సెంట్‌పర్సెంట్, గ్రామాలలో కోఆపరేటివ్ సొసైటీస్ స్థాపించడం, రెండవది-పెట్టినటువంటి లక్ష్యం 83 పర్సెంట్ సభ్యత్వం గ్రామాలలో వుండడం జరిగిందనేది చాలా సంతోషాన్ని కలిగిస్తున్నది. కాని, మనం గమనించవలసిన విషయమొకటున్నది. ఈ కోఆపరేటివ్ రంగములో మనం ఆశించిన ఫలితాలుగాని, మార్పులుగాని రావడం లేదనేదికూడా మనం దృష్టిలోపెట్టుకోవాలి. కోఆపరేటివ్ సొసైటీస్ ఆక్టును మార్పించి, ప్రతిఒక్కరూకూడా దీనిలో సభ్యులుగా వుండేవిధంగా, మనం మార్చాము. 30 రోజులు లిమిట్‌పెట్టి, సమాధానం రాకపోతే ఆటోమెటిక్‌గా మెంబర్సుగా అయ్యేవిధంగా మనం ప్రొవిజన్స్ పెట్టడం జరిగింది. కాని. ఆచరణలోమాత్రం దీనిఉపయోగం ఎవరికీ కలగడంలేదు. గ్రామాలలోవున్న ప్రతిఒక్కరూ కోఆపరేటివ్ సొసైటీస్ ఆక్టు చదివి వుంటారని, దానిలోవున్న ప్రొవిజన్స్ వారికి అర్థమయివుంటాయని అనుకోవడం సరికాదు. వారికి తెలియదు. వారికి యిందులోవున్నది అర్థమయ్యేందుకు, వారికి సభ్యత్వం కల్పించదానికి డిపార్టుమెంటు కొంత ఆ విషయంగా కృషిచేయవలసి వుంటుంది. దురదృష్టం ఏమిటంటే-ఇందులో, డిపార్టుమెంటులోనే చాలా లోటువున్నది, ప్రజలకు కనిపించేదేమంటే - లంచగొండితనం, రాజకీయ ప్రభావం, మొదలయిన అనేక ఘోరాలు ఎక్కువగా కనబడుతున్నవి. ఈరోజున కోఆపరేటివ్ డిపార్టుమెంటులో వున్నటువంటి లంచగొండితనం మరేయితర డిపార్టుమెంటులోనూ లేదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎవరికి క్రెడిట్ కావలసివచ్చినప్పటికీ, లేదా ఆ సంఘంలో ఎలక్షన్ జరుపుకుందామనుకున్నా, ఇంకా అనేక యితర విషయాలలో డిపార్టుమెంటులో ముడుపు చెల్లించుకుంటేతప్ప పనులు ఏమాత్రంకూడా జరగడంలేదనేది ప్రభుత్వ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ముందుగా డిపార్టుమెంటును సర్దుకుంటేనేతప్ప, మనం మన లక్ష్యాలనేమీ సాధించుకోలేము. ఈ ప్రయోజనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేము అనేది గమనించాలని ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. ప్రజలకు యీ సౌకర్యం అందుబాటులో వుండాలనేది మనలక్ష్యం అయినప్పుడు, అది పూర్తిగా నెరవేరాలనుకున్నప్పుడు, ఎక్కడనో ఒక సొసైటీలో వున్నటువంటి డిఫాల్టర్సును దృష్టిలోపెట్టుకుని ఆ సొసైటీకి యిచ్చే పరపతినే పూర్తిగా ఆపివేయడం శోచనీయమైన విషయం. దీనివలన జరిగేది, ఎవరో కొంతమందివలన మొత్తం సంఘంలోని సభ్యులందరినీ పనిష్‌చేయడం అవుతుంది, వారికి దొరకవలసిన సౌకర్యం దొరకకుండా పోవడం జరుగుతుంది. కాబట్టి, ఎవరయితే డిఫాల్టర్సు వున్నారో వారికి యీ లాభం ఆపి, తక్కినవారు, రెగ్యులర్‌గా వున్నవారు యీ లాభాన్ని తప్పకుండా పొందేవిధంగా మనం చేయవలసివుంటుందని నేను ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. సర్వసామాన్యంగా ప్రతి గ్రామంలోకూడా జరుగు

తున్న విషయమేమంటే ఏదో లోన్సు వస్తాయనే ఆశతో ప్రక్కన వున్నవారి దగ్గర నుంచో ఎక్కడనుంచో లోన్సు తీసుకువచ్చి వారికివున్న లోన్సు కట్టిస్తే మళ్ళా సంఘం నుంచి పరపతి లభిస్తుంది. దానితో మొదట తెచ్చిన అప్పులు తీర్చుకుందామనే దృష్టితో కట్టడం జరుగుతోంది. కాని, ఎవరో కొంతమంది డిఫాల్టర్సు మిగిలిపోయారనే దృష్టితో వారికి తిరిగి లోన్సు యివ్వకుండా వుండడం జరుగుతున్నది. అటువంటిది జరగకుండా చూడాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

తరువాత, ప్రత్యేకించి కృష్ణాజిల్లా సెంట్రల్ బ్యాంకు గురించి నేను చెప్పవలసి వుంటుంది. మూడు సంవత్సరాల క్రితం సెంట్రలు కోఆపరేటివు బ్యాంకు బందరులో ఎ క్లాసు బ్యాంకుగా వుండేది. దానిని రాజకీయాలతో ప్రభుత్వోద్యోగులకూడ అందులో అధికారంలో వుండి, కావాలని యీనాడు దానిని సి క్లాసు బ్యాంకుగా తీసుకురావడం జరిగింది. దానికి కావలసిన డబ్బు లేనందువల్ల క్రిందవున్న డబ్బులేని క్రెడిట్ సొసైటీలకు కూడా డబ్బులేదని చెప్పడం జరుగుతోంది. నేనీవిషయం పదేపదే మంత్రి గారి దృష్టికి తెచ్చాను. రాజకీయాలైనా ఏమైనా, ఎ క్లాసు బ్యాంకు అయినా, సి క్లాసు బ్యాంకు అయినా పరపతి సౌకర్యం కలిగేటట్లు, క్రిందవున్న క్రెడిట్ సొసైటీలకుకూడా డబ్బు లభ్యమయ్యేటట్లు చర్యలు తీసుకోవలసిందని కోరుతున్నాను.

ఆటోరిక్షాలకు, టాక్సీ డ్రైవర్సుకు యిచ్చే సౌకర్యాలు పల్లెటూళ్ళకు కూడా విస్తరింపచేయాలి. ఆటోరిక్షాలవారు గానీ, టాక్సీ డ్రైవర్సుగానీ కోఆపరేటివు సంఘాలుగావున్నా లేకపోయినాకూడా, ప్రైమరీ సొసైటీలలో మెంబర్సుగా వుంటే పరపతి సౌకర్యం కలిగించాలని కోరుతున్నాను. చేతివృత్తులు చేసుకునేవారికి— మగ్గాలపై పనిచేసేవారికి భూమిలేదని పరపతి సౌకర్యం లేకుండా చేయకుండా, సెక్యూరిటీవున్నా లేకపోయినా ప్రతిఒక్కరికీ జీవన విధానాన్ని బాగుచేసుకోవానికి పరపతి సౌకర్యం కలుగజేయడం మనధర్మం. పరపతి సౌకర్యాలను పల్లెటూళ్ళకు కూడా ఎక్స్టెండు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ, తమరు నాకు యీ సమయమిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం (పాలకొల్లు) :- అధ్యక్షా, ఈ సహకారశాఖ డిమాండు చాలా ముఖ్యమైనది. సన్నకారు రైతులు, రిక్షావర్కర్సు, టాక్సీడ్రైవర్సు అందరూకూడా యీ సహకార సంస్థలవల్ల ప్రయోజనం వుంటుందని వారికి అందులో ప్రాముఖ్యం వుంటుందని సంతోషించారు. గ్రామాలలో వీటికి సేవా సకలార్థ పరపతి సంఘాలని పేరు పెట్టారు. కానీ యీ సేవాసకలార్థ సహకార సంఘాలలో జామీను అప్పుడు పోయాయని మనవిచేస్తున్నాను. పశ్చిమగోదావరి జిల్లాలో పాకేజి స్కీముపల్ల జామీను అప్పుడు పూర్తిగా లేకుండాపోయాయని చెబుతున్నాను, దీనిని గురించి మంత్రిగారు ఆలోచించాలి. జామీను మీద మానవునికి కనీసం 25 నుంచి 50 రూపాయలవరకూ అప్పు తీసుకునేహక్కు లేక పోతే యిక సోషలిజం ఏమిటి? బ్యాంకులను జాతీయం చేయడంవల్ల ప్రయోజనం ఏమిటి? గ్రామాలలో డిక్లరేషను పద్ధతి ఒకటి పెట్టారు. అది బాగానే ఉన్నది. అది ఎంతవరకు

సక్సెస్ అయినదీచూస్తే తెలుస్తుంది. ఒక అసామి 500 రూపాయల అప్పు తీసుకుంటే ఎన్‌కంబరెన్సు సర్టిఫికేటుకు పూర్వం నూటికి పదిరూపాయలు తీసుకునే వారు ఇప్పుడు 20 రూపాయలు తీసుకుంటున్నారు. 500 రూపాయలకూ 100 రూపాయలు డిపాజిట్ మినహాయింపు క్రింద పోతుంది. థ్రిఫ్ట్ డిపాజిటుకు నూటికి రెండు రూపాయల చొప్పున 500 రూపాయలకూ పదిరూపాయలు, తణకాలకు లీగల్ ఎడ్వయిక్ అని 5 రూపాయలు తీసుకుంటున్నారు. 500 రూపాయలు అప్పు తీసుకునే వానిచేతికి 350 రూపాయలు మాత్రమే వస్తున్నది. ఈవిధంగా వుంటే యిక సామాన్య రైతుకూ, వ్యవసాయ కూలీకి యిది ఏవిధంగా ఉపయోగపడుతుందో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. గ్రామీణ సహకార సంస్థలలో నూటికి 80 సంస్థలు అధ్యక్షుల, డైరెక్టరుల చేతులలోకి పోతున్నాయి కానీ సామాన్య రైతుకుగాని, కూలీకి గానీ ఉపయోగపడటంలేదు. గ్రామాలలో ఏ సొసైటీ చూచినా లేబరుకు జామీను అప్పులు దొరకడంలేదు. ఈనాడు నూటికి 80 సొసైటీలు డైరెక్టర్సు బంధువులకూ, ప్రసిడెంటుగారి బంధువులకూ యిచ్చిన అప్పులవల్లనే డిఫాల్టు అయిపోయాయిగాని ఎవరికైనా జామీనుమీద 25 రుపాయలు 50 రూపాయలు అప్పు యిచ్చినంతమాత్రాన ఆ సొసైటీలు పోలేదని మనవిచేస్తున్నాను. చాలా గ్రామాలలో ఫీల్డులేబరు కోఆపరేటివు సొసైటీలు పెట్టారు. వెంప గ్రామంలోనూ, కోట్లపాలెంలోనూ పెట్టారు. కోట్లపాలెంలో కొంతమంది డబ్బువున్న పెద్ద అసాములే వేయి ఎకరాలను లీజుకు తీసుకొని సొసైటీస్ క్రింద ఫారం చేసుకొని వున్నారు. కానీ వారిలో వారికి డిఫరెన్సెస్ వచ్చి తలొక కొంతభూమిని పంచుకున్నారు. అట్లా సొసైటీలలో చేరి ఆ భూమిని అట్లా వారేపంచుకుంటే యిక పేదవారికి, సామాన్య రైతుకు ఎక్కడ దక్కుతుంది ? దానిని వెరిఫై చేసి ఆ భూమిని లాక్కొని పేదరైతులకు పంచితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. స్టేటుబ్యాంకు అప్పులు యిస్తున్నాయి. మార్కెటింగు సొసైటీలున్నాయి. మార్కెటింగు ఫెడరేషనుకూడ ధ్వంసమైపోయింది. పూర్వం ఎరువులు యిచ్చేవారు. మార్కెటింగు సొసైటీలు, మార్కెటింగు ఫెడరేషను ఎరువుల వ్యాపారం పూర్తిగా మానేశాయి. ఇవి నష్టంలోవుండి సామాన్య మానవులకు ఎరువులు సప్లయిచేసే పరిస్థితిలోలేవు. సక్రమంగా జరుగుతున్న కొన్ని సొసైటీలకు ఎరువులు యివ్వడం లేదు. ప్రయివేటు మార్కెటులో ఎరువులు కల్తీ అయిపోయి నానాభీభత్సంగా వున్నది. బకాయిలులేని సొసైటీలకుగానీ, లేక వాటికి కొంత క్రెడిట్ యిచ్చి ఎరువులుకొనే పరిస్థితి ఏర్పాటు చేయకపోతే చాలా సొసైటీలు ధ్వంసమైపోతాయి, రైతులకు సరైన మెన్యూర్స్ దొరకడంలేదు. ఎరువుల విషయంలో కల్తీ, బ్లాక్‌మార్కెటు వున్నది.

లాండు మార్ట్‌గేజి బ్యాంకులలో రైతులు అప్పు తీసుకుంటే చాలాఖర్చవుతోంది. వెంటనే సక్రమంగా అప్పుయిచ్చే పరిస్థితిలేదు. అవినీతి పెరిగిపోయింది. లాండ్ మార్ట్‌గేజి బ్యాంకులు అప్పులు యిస్తున్నాయి. ఒక టాక్సీ వేసుకుని గ్రామాలలో తిరిగి టాక్సీకి ఐన ఖర్చులుకూడా అప్పుపుచ్చుకున్న వారినుంచి వసూలు చేస్తున్నారు. అసలు వడ్డీలే కట్టలేకుంటే పీనల్ వడ్డీలు వేస్తున్నారు. వీటికితోడు టాక్సీఖర్చులుకూడా

ఇచ్చుకోవాలంటే రైతులు ఎక్కడ కట్టుకుంటారు? స్టేటుబాంకు గాను జాతీయం చేసిన బ్యాంకులలోను అప్పులు సరిగా ఇస్తున్నారని చాలామంది అప్పులకు దరఖాస్తులు పెట్టారు. ఐతే వారు 25-30 ఎకరాలుండి డబ్బున్న ఆసాములకే అప్పులు ఇచ్చారు. వారే కోట్లు పుచ్చుకున్నారు. ఒకటి రెండెకరాలున్న వారికి అప్పులు ఇవ్వనేలేదు. షేరు కాపిటలు రు. 10 లుండే దానిని రు. 20లు చేసారు. దానిని తగ్గించడం అవసరం. ఈ విషయాలన్ని మంత్రిగారు కన్సిడర్ చేయాలని కోరుచున్నాను.

శ్రీ ఆర్, బుచ్చిరామయ్య శ్రేష్ఠి (జగ్గయ్యపేట) :- అధ్యక్షా, సహకార శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. ఒక్కరికొరకు అందరూ, అందరికొరకూ అందరూ, అనే సూత్రాన్ని అనుసరించి సహకారరంగంలో ప్రజలను తీసుకుని అభివృద్ధిని సాధించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒక్కవిషయం మనవి చేస్తున్నాను. ఎంతఖరీదు కలిగిన ఇల్లు ఉన్నప్పటికి గ్రామ సొసైటీలలో రు. 50లు కంటె అప్పు ఎక్కువ ఇవ్వరు. 50 సంవత్సరాల క్రితం ఇంటి ఖరీదుకు ఈనాటి ఖరీదుకు మూడు నాలుగురెట్లు ఎక్కువ ఉంటుంది. ఐనప్పటికిని రు. 50లు మాత్రమే అప్పు ఇస్తున్నారు. అందులో రు. 20 లు షేరుధనం వసూలు చేస్తున్నారు. ఇంక ఎంత మిగులుతుందో, అప్పు తీసుకునేవానికి ఏవిధంగా అభివృద్ధికరంగా ఉపయోగ పడుతుందో ఆలోచించవచ్చును. ఇట్లాగే పేదవారుకాని చేతివృత్తుల వారుకాని రు. 20లు షేరుధనం తీసుకుని ఏవిధంగా అభివృద్ధిలోనికి వస్తారో ఆలోచించవలసిందిగా మంత్రి వర్యులను కోరుతున్నాను. అనాధులు. వితంతువులు మున్నగువారికోసం సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి 120 వేలు ప్రొవిజన్ ఏర్పాటుచేసారు. అందుకు ప్రత్యేకంగా సహకారశాఖ మంత్రివర్యులను అభినందిస్తున్నాను. ఒకవిషయం మనవి చేస్తున్నాను. ప్రతి సమితిలోను ప్రతి గ్రామంలోను వికలాంగులు. అనాధులు ఎంతెంత మంది ఉన్నారో సర్వేచేయించి అందరిని కలిపి సహకార సంఘాలు ఏర్పాటుచేసి వారికి వృత్తి కల్పించడానికి ప్రయత్నం చేయవలసివుంది. అందువల్ల సమితిని ఏరియాగా తీసుకుని ఎక్కువ సంఘాలు ఏర్పాటు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. ప్రతి సమితిలోనూ శ్రామిక సహకార సంఘాలు ఏర్పాటుచేయాలి. లేబరుకంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీలనేవి నామమాత్రంగా ఉన్నాయని నా అభిప్రాయం. పుస్తకాలలో మాత్రం ఉంటున్నాయి. దీనిపై యాక్షన్ తీసుకోవడంలేదు. ప్రతిసమితిలోను తప్పని సరిగా శ్రామిక సహకార సంఘాలు ఏర్పాటుచేయాలని సమితి ఏరియాలో చెరువులు లోతుచేయడం, చిన్నరోడ్లు వేయడం, బ్రిడ్జిలకు కల్‌వర్ట్సు కట్టడంవంటి చిన్నపనులు తప్పనిసరిగా షెడ్యూల్డ్ రేట్లుప్రకారం సహకార సంఘాలకు ఇస్తేనే బలహీన వర్గాలకు అభివృద్ధి కల్పించడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ చిన్నపని ఐనా చేస్తారని విశ్వసిస్తున్నాను. అన్నిటికంటె ముఖ్యమైనది షేరు కాపిటలు. రు. 100లు అప్పు తీసుకుంటే పూర్వం రు. 10లు షేరుధనం తీసుకోవలసి ఉండేది. ఈనాడు రు. 20 లు కట్టాలి. ఇంటికి తీసుకువెళ్ళేది రు. 80 లు. పూర్వం మాదిరిగానే షేరు ధనం రు. 10 లుగా తగ్గించి రైతులకు ఎక్కువగా ఉపయోగపడేట్లు అప్పులు ఇప్పించా

లని మనవిచేస్తున్నాను. ఈమధ్య పాడిపరిశ్రమ అభివృద్ధిచేయాలని పేదవర్గాలను దళిత వర్గాలను పైకి తీసుకువచ్చి సామ్యవాద సమాజం స్థాపించాలని మిల్క్ కోఆపరేటివ్ సొసైటీలు స్థాపించారు. అందులో పేదవారు రు. 20లు షేరుధనం కట్టాలంటే ఎక్కడనుంచి తెస్తారు? ప్రత్యేకమైన శ్రద్ధతీసుకుని మిల్క్ కోఆపరేటివ్ సొసైటీలలో చేరి అప్పు తీసుకునేవారికి నూటికి రు. 10ల షేరుధనం వసూలు చేసేట్లు సదుపాయం కలుగచేస్తారని కోరుతున్నాను. గ్రామ కోఆపరేటివ్ సొసైటీలలో అప్పు ఇస్తున్నారు. మరమ్మతులకు అప్పు ఇస్తున్నారు. పంటలమీద అప్పు ఇస్తున్నారు. పంటలేకుండా పొలం లేకుండాఉండే పేదప్రజలకు గ్రామాలలో దాదాపు 50 పర్సెంటువరకు ఉన్నవారికి గేదెలు కొనుక్కోడానికికాని పందులను కొనుక్కోడానికికాని ఇతర వృత్తులవల్ల అభివృద్ధిలోనికి రావడానికికాని కోడిగ్రుడ్లు వ్యాపారం చేసుకుని జీవించడానికికాని ఈ కోఆపరేటివ్ సొసైటీలలో అప్పుపుట్టే యోగ్యత కనపడడంలేదు. ఇటువంటి సందర్భాలలో కూడా అప్పులు ఇప్పించే ఏర్పాటు చేస్తారని విశ్వసిస్తున్నాను. కరువు వచ్చిందని రాష్ట్రం అంతటా గగ్గోలుపడుతుంటే తిండిలేక అవస్థలు పడుతుంటే విజయవాడ కోఆపరేటివ్ సెంట్రలుబ్యాంకులోని డిప్యూటీ రిజిస్ట్రారు క్రిందఉన్న ఎగ్జిక్యూటివ్ అఫీసరు నందిగామ తాలూకాలో కొన్ని గ్రామాలకువెళ్ళి ఎద్దులు జప్తు చేస్తున్నారు అప్పు వసూలుచేయడానికి. ఈ విషయంలో చర్యతీసుకుని పంటలు వచ్చేవరకు అప్పు వసూళ్ళు ఆపుదల చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. పరాంకుశం (ఉనుకూరు) :- అధ్యక్షా, సహకారశాఖ అనేకమంది చేతులలోనుంచి మారుతోంది కాని పనిచేసే విధానంలో మాత్రం ఏవిధమైన మార్పు ఇంతవరకు రావడంలేదు. ఈశాఖ పనిచేస్తున్న తీరుచూస్తే ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ఎక్కువగా సహకార రంగంలో ఉన్నట్లు పూర్తిగా అర్థమవుతుంది. సహకార సంస్థలు ఎక్కువభాగం అధికార కాంగ్రెసువారి అభిమానులకు ఆశ్రితులకు విస్డ్ఎస్టేట్స్ మాదిరి ఉపయోగపడుతున్నట్లు స్పష్టపడుతుంది. నేను ఈవిధంగా విమర్శచేస్తున్నందుకు ఉదాహరణలు ఎన్నైనా చెప్పగలను. ఏవో కొన్నిసూచనలు ఇచ్చి మంత్రిగారిని అమలుచేయాలని కోరేబదులు నేనుకోరేది ఏమిటంటే ఆశ్రిత పక్షపాతాన్ని వదలిఉన్న రూల్సును, నిబంధనలను సక్రమంగా అమలుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అది చేసినట్లయితే మంత్రిగారు సమర్థులని వారు ఈ శాఖ తీసుకున్నందుకు మేము అభినందించగలము. మనరాష్ట్రంలో సహకార రంగంలో 144 బియ్యపు మిల్లులు పనిచేస్తున్నాయి. వాటిని నెలకొల్పడంవల్ల రైతుల ఉత్పత్తికి ఎంతో ఉపయోగంగా ఉన్నాయిని వారే పేర్కొన్నారు. ఉదాహరణకు మా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండలో ఒకటి, బొబ్బిలిలో ఒకటి, చీపురుపల్లిలో ఒకటి మొత్తం మూడుమిల్లు ఉన్నాయి, సహకార రంగంలో లక్షలు అందులో పెట్టారు. మూడు సంవత్సరాలుగా ఈమిల్సు పనిచేయకుండా మూతపడి ఉన్నాయి. సహకార రంగంలో వీటివల్ల సాధించింది ఏమిటి ? లక్షలు ఖర్చుచేసిన తరువాత ఉపయోగంలేకుండా రైస్‌మిల్సును నడిపించలేని పరిస్థితి సహకార రంగంలో ఏర్పడింది. పాలకొండ రైసుమిల్లుపై రెండులక్షలు

ఖర్చుచేసినా మూడుసంవత్సరాల క్రిందటనుంచి కనీసం పని ప్రారంభంకాని దుస్థితిలో ఉంది. ఎందుచేత ? ప్రవేటువారు ఇన్నిమిల్సు నడుపగలుగుతున్నారు కాని సహకార రంగంలో ఒక్క రైసుమిల్లునైనా నడిపించడానికి శక్తిలేదు. ఇది సహకారరంగంలో పెద్దలోపంగా కనిపిస్తున్నది. ఎందుకు ఆశ్రిత పక్షపాతం చూపుతున్నారని చెబితే కొంత మంది ఆశ్చర్యబడవచ్చు. ఉదాహరణకు చెబుతున్నాను. పాలకొండ తాలూకాలో లాండ్ మార్టగేజి బ్యాంక్ ఉంది. ఈ బ్యాంకులో మూడుసంవత్సరాల క్రిందట దరఖాస్తు పెట్టి శాంక్షనై నాలుగు నెలలయినది. కోదులగుమడ గ్రామంలో రైతులోను 2,800 రూపాయలు శాంక్షను అయినది. మూడు నెలలయినప్పటికీ ప్రెసిడెంటు ఆ లోను అయనకు పేమెంటు చేయలేదు. ఎందుకంటే ప్రెసిడెంటు నాయనగారికి వారి ఊరులో వోటు చేయలేదు కాబట్టి. ఇది చాలా అశ్చర్యంగాఉంది. అదేవిధముగా అనేక బ్యాంకు ఏరియాలో ఉన్నటువంటి గ్రామాలకు తన అభిమానులకు అయితే యివ్వడం వ్యతిరేకులైన వారికి చెల్లించకుండా నెలల తరబడి అలస్యం చేస్తున్నా చెప్పుకునే దిక్కులేకుండా పోయింది. ఇది ఒక జమిందారీ ఎస్టేటు అనుభవించినట్లుగా లాండ్‌మార్టగేజి ప్రెసిడెంటు శాంక్షను అయిన లోను చెల్లించడంలో జాప్యం చేస్తున్నారంటే జమిందారీ ఎస్టేటులు అనుభవించినట్లుగా బ్యాంకుల ప్రెసిడెంట్సు తమరాజ్యాన్ని సాగిస్తున్నారు అనేది తమకు తెలిసినటువంటి విషయమే, అగ్రికల్చరు రీఫైనాన్సు కార్పొరేషనుద్వారా అనేక పథకాలు అమలు చేయబడినవని చెప్పారు. అవి నాగార్జునసాగర్ దగ్గర, పోచంపాడు దగ్గర పనిచేస్తున్నారని చెబుతున్నారేకాని దీనివల్ల మా శ్రీకాకుళం జిల్లాలో అగ్రికల్చరు రీఫైనాన్సు కార్పొరేషను ద్వారా ఒక పథకం కూడా చేపట్టలేదు. అక్కడకూడా వట్టిగడ్డ రిజర్వాయరు క్రింద అయకట్టు అభివృద్ధికావలసి ఉన్నది. అలాంటిచోట రీఫైనాన్స్ కార్పొరేషను అభివృద్ధికోసం రైతులకు సహాయం చేయించాలని కోరుతున్నాను. క్రిందటి సంవత్సరం మనం సహకార శాసనం చేసేటప్పుడు ఒక సవరణ తీసుకువచ్చాము. రెండు దఫాలకంటె డైరెక్టరుగా ఉండకూడదని నియమం చేశాము. కానీ దానికి విరుద్ధముగా పార్వతీపురం తాలూకాలో లగనాపురం కోఅపరేటివ్ సొసైటీలో మూడవసారి ప్రెసిడెంటుగా ఎన్నికయినారు. అదేకాదు. కేంద్రభూమి తనఖా బ్యాంకు అధ్యక్షులుగాఉన్న వెంగళరెడ్డిగారు మూడవసారి కేంద్ర బ్యాంకుకి మళ్ళీ అ్యక్షులుగా ఉన్నారు. ఇది ఎలా జరుగుతుంది ? శాసనంచేసిన దానిని అమలుపరచడంలో పక్షపాతం అభిమాన దృష్టితో జరుగుతున్నదనే విషయం అర్థం అవుతోంది. అదేకాకుండా సెంట్రలు బ్యాంక్సులో అసిస్టెంటు సెక్రటరీ ప్రొమోషను విషయంలో బంధుప్రీతిచూపి చాలా అన్యాయాలు జరిగి కోర్టుకు వెళ్ళడంకూడా తెలుస్తున్నది. తమద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ శాఖలో బంధుప్రీతి పక్షపాతం లేకుండా చేయాలని దీనిని సక్రమంగా నడిపించి రైతాంగానికి ఉపయోగం కలిగేటట్లు ప్రజలకు మేలుకలిగేటట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మణరావు (బందరు) :- అధ్యక్షా. మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును సమర్థిస్తూ కొన్ని సూచనలను చేసున్నాను. చిన్నవర్గాల వారికి ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి చేయాలనే దృష్టితో సహకార సంఘాలు స్థాపించారు కాని

ఆ ఉద్దేశ్యం ఎంతమాత్రం నెరవేరినట్లు కనిపించడంలేదు. 1962-63లో రిక్షా సొసైటీలు స్థాపించారు. చాలాసంతోషం. రిక్షా డ్రైవర్సు అందరికి రిక్షాకొనిపించి ఆర్థికంగా పెంచాలనే దృష్టితో యిదిచేశారు. కాని ప్రతి సొసైటీలోకూడా 500 మందికే రిక్షాలు యివ్వడం సంభవించింది. ఇంచుమించు 2 లక్షలమంది రిక్షాశ్రయివర్సు ఉండే ఒక జిల్లాలో 50 మందికి మాత్రమే రిక్షాలు యివ్వడం సంభవించింది. మిగతావారికి యివ్వాలంటే లైసెన్సు యివ్వడానికి వీలులేదని హోం డిపార్టుమెంటు డిసైడు చేసినది. దానివల్ల మిగతావారందరికి రిక్షాలు యివ్వడానికి అవకాశం యివ్వలేని పరిస్థితి వచ్చింది. నేను కోఆపరేటివ్ మినిష్టరుగారిని కోరేది ఏమిటంటే త్రొక్కేవాడికి లైసెన్సు వచ్చేటట్లు అవకాశం రావాలని కోరుతున్నాను. అది లేనిపరిస్థితిలో రిక్షా సొసైటీలు 50 మంది కోసం యింతటితో ఆగిపోతే రిక్షా సొసైటీలు కంటిన్యూ అవడం అనవసరం. రిక్షా శ్రయివర్సు అందరికి ఎక్కువగా లైసెన్సు ఇచ్చేటట్లు ఏర్పాటుచేసి బ్యాంక్సు నేషనలైజేషను తరువాత చిన్నచిన్న వర్గాలకు లోన్సు యిస్తుంటే రిక్షాలకు లైసెన్సులేకుండా పోయింది. వారికి లైసెన్సులు యిప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. 570 ఫిషర్మెన్ సొసైటీలున్నాయి. ఇంచుమించుగా 3 లక్షల పైచిల్లర మెంబర్సుగా చేరారు. కాని చెరువులను ఫిషరీస్ డిపార్టుమెంటు నుంచి పంచాయత్ రాజ్‌లోకి మార్చిన తరువాత 10 శాతముకూడా కోఆపరేటివ్ సొసైటీష్‌కి దక్కలేదు. ఎందుకనంటే వేలంపాట పెట్టడం, హైయస్ట్‌బిడ్ ఎవరు పాడితే వారికి యిచ్చే పరిస్థితులలో సొసైటీస్‌కు రావడానికి అవకాశం లేనిపరిస్థితి. ఒకప్రక్క చిన్నచిన్న వర్గాలను అభివృద్ధి చేయాలంటే యింకొక ప్రక్కన ఆశను పెడితే అభివృద్ధి అవడానికి అవకాశాలు ఎక్కడ ఉన్నాయి. కాబట్టి చెరువులు మళ్ళా ఫిషరీస్ డిపార్టుమెంటుకు దక్కేటట్లుచేసి మూడు సంవత్సరాలు యావరేజిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారని అనుకుంటున్నాను. ఈ మధ్యలో ప్రింటింగ్‌ప్రెస్ కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పడినాయి. తాడేపల్లిగూడెంలో ఒక సొసైటీ యిచ్చారు. మంగలి, చాకలి చిన్నచిన్న వర్గాలు సొసైటీ ఏర్పాటు చేసుకుని ప్రెస్‌పెట్టారు. 50 వేల రూపాయలు గవర్నమెంటు యిచ్చారు. ప్రెస్సు పెట్టారు. బాగానేఉంది. పని వచ్చేసరికి పెండర్సు కాల్‌ఫర్ చేస్తున్నారు. టెండర్సు కాల్‌ఫర్ చేసేటప్పుడు మిగతా ప్రెస్సులు కోఆపరేటివ్ ప్రెస్‌కు పని యిస్తే వారికి దెబ్బ తగులుతుందని బాయికాట్ చేయడం సంభవించింది. వారు 50 వేలు రీపే చేయాలంటే జరగనిపని. కోఆపరేటివ్ ఆర్గనైజేషన్సు చాల ఉన్నాయి. బ్యాంక్సుగాని, యిండస్ట్రీస్‌గాని అనేకరకాలుగా కోఆపరేటివ్ ఆర్గనైజేషన్సు ఉన్నాయి. వాటిపని అంతాకూడా కోఆపరేటివ్ ప్రెస్‌కే యిచ్చేటట్లు అవకాశం కలుగ చేయాలని కోరుతున్నాను. హౌసింగ్ స్కీమ్సు షెడ్యూల్డ్‌కాస్ట్సు, షెడ్యూల్డ్ ట్రయిబ్సు కోసం కోఆపరేటివ్ సొసైటీ ప్రతిజిల్లాకు ఒక సొసైటీ పెట్టారు. వారికి కలెక్టర్సు ప్రెసిడెంట్సుగా ఉన్నారు. కాని హౌసింగ్ స్కీమ్సు అర్బన్ ఏరియాస్‌కు లేకుండా చేశారు. అర్బన్ ఏరియాలలో కొన్నిటికి లిమిట్ చేశారు. రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నంలకు లిమిట్ చేశారు. మచిలీపట్నం, ఏలూరుకి హౌసింగ్ స్కీము

ఎక్స్‌టెండ్ చేయాలి, అక్కడకూడా హరిజనులు యిండ్లు లేకుండా ఉన్నారు. అక్కడకుకూడా దీనిని ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ భూమేరాపు :- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన కోఆపరేషన్ డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. ఎందుకంటే గ్రూపులు, పక్షపాతాలు, పార్టీలులేని గ్రామాలలో కోఆపరేషన్ అనేపేరిట ఉన్న ఐక్యత ఆపరేషన్ చేస్తున్నది ప్రభుత్వం. గ్రామాలుచూస్తే ప్రయిమరీ సొసైటీలు, ఎల్. ఎం. బీలు, సకలార్ధ సహకార లార్జ్ సైజు సొసైటీలు యివన్నీ వీటిక్రింద వచ్చే ఆదాయం సొసైటీక్రింద జమకట్టకుండా సొంత నిధిక్రింద జమకట్టుకుని ఉపయోగం చేసుకుంటున్నారు. ఇలాంటివి ఎన్ని సార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పట్టించుకోకుండా సక్రమమైన చర్య తీసుకోకుండా చెప్పినా ఊరుకోవడంతో ప్రజలు ప్రభుత్వానికి మరిమరి ఫిర్యాదు చేసినా ఊరుకోవడంతో అక్కడఉన్న సొసైటీలకు సంబంధించిన పెద్దలకే ప్రభుత్వం అండగా ఉంటుందనే దృష్టితో చిన్నవారిని బాధలుపెట్టడం, అక్కడఉన్న డబ్బు అధికంగా దుర్వినియోగం చేయడం జరుగుతున్నది. గ్రామాలలో ఎరువుల సప్లయికూడ సొసైటీలకు అప్పగించారు. సొసైటీలు అప్పుల వ్యవహారములోనే కాకుండా. దానిలో వచ్చిన కమీషను తీసడమే కాకుండా ఫెర్టిలైజర్సు అమ్మకములో వస్తున్న కమిషను, వాటన్నింటిలో నూటికి 90 పాళ్లు సొసైటీ ప్రెసిడెంటు, సెక్రటరీ తమ స్వంతడబ్బు క్రింద ఖర్చు పెట్టుకొంటున్నారు. ఇంతవరకు ఒక్క సొసైటీమీద అయినా కోఆపరేటివ్ సిబ్బంది ఇనస్పెక్ట్‌చేసి వారు తప్పు చేస్తున్నారనిగాని, డబ్బును దుర్వినియోగము చేస్తున్నారని కాని రిపోర్టు యిచ్చినదిలేదు. దానిమీద చర్య తీసుకొన్నట్లులేదు. గ్రామాలలో పంపకము కొరకు ఫెర్టిలైజర్సు ప్రైమరీ సొసైటీలు తీసుకొని వీలు వున్నంతవరకు వాస్తవానికి ఫెర్టిలైజర్సును అమ్మివేసి, స్టాకువున్నట్లు చూపించి ఆ డబ్బును కాజేస్తున్నారు. గ్రామాలలోని ప్రైమరీ సొసైటీ డిపోలు సక్రమముగా డబ్బును డి. సి. యమ్. యస్‌కి కట్టడములేదు. ఆ కారణమువల్ల ఫెర్టిలైజర్సును ప్రైమరీ సొసైటీలకు యివ్వడము మానివేశారు. దానితో గ్రామాలలోని రైతులు ఎరువులు దొరకక యిబ్బంది పడుతున్నారు. అథవా ఒకవేళ కొన్ని సొసైటీలకు ఎరువులు యిచ్చినా కల్తీ ఎక్కడ జరుగుతున్నదో....కల్తీ జరుగుతున్న విషయము అందరకూ తెలిసినదే. ప్రతివారు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారు. ఇన్ని చేస్తున్నప్పటికి ప్రభుత్వము తగుచర్య తీసుకొనకపోతే చాల ప్రమాదము సంభవిస్తుంది. పెట్టుబడిదారులు లాభము పొందకుండా గ్రామ లెవలులో. తాలూకా లెవలులో, జిల్లా లెవలులో కోఆపరేటివ్ సంస్థలను రైతులే స్థాపన చేసుకోవాలి దానికి వచ్చిన ఆదాయాన్ని సమిష్టిగా సొసైటీ అభివృద్ధికి ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యముతో పెట్టారు. షావుకార్లు, పెట్టుబడిదార్లు పొందే ఈ లాభాలను సొసైటీ ప్రెసిడెంటు, సెక్రటరీ తింటున్నారు. దీనివల్ల ఉపయోగము లేదు. లాండ్‌మార్టిగేజ్ బ్యాంక్సు చూసినాఅంతే. లాండ్‌మార్టిగేజ్ బ్యాంక్ నుంచి అప్పు మంజూరు అయ్యేలోపల నాలుగవ వంతు ఖర్చు పెట్టకపోతే వారిచేతికి డబ్బువచ్చే పరిస్థితిలేదు. స్టేటు లెవెలులో వచ్చిన ప్రొపోజల్సు ఒక వ్యక్తిమీద శాంక్షను అయితే అక్కడ పంపకము రెండవ దిక్కుగ అవుతుంది. డిపార్టుమెంటు

నోటీసుకి వచ్చినప్పటికి చర్యతీసుకొనే ఆశక్తి లేకుండా వుంటే. ఆ సొసైటీలను పటిష్టముచేసే దృక్పథం లేకుండావుంటే ఈ సొసైటీలు ఎందుకు ? గ్రామాలలో అవి నీతికి దారితీస్తున్నది. ప్రజల డబ్బును కాజేస్తున్నారు. ప్రభుత్వానికి తెలుసు. ఆఫీసర్లకు తెలుసు. కాని దుర్వినియోగము జరిగితే చర్యతీసుకోరు. స్టేటులెవెలులో లిస్ట్ తీయించండి. ఒక్కొక్క సొసైటీ ఫెర్టిలైజర్సు క్రింద ఎంత అప్పు వసేవుంది ? ఎంత ఫెర్టిలైజర్సును స్టాకులో చూపించి వాస్తవములో నిలువలో లేకుండా ఆ డబ్బును దుర్వినియోగము చేస్తున్నారు ? అటు ప్రభుత్వాన్ని మోసముచేస్తూ ప్రజలకు కావలసిన సౌకర్యాన్ని దూరము చేస్తున్నారు. సొసైటీ ప్రెసిడెంటుగా ఒకేవ్యక్తి చాల కాలముగా రావడమువల్ల దాని లోతుపాతులు తెలిసి దుర్వినియోగము చేస్తున్నారని ప్రభుత్వమువారు అనుకొంటున్నారేమో. అది 10 సం.ల విషయముకాదు. యంత్రాంగము లోపము ఇందులో చాలవరకు వుంది. కస్సరస్ట్ సూపర్‌వైజరు అక్కడకు వెళ్ళినపుడు పొరపాటు చేశారని రిపోర్టుచేసి పోలీసు కేసుపెడితే ముందు ఆ రకముగా దుర్వినియోగము చేయరు, 2 టరమ్స్ అని సీలింగు పెట్టినందువల్ల ఏమి ఉపయోగము వుంది. 10 సం.లు ఒకవ్యక్తి ప్రెసిడెంటుగా వుండి తినేడబ్బును 10 సం.లలో ఐదుగురువచ్చి పంచుకొని తినడము జరుగుతుంది. అంతకంటె సంస్థలకు ఉపయోగము జరగదని మనవి చేస్తున్నాను. ఉద్యోగులు ఇనస్పెక్షనుకు వస్తున్నారనే వార్తను తెలుసుకొని సొసైటీలో ఫెర్టిలైజర్సు చోరీ అయిపోయిందని రిపోర్టు యివ్వడము జరుగుతున్నది. దానిమీద పోలీసు ఎంక్వయిరీకాని, డిపార్టుమెంటల్ ఎంక్వయిరీకాని లేదు. నామమాత్రముగా ఈ డిపార్టుమెంటు జరుగుతోంది. ప్రజల ధనాన్ని కొల్లగొట్టి కొందరిని పోషించే వ్యవహారముగా నడుస్తున్నది. ఈ సొసైటీలు ప్రజలకు ఉపయోగకరముగా వుండాలనుకొంటే తమ సిబ్బందిని వినియోగించుకొని జిల్లాల వారీగా లెక్కలు తెప్పించండి. ఎన్ని సొసైటీలు వీటిల్లో ఇన్‌వాల్వ్ అయినది తెలుస్తుంది. వాటిపైన పోలీసుకేసు పెడితే సక్రమముగా జరిగే అవకాశము వుంటే లేకపోతే లాభములేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, సహకార సంఘాల నిర్మాణము విషయములోను, నిర్వహణ విషయములోను, ప్రభుత్వ సహకార విషయములోను చూస్తే ఇవి చాల లోప భూయిష్టముగా వున్నవని చెప్పవలసి వుంటుంది. మనము జీవిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థలో ధనిక వర్గాలకు, పెద్ద భూస్వాములకు అనుకూలమైన విధానాలలో యివి వున్నవని చెప్పడానికి సందేహించవలసిన అవసరము లేదని మనవిచేస్తున్నాను. నిజానికి చూస్తే ఈ సామాజిక విధానములో పరిపాలనా యంత్రాంగము సహజముగా అట్లాగే పనిచేయాలి. చేయకపోతే అది ఏదో విడ్డూరమవుతుంది. చెప్పేమాటలు గోడలు దాటిపోతున్నవి. సమాజములోని బడుగువర్గాల వారికోసము అన్నట్లు ప్రతి మాట ఉపయోగించి బ్రహ్మాండమైన మోసాన్ని ఈనాటి పాలకవర్గము సాగిస్తున్నదని చెప్పాలి. వున్నది వున్నట్లుగా చెప్పడానికి ఎందువల్ల సాహసించడములేదు ? ఆవర్గ స్వభావము పోతేతప్ప ఆలోచనలో అది రానేరాదు. నిజానికి బడుగువర్గాలు ఏవి,

బడుగువర్గాలకు ప్రభుత్వము చేసిన పరపతి సౌకర్యాలు ఏమిటి ? ఎంతవరకు చేశారు ? ఎంతవరకు ప్రోత్సహించారు అని సహకార మంత్రిగారు యిచ్చిన రిపోర్టును కంచు కాగడాతో వెతికినా కన్పించలేదు. కేపిటల్‌ని తెచ్చేది, డిస్ట్రిబ్యూట్ చేసేది ఏవిధంగా వుంది అనేదానితో ప్రారంభించారు. దేశ సంపదను, ప్రజలు కష్టపడి తయారుచేసిన రిసోర్సెస్‌ని ఇంకొక రూపములో సహకార సంఘాల రూపముతో కలిగినవారికి అందు బాటు చేయడానికి- లేనివారి గురించి అని చెప్పడానికి ప్రయత్నము చేస్తున్నారు. కలిగిన వారికి అనుగుణమైన మనుష్యులు, నాయకుల క్రిందవున్న వారితో సహకార సంఘాలను ఏర్పాటుచేసి తద్వారా తమకు బానిసలుగా చేసుకొనే నూతన విధానమని చెప్పవలసి వుంటుంది. అసలు పాలసీలో మార్పురావాలి. అడ్మినిస్ట్రేటివ్ సెట్ అప్‌లో మార్పు రావాలి. అప్పుడు ప్రజలలోకూడ మార్పువస్తుంది అని భావిస్తున్నాను. సహకార సంఘాలలో అవినీతి వుంది, లేదని ఎవరూ చెప్పడానికి వీలులేదు. క్రింది లెవెలునుంచి పై లెవెలు వరకు అవినీతి ప్రాకిపోయివుంది. లోపము వుంది కనుక దిద్దాలి అని ఎందుకు చెప్పలేదని అడుగుతున్నాను, దానికి సాహసము కావాలి. ఆఫీసర్లలో మంచివారు వున్నారు, చెడ్డవారు వున్నారు. అవినీతి వుందని చెబితే మంత్రిగారికి అయిష్టులయి పోతారు. వారి జీవితము నిస్సహాయము అయిపోతుంది. సహకార సంఘాలను ఎక్స్‌ప్లాయిట్ చేసే మిడిల్‌మెన్‌పైన, టౌట్స్‌పైన చర్య తీసుకోవాలనేదానిని నిజా యితీ కలిగిన ఏ ఆఫీసరు కాదనలేడు. అవినీతి ఎంతకాలము సాగుతుందో అంత కాలము మనకు అధికారము నడవాలి. ప్రజల విశ్వాసము మీద నూటికి 90 మంది అధికారములో వున్నారని చెప్పడములేదు. ధనబలము మీద, మాయమాటలు చెప్పడము వల్ల అధికారములో వున్నారు. ఇది జీవితములో అనుభవిస్తున్న విషయము. కేపిటలిస్ట్ విధానానికి ఇదిఒక హేండ్‌మెయిడ్‌గా తయారుచేస్తున్నది ఈ పాలకవర్గాన్ని. 30 సం.ల కంటె ఇప్పుడు చాల అధ్వాన్నదశలో వుంది. రిక్షామెన్ సహకార సంఘము పెట్టినపుడు గాని ఇంకొక వర్కర్సు సంఘము పెట్టినపుడుగాని పై ఆఫీసరు వచ్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్న పరిస్థితిలేదు. ప్రతిపక్షములో వారుగాని, శ్రామికవర్గ ప్రతినిధి చెప్పినా, పాలకవర్గ మనుష్యుల జోక్యము వుండాలి. పాలకవర్గ మనుష్యుల ముద్రవుండాలి. కనుక ఆఫీసరుకూడ పాలకవర్గ మనుష్యులకు అనుకూలముగానే, అనేక విధాల అభ్యంతరాలు పెట్టి పైకిరాకుండా చేస్తున్నారు. బడుగువర్గాలు ఎవరు అంటే పాలకవర్గ మనుష్యుల దృష్టిలో తమ టౌట్స్, తమ బాబేదారులు. తమకు జోహుకుమ్ అర్పించేవారే పేద వర్గాలనుంచి వచ్చినవారు. వారి పెద్దమనుష్యులను అట్లావుంచండి. అటువంటి వారితో వ్యవహారము సాగుతోంది. చాలా దురదృష్టకరమైన విధానము యీ సహకార సంఘా లలో వుంది. అందుచేత వాటిని ఓవర్‌హాల్ చేయించడానికి చర్యలు తీసుకోవాలి. మీకు తెలుసు, ఓవర్‌హాల్ చేయాలంటే నిజంగా అ పాలించేవారి దృక్పథములో మార్పుఅయినా రావాలి లేదా అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో ధైర్యవంతులు అయినటువంటి ఆఫీసర్లు అయినా రావాలి, లేదా ప్రజలు సర్వత్యాగాలకు పూనుకొని యిటువంటి దుష్టవిధానాన్ని దారిలో పెట్టాలి. ఏ దశలో ఎప్పుడు ఏమివస్తుందో నేను చెప్పలేను గాని నిజంగ సహకార

సంఘాల పేరుతో వ్యవహరిస్తున్న తీరు, ఆ విధానాలలో మార్పు రాకపోతే పాలించే వారు తరువాత విచారించవలసి వస్తుందని మనవిచేస్తున్నాను.

श्री गड्डन्ना :- माननीय अध्यक्ष जी । मैं इस कोआप्रेट्यु डिमांड की ताईद करता हूँ। सहकार के मानी है मदद करना। कमजोर आदमी का सहकार मददगार बनना। बारिश में जिस प्रकार छतरी आदमी के लिए सहकार बनती है उस को सहारा देती है उसी तरह इस विभाग का काम भी गरीबों की मदद करना है। मुझे बडी खुशी है कि इसी तबीअत के लोग इस विभाग में काम कर रहें हैं। सेक्रेटरी साहब, डाइरेक्टर साहब विठ्ठल राव साहब और अली यार खाँ साहब जैसे हमदद और रहमदिल लोग इस डिपार्टमेंट में काम करते आए है और कर रहे हैं। जब अैसे ही लोग होंगे तो इस डिपार्टमेंट में अवाम को फाएदा पहुँचेगा। यह डिपार्टमेंट अब तक मुख्तलिफ मद्दात के तहत लोगों को करजे देता रहा है। इस से ज्यादा तक जमीनदारों को करजे मिला करते हैं जो बडी बडी जमीनात वाले हैं। छोटे जमीनदारों को जिनकी जमीन ५, ५, एकड है उन को करजे नहीं मिल रहे हैं। कम जमीन लोगों को भी करजे दिए जाअे तो इस से गरीबों की मदद हो सकेगी मेरी यह प्रार्थना है। मेरी एक और सूचना यह है कि बेजमीन लोगों को कोआप्रेट्यु सूसाइटीज इसे लाभ नहीं पहुँच रहा है। मजदूर पेशा और दूसरे गरीब लोगों को किस तरह कोआप्रेटयु सूसाइटियां बना कर मदद कर सकते हैं सोचा जाए तो अच्छा है। अैसा कठिन जमाना आ गया है कि परसूं ही मालूम हुआ कि ५० फीसद लोग भूके सो रहे है। हम इन्हें इस डिपार्टमेंट से कैसे मदद कर सकते हैं। अगर कुछ दिनों में मदद की जा सकती है तो मैं कहूंगा कि घंटों में मदद करना चाहिए। अैसे जमाने में असेम्बली नहीं चलाना चाहिए बल्कि यह चाहिए कि आफीशल्स और नानआफीशल्स सब मिलकर फील्ड में निकल जाअे और लोगों को भूक से बचाअे ताकि लोगों को पूरा पेट नहीं तो कम से कम आधा पेट खाना तो मिल सके। अगर असेम्बली चलती रहे तो एक दो दिन में अपनी कांस्टीटुवेनसी में जाकर काम करूंगा। सेक्रेटरी साहब और डाइरेक्टर साहब से भी आशा है कि जितने फाइल्स पेनडिंग में है उन को वे जल्द से जल्द डिसपोज आफ कर देंगे ताकि

जल्द से जल्द यह काम हो जाए तो अच्छा है। वे जमीन लोगों और मजदूरों के जो मसायल में आपके सामने रखा हूँ उस पर विचार करे कोआप्रेट्यु डिपार्टमेंट की मिसाल "जिन्दा तिलसमात" जैसा है। जिन्दा तिलसमात जैसे हर रोग की दवा है। उस प्रकार कोआप्रेट्यु डिपार्टमेंट भी हर मुश्किल में काम आ सकता है। हर आफत की दवा बन सकता है। कोआप्रेट्यु डिपार्टमेंट यह साबित कर सकता है कि यह डिपार्टमेंट गरीबों की समस्याओं का हल कर सकता है। इस डिपार्टमेंट में ऐसे लोगों हैं जिन से मुझे आशा है कि वे इस डिपार्टमेंट को जिन्दा तिलिसमात साबित करेंगे। पंचायत राज डिपार्टमेंट और कोआप्रेट्यु सूसाइटीज राज्य के सारी समस्याओं का हल कर सकते हैं। गरीबों की किस तरह मदद की जा सकती है और छोटे काश्तकारों को लोन देने में क्या सहयता की जा सकती है इस बारे में सोचा जाए। सरटिफिकेट्स जो तहसीलदार से मंगाए जाते हैं इस तरीके से लोग तंग आगए हैं। बगेर पैसा खर्च किए काम नहीं निकलते। इस का क्या इलाज किया जाना चाहिए। मुझे उम्मीद है कि सेक्रेटरी साहब इस की जरूर दवा देंगे। मैं सेक्रेटरी साहाब से प्रार्थना करूँगा कि वे इन कठिनाइयों को दूर कर के पुण्य करने वाले साहिबों फील्ड में होने के कारण वह बहुत काम कर सकते है और गरीबों को फायदा पहुँचा सकते हैं। इतना कह कर मैं रूखसत होता हूँ ।। जय हिन्द ।

శ్రీ పి. సుబ్బయ్య :- అధ్యక్షా, సమగ్రమయిన సహకార రంగానికి సోషలిజానికి దగ్గర సంబంధం ఉంది, మన బడ్జటులో మంత్రిగారు చెప్పినవి అన్నీ ఉన్నవిగాని ఆచరణలో మాత్రము అన్నీలేవు. తమదృష్టికి తెస్తాను. చెంచు, సుగాలి సహకార సంఘాలున్నవి. యీ చెంచు సొసైటీల అధ్యక్షులు ఆయాప్రాంతాల కలెక్టరులు, కలెక్టరుగారి అధ్వర్యంలో ఉన్న యీ సొసైటీల నిర్వహణ అధ్వాన్నంగా ఉంది. సుగాలిలకు సకలార్ధ సహకార సంఘము స్థాపించి దానికి ఆర్. డి. ఒ. చయిర్మను. అదికూడ సరిగా పనిచేయడములేదు. వారి రూల్సు మార్చాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. లేకపోతే బలహీన వర్గాలకు మేము ఏమోచేస్తున్నామని మీరుచెప్పే మాటలు నేతిబీరకాయలో నేతిలాగ ఉంటాయి. తరువాత లేబరు కాంట్రాక్టు సొసైటీలువారు సంఘాల్ను ఏర్పరిచారు. మీరు ప్రయివేటు కంట్రాక్టు ఇస్తారుగాని వారికివ్వరు, లేబరు కంట్రాక్టు సొసైటీలు సంఘాలుగా ఏర్పాటు చేయమంటె మామూలు లేబరు కంట్రాక్టు సొసైటీలుగా చూస్తాము చెప్పేమాటలు సోషలిజముకు దారితీస్తాయా ? రూల్సుమార్చి బలహీన వర్గాలను బాగుచేయాలి. ఏ సొసైటీ విషయమయినా ఎంత

తక్కువగా మాట్లాడితే అంతమంచిది. మనలకు అన్ని సొసైటీల విషయం తెలుసు. ఎక్కడ చూసినా అవినీతి డబ్బు తినెయ్యడము ఉంది. వీటికి బాధ్యులు ఎవరనేది తేలితేగాని యీ సహకార సంఘాలు బాగుపడవు. ఒక హవుసు కమిటీవేసి ప్రభుత్వ బాధ్యతను అధికారుల బాధ్యతను సభ్యులు డైరెక్టరుల బాధ్యతను ఎవరికి ఎంతబాధ్యత ఉందో తేల్చాలి. అవసరమయితే ఆ మేరకు చట్టాలు సవరించాలి. యీ కోఆపరేషనును ఆపరేట్ చేసి జబ్బును బయటకులాగి దాని విధానంలో మార్పుతేవాలి. అలాచేస్తే యీ సంఘాలు బాగుపడతాయి. అలాగ చేయకపోతే ఈ సోషలిస్టు దృక్పథం కేవలం వృథా అవుతుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ నిరంజనరావు :- అధ్యక్షా, యీ సహకార సంఘాల గురించి చాలా మంది చెప్పారు. గ్రామాలలో యీ సంఘాలు సరిగా పనిచేయడం లేదు. ఇతర దేశస్థులు ఇక్కడకు వచ్చినప్పుడుగాని మనవారు ఇతర చోట్లకు వెళ్ళినప్పుడుగాని బాగా పనిచేసే సొసైటీలను చూపించి తక్కినవి చూపించకుండా వారు వ్రాసినది పత్రికలలో వచ్చినవి చూస్తూంటె సిగ్గుగా ఉంటుంది. దానికి కారణం ఆలోచిస్తే ప్రభుత్వం యీ పని చేసేటప్పుడు వీకర్ సొసైటీలకు చేసిన సహాయం గ్రామాల లెవెలుకు పోవడం లేదు. పోయినా ఫలితాలు జరగడం లేదు. మాకు తెలుసు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు కో-ఆపరేటివ్ సొసైటిల చరిత్ర చూశాము. ఏరంగంలో చూసినా రిక్షా పుల్లర్స్, ఆటోరిక్షా వెహికల్ ఫిషర్‌మన్ సొసైటీలు ఏవి చూసినా సరిగా పనిచేయడం లేదు. క్రిందటిసారి ముఖ్యమంత్రిగారు ఒక ఎమెండుమెంటు తెచ్చినప్పుడు చెప్పారు. ఎవరూ యీ కో-అపరేటివ్ సొసైటీలలో రెండుసార్లు తప్ప అధ్యక్షులుగా రాకూడదు. అసలు పునాది లేకుండా అంతఃపురము కట్టినట్లుగా మీరు సహకార రంగాలలో మార్పు తెచ్చేటప్పుడు ప్రయిమరి సొసైటీలలో డైరక్టు సీక్రెట్‌గా ఎలక్షనులు ఎందుకుపెట్టరు? మనకు సీక్రెట్ ఎలక్షనులు లేనందువలన అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ సొసైటీలలో ప్రజల కోరికపైన పెట్టాలని నిబంధనలు లేనందువలన అక్కడ ఉన్న ప్రెసిడెంటు తన కుమారునో భార్యానో పెట్టిన పరిస్థితులున్నవి. అందువలన ఫోండేషను సరిగా ఉండాలి. అందుకని సహకార చట్టం పూర్తిగా మార్చాలి. ఎక్కడయిన ఫైనాన్షియల్ ఇరిగు ల్యారిటీసు ఉన్న సొసైటిలు తీసుకుంటే అక్కడ ప్రభుత్వ అఫీసరును వేసే అధికారం లేదు. అక్కడ సొసైటివారుగాని బ్యాంకువారుగాని మా దగ్గర తప్పులున్నాయి, ఆ తప్పులు సరిదిద్దడానికి ఆఫీసరును వేయండి అని చెప్పేస్థితికి ఇది రాకూడదు. యీ ఫైనాన్సియల్ ఇరిగుల్యారిటీస్ ఉన్న చోట్ల ప్రభుత్వ ఆఫీసరును వేసే అధికారం ఉండాలి. ఇది సెపరైట్ చేయకపోతే యీ కో-ఆపరేటివ్ ఉద్యమం నాశనమవుతుంది. అనేక రకాలయిన సహకార సంఘాలు పెడుతున్నాం. అందులో ఆ వృత్తిలో అనుభవమున్న వారు అధ్యక్షులుగా ఉండకుండా బయటవారు అధ్యక్షులుగా ఉంటున్నారు. మత్స్యపారిశ్రామిక సంఘములో మత్స్య పరిశ్రమలో అనుభవమున్నవారు అధ్యక్షులుగా ఉండకుండా ఏ లాయరో అధ్యక్షులుగా ఉంటే ఎలాగ? అది కూడ ఆలోచించాలి. మంత్రిగారు చెబుతున్నారు ఎలాగ చేసారో తెలియదు.

డిస్టిట్యూట్ వుమెన్, విడోస్కు, వికలాంగులకు సహకార సంఘాలు పెడతామన్నారు. ఇది జిల్లావారిగానా, తాలూకావారిగానా, బ్లాక్‌వారిగానా ఎలాపెడతారో చెప్పలేదు. వారికి ఏవిధంగా సహాయంచేస్తారో ఇలా ఎలాబరేట్‌గా చెబితే బాగుంటుంది. మనకు 180 లాండు మార్టగేజు బ్యాంకులున్నాయి. యీ బ్యాంకులు ఆపరేషను తాలూకాకు మించి అవతల ఉంది. తాలూకాకు రెండు ల్యాండు మార్టగేజి బ్యాంకులు ఏర్పాటుచేయాలి. వెంటనే ల్యాండు మార్టగేజి బ్యాంకులు తాలూకాకు కో-ఆపరేటివ్‌గా పెట్టాలి. యీ సందర్భంలో డిపార్టుమెంటు క్రిందిస్థాయిలో ఎలా పని చేస్తున్నదో మనకు తెలుసు. మనకు ఎఫిషెంటు సెక్రటరి రిజిస్ట్రారు ఉన్నప్పటికి డిపార్టుమెంటు ఆఫీసరులు ఎలా పని చేస్తున్నారో చూడరు. ఒక అమ్మాయి డిప్యూటీ రిజిస్ట్రారు ఏదో అన్నాడని పిటిషను ముఖ్యమంత్రి గారికి ప్రియం మినిస్టరుగారికి పెడితే అది కప్పిపుచ్చారు. అంతేగాని ఆ అమ్మాయిని నీవు సిరియస్ అలిగేషన్సు చేశావు ఏమిటిది అని ఎంక్వయిరికూడ చేయలేదు. ఆఫీసరులు వాస్తవిక పరిస్థితులను మఖ్యపెడితే ఎలాగ? మంత్రిగారు యీ కో-ఆపరేటివ్ సంఘాలు సక్రమమయిన పద్ధతిలో పనిచేసేట్లుగా చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

The Co-operative movement has thus spread to many aspects of our economic activity. Even so, it would not perhaps be incorrect to say that its largest sphere of activity continues to be agricultural credit of different types. While the Performance in our State has been satisfactory and in some cases even encouraging so far as long-term credit is concerned, I must admit that in respect of short-term credit, the picture has been one of relative stagnation. A concerted effort is, therefore, required to see that the short-term credit organisation is geared up and the level of credit considerable stepped up. This will require improving our overdues position. The amendment to Section 71 of the Co-operative Act that was brought into effect last year should help facilitate speedy recovery and thus enable the reduction of these overdues. It is also necessary that the Co-operative Credit structure becomes a more effective instrument for mobilising local resources.

A fundamental re-orienation in the method of functioning of our co-operative organisation whould be required if they are to become effective and dynamic instruments of not only social and economic progress, but of achieving the goals of a socialist society to which we are committed. The Co-operative movement which was initially conceived of as a means of ending exploitation has sometime itself become a new instrument for such exploitation. It, therefore, requires dedicated and sincere action on our part to see that this situation is remedied and that the co-operative organisation becomes an instrument for achieving economic progress and justice.

The amendments to the Co-operative Act that have been brought into effect last year, particularly the provision that a person cannot

stand for election as a Director of Society for a third time in continuaion of two terms should help to curb the tendency of certain Interests alone monopolising the co-operative organisations.

However, we will have to again reveiw the position with a wiew to seeing whether any further measures are necessary to ensure that the co-operative sub-serve the interests of the weaker sections of the society. Certain provisions which earlier served a positive purpose might have to be reconsidered in the light of this. For instance, the provision that no society shall refuse admission to membership to any member duly qualified does serve the purpose of preventing the co-operative societies from becoming the preserve of any particular group or interest. However, in the light of recent developments, where co-operatives are being organised for specialised interest and for particular purposes such as, for instance for weaker sections like rickshaw-pullers, washermen, weavers, etc , or for running certain industries, it may become necessary in order to protect their interest to restrict the membership to these special professional interests or weaker sections alone.

However much we may refine legal provisions, these can only provide the frame-work for the co-operative organisation. Government also can only give financial assistance and ensure adequate supervision. In both these aspects, there is no doubt that much more can be done and it shall be the endeavour of Government to do so. However, even if this is done, ultimately the success or failure of the co-operative organisation in terms of achieving certain broader social objectives will depend upon the commitment and dedication of the members of that organisation. In this the leaders of the people, to whichever party they may belong or at whatever level they may function, have a special responsibility and obiga ion and I hope that with their co-operation we will be able to ensure that the co-operative movement is further strengthend and reoriented to help the weaker sections of our society.

---

# తెలుగు అనువాదము

దేశ ఆర్థికాభివృద్ధి విషయంలోను, ముఖ్యంగా సమాజమందలి బడుగు వర్గాల కోసం ఉద్దేశించబడిన సకల ఆర్థిక కార్యకలాపాలను విస్తరింప చేయడం ద్వారా ఆ వర్గాల అభ్యున్నతి విషయంలోను సహకారం అతి ప్రధానమైన పాత్ర వహించవలసి వున్నది. నాల్గవ పంచవర్ష ప్రణాళికలో సహకార సంఘాలు అన్ని స్థాయిలలోను తమ వ్యవస్థ కార్యకలాపాలను సమీకరించి మరింత పటిష్ఠం చేయాలని సరళమైన పద్ధతిలోను, ప్రాధాన్యతా ప్రాతిపదికపైనను బడుగువర్గాల పరపతి అవసరాలను తీర్చేందుకు వీలుగా సహకార సంఘాలు తమ ఋణ విధానాలను. కార్యవిధానాలను సరళీకరించి అందు

నిమిత్తం నూతన విధానాన్ని రూపొందించాలని, మార్కెటింగు, ప్రొసెసింగు పంపిణీ కార్యక్రమాలు తీవ్రతరం చేయాలని భావించబడుతున్నది.

నాల్గవ ప్రణాళికలో 100 శాతము గ్రామాలకు, గ్రామీణ జనాభాలో 65 శాతం ప్రజలకు ఈ సంఘాలను ఏర్పాటు చేయాలని 1973-74 నాటికి యీ సంఘాల సభ్యత్వాన్ని 33 లక్షలకు పెంచాలని, స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలను రూ. 50.00 కోట్ల మేరకు మంజూరు చేయాలని సంకల్పించ బడినది. మన రాష్ట్రంలో 100 శాతం గ్రామాలకు సహకార సంఘాలు ఏర్పాటు చేయాలనే లక్ష్యం 1971 జూను 30 వ తేదీ నాటికే సాధించటం జరిగిందనే సంగతిని తెలుపుటకు నేనెంతో హర్షిస్తున్నాను. అయితే వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో ఈ లక్ష్యం 30-9-1971 నాటికి పూర్తిగా నెరవేర గలదని ఆశించ బడుతున్నది. 83.5 శాతం జనాభా ఈ సంఘాల క్రిందికి తేవడం జరిగింది. మరో 10 శాతం జనాభాను వీటి క్రిందికి తేవటానికి చర్యలు తీసుకోబడ్డాయి.

## సహకార పరపతి

మన రాష్ట్రంలో 15,181 వ్యవసాయ పరపతి సంఘాలు వున్నాయి. వాటి సభ్యత్వం 19.54 లక్షలు. ఆంధ్రప్రదేశ సహకార బ్యాంకు, 25 సహకార కేంద్ర బ్యాంకులు పై సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణ సదుపాయాలను సమకూరుస్తుంది. 1970-71 లో పరపతి సహకార సంఘాలు రూ. 25 కోట్ల మేరకు స్వల్పకాలిక మధ్యకాలిక రుణాలను పంపకం చేశాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను స్వయంపోషకమైన సంఘాలుగా పునర్వ్యవస్థీకరించే కార్యక్రమం అమలుపరచ బడుచున్నది. విలీనం చేయడం ద్వారాగాని రద్దుపరచడం ద్వారాగాని స్వయంపోషకము కానటువంటి, లాభదాయకం కానటువంటి సంఘాలను తీసివేయాలని ఈ కార్యక్రమం ఉద్దేశిస్తున్నది. ఈకార్యక్రమం 1973-74 నాటికి పూర్తి కాగలదని ఆశించ బడుతున్నది. స్వయం పోషక శక్తి గల సంఘాలలో వేతనముపై పనిచేసే కార్యదర్శులను నియమించేందులకు వీలు కల్పించే నిమిత్తం వాటికి నిర్వహణ సబ్సిడీ రూపంలో సహాయము విస్తరింపజేసే పథకము మన రాష్ట్రంలో చేబట్ట బడుతున్నది.

## ప్రాథమిక పరపతి సంఘాలలో ప్రభుత్వ వాటా

వ్యవసాయ కార్యక్రమాలకు ఇతోధికంగా ఋణాలు ఇచ్చేందుకై ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు వీలు కల్పించే నిమిత్తం వాటి ఆర్థిక వనరులను పటిష్టం చేసే ఉద్దేశంతో 1971-72లో వాటా మూల ధనం క్రింద రూ. 25.00 లక్షల మేరకు ప్రభుత్వం సహాయము చేయాలని సంకల్పించడ మైనది.

## దుర్బలంగాఉన్న సహకార కేంద్రబ్యాంకుల పునరావాసం నిమిత్తం సహాయం మంజూరు చేయడం

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించిన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం దుర్బ

లంగా వున్న సహకార కేంద్ర బ్యాంకులకు 31-3-70 వరకు రూ. 27 లక్షల మేరకు దీర్ఘ కాలిక ఋణ సహాయం మంజూరు చేసింది. 1970-71 లో 8 కేంద్ర బ్యాంకులకు మరో రూ. 45.45 లక్షల మొత్తాన్ని సహాయంగా అందజేసింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల వాటా మూల ధనం నిమిత్తం జాతీయ వ్యవసాయ పరపతి (దీర్ఘ కాలిక కార్య కలాపాల) నిధినుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 54 లక్షల మేరకు ఋణాల రూపంలో మ్యాచింగు సహాయాన్ని మంజూరు చేసింది. ఆ మొత్తం బ్యాంకులకు విడుదల చేయబడింది. ఈ సహాయం మూలంగా ఒనగూరిన అదనపు వనరులను పన్నకారు రైతులకు కేటాయించాలని సంకల్పించ బడినది. వాయిదా మీరిన బాకీలను తీర్చివేసేందుకు తగు స్తోమత సమకూర్చడానికి, వ్యవసాయ ఉత్పత్తి నిమిత్తం పరపతి మొత్తాలు ధారాళంగా ఇచ్చేటట్లు చూడడానికి వీలుగా దుర్బలంగా వున్న సహకార కేంద్ర బ్యాంకులకు సహాయము అందచేసే నిమిత్తం 1971-72 బడ్జెటులో తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు కలిపి రూ. 30 లక్షల మొత్తం, తెలంగాణా ప్రాంతానికి తెలంగాణా నిధుల నుండి ప్రత్యేకంగా రూ. 20 లక్షల మేరకు మరికొంత మొత్తం కేటాయించ బడింది.

ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార బ్యాంకు, సహకార కేంద్ర బ్యాంకులకు ప్రభుత్వ వాటా మూల ధనం క్రింద ఇప్పటివరకూ రూ. 314.75 లక్షల మొత్తాన్ని ఇచ్చింది. బ్యాంకుల ఆర్థిక పరిస్థితిని పటిష్ఠం చేసేందుకు, వాటి ఋణసేకరణ శక్తిని అధికం చేసేందుకు ఈ సహాయం ఉద్దేశింప బడినది. ఈ పథకం రాష్ట్ర ప్రణాళికలలో చేర్చబడింది. పరపతి సహకార సంఘాలకు వాటా మూల ధనం సమకూర్చే నిమిత్తం 1971-72 లో రూ. 100 లక్షల మొత్తం కేటాయించ బడినది.

## సహకార బ్యాంకుల డిపాజిట్లు నిమిత్తం భీమా సదుపాయం కల్పించటం

పెద్ద మొత్తాలలో డిపాజిట్లు స్వీకరించేందుకు సహకార బ్యాంకులకు వీలుకల్పించే దృష్టితో వాటి డిపాజిట్లకు భీమా సదుపాయాన్ని కల్పించడం అవసరం అని భావించ బడింది. 1968 డిపాజిటు భీమా సంస్థ (సవరణ) చట్టం క్రింద అవసరమైన రీతిగా ఆంధ్ర ప్రదేశ సహకార సంఘాల చట్టపు నిబంధనలు సవరించ బడ్డాయి. మన రాష్ట్రం లోని సహకార బ్యాంకులకు డిపాజిట్టు భీమా పథకాన్ని విస్తరింపజేస్తూ భారత ప్రభుత్వం ఒక ప్రకటనను జారీ చేసింది. సహకార బ్యాంకులు 1-7-1971 తేదీ లగాయతు ఈ పథకం క్రిందికి వస్తాయి.

## పరపతి సహకార సంఘాల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

పంట ఋణం పద్ధతి క్రింద పరపతి సహకార సంఘాలు రైతులకు ఋణాలు—కొంతవరకు రొక్కం రూపంలోను, కొంతవరకు రసాయనిక ఎరువులు, క్రిమి సంహా

రక మందులు మున్నగునటువంటి వస్తు రూపంలోను, పంపిణీ చేయావలసి యున్నది. ప్రస్తుతం పెక్కు సందర్భాలలో రుణాలు రొక్కం రూపంలో మాత్రమే ఇవ్వబడు తున్నవి. తగు నాణ్యత గల రసాయనిక ఎరువులు తదితర వస్తువులు లభ్యం కానందు వల్లనో ఇతర కారణాల మూలంగానో వస్తువుల రూపంలో రుణాలు అందజేసే పద్ధతి సక్రమంగా ఉపయోగింప బడలేదు. మార్కెటింగు సహకార సంఘాల ద్వారా రసాయ నిక ఎరువుల సరఫరా చేయడం ద్వారా, వస్తురూపంలో రుణాలు అందజేసే పద్ధతిని విస్తృత ప్రాతిపదికపై వినియోగించు కోవాలని సంకల్పించ బడినది. ఎంపికచేసిన ప్రాంతాలలో సహకార సంఘాల ద్వారా ఉత్పత్తి విక్రయించే ఏర్పాటుచేస్తూ మార్కెటింగుతో పరపతిని జోడించాలని కూడా ఉద్దేశింప బడింది.

## వాణిజ్య బ్యాంకుల ద్వారా సహకార పరపతి సంఘాలకు ఆర్థిక సహాయం అందజేయడం

రైతుల పరపతి అవసరాలను తీర్చడంలో తోడ్పడే ఉద్దేశంతో వ్యవసాయ ఉత్పత్తి పరపతి సదుపాయం తీర్చడానికి వాణిజ్య బ్యాంకులు తమ కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప జేశాయి. 13 దుర్బల సహకార కేంద్ర బ్యాంకుల ప్రాంతాలలో వున్న 800 సహకార పరపతి సంఘాలు ఇప్పటివరకు వాణిజ్య బ్యాంకుల ఆధీనం చేయబడ్డాయి! వాణిజ్య బ్యాంకులు రూ. 2 కోట్ల మేరకు సహకార పరపతి సంఘాలకు పరపతిని సమకూర్చాయి, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా సూచించిన రీతిగా ప్రతి వాణిజ్య బ్యాంకు క్రిందికి కొన్ని సంఘాలను అదనంగా తెచ్చేటట్లు చూడడానికి చర్య తీసుకోబడుతున్నది.

సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం క్రింద 1971-72 లో రూ. 360 లక్షల మేరకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకోబడినది. కాగా ప్యాకేజి ప్రాంతంలో సహకార కేంద్ర బ్యాంకులు 1971 మార్చి 1 వ తేదివరకు రూ. 159.50 లక్షల మేరకు రుణాలను ఇచ్చాయి. మార్పుచేసిన ప్యాకేజీ పథకం క్రింది ప్రాంతం (సాంద్ర వ్యవసాయ ప్రాంత కార్యక్రమం) లో గల సహకార కేంద్ర బ్యాంకులు 1970-71 లో రూ. 1,541.12 లక్షల మేరకు ఉత్పత్తి పరపతిని సమకూర్చాయి.

ఈ సంవత్సరం "సహకార పరపతి సంవత్సరం" గా పాటించి సహకార పరపతి రంగం సర్వతోముఖాభివృద్ధి నిమిత్తం సర్వవిధాల కృషిచేయడం జరుగుతున్నది.

## దీర్ఘ కాలిక పరపతి

ఆంధ్ర ప్రదేశ్‌లో భూమి తనఖా బ్యాంకింగు వ్యవస్థ సమాఖ్య సరళిలో పని చేస్తున్నది. రాష్ట్ర స్థాయిలో హైదరాబాదు ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు పని చేస్తున్నది. తాలూకా స్థాయిలో ప్రాథమిక భూమి తనఖాబ్యాంకులు దానికి అనుబంధించబడ్డాయి, మన రాష్ట్రములో 189 తాలూకా లుండగా 181 ప్రాథమిక భూమి

తనఖా బ్యాంకులు పనిచేస్తున్నాయి. ప్రతి తాలూకాకు ఒకటి చొప్పున ప్రాథమిక భూమి తనఖా బ్యాంకు ఏర్పాటు చేయాలన్న లక్ష్యం ఆచరణరీత్యా సిద్ధించినట్లేనని చెప్పవచ్చును. 1970-71 లో ఈ బ్యాంకులు రూ. 1977.30 లక్షల మేరకు రుణాలిచ్చాయి. (ఆంధ్ర ప్రాంతంలో రూ. 1,271.61 లక్షలు, తెలంగాణాలో రూ. 705.69 లక్షలు). భూమి తనఖా బ్యాంకులు ప్రతియేడు పంపిణీ చేస్తున్న రుణాల మొత్తం క్రమంగా 1962-63 లో రూ. 322.54 లక్షల నుండి 1970-71 లో రూ. 1,977.30 లక్షలకు పెరిగింది. 1970-71 లో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు మామూలు డిబెంచర్లలో రూ. 201.50 లక్షల పెట్టుబడిని పెట్టింది. ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు డిబెంచర్లలో పెట్టుబడిపెట్టే కార్యక్రమం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1971-72 లో దీర్ఘకాలిక రుణాల రూపంలో రూ. 170.00 లక్షలు, ప్రత్యేక అభివృద్ధి రుణాల రూపంలో రూ. 175.00 లక్షల మొత్తాలను పెట్టుబడి పెట్టగలదు.

## అగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషను పథకాలు

(i) ఆయకట్టు అభివృద్ధి పథకాలు :

బొంబాయిలోని అగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషను వద్ద లభ్యమయ్యే రీఫైనాన్సు సదుపాయాల మూలంగా లాభం పొందిన వాటిలో ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు దేశంలో మొట్టమొదటిది అని చెప్పవచ్చును.

1963 జులైలో కార్పొరేషన్ ఏర్పాటైన వెంటనే, బ్యాంకు, కొత్త ప్రాజెక్టుల క్రింద ఆయకట్టుదార్లకు దీర్ఘకాలిక అభివృద్ధి ఋణాలను సమకూర్చేందుకై వివిధ ప్రత్యేక అభివృద్ధి పథకాలను రూపొందించి, అమలు పరచడం మొదలు పెట్టింది. 1964-65 నుండి 1970-71 వరకు గల కాలంలో ఆ విధమైన 9 ఆయకట్టు అభివృద్ధి పథకాలను ఆ బ్యాంకు జయప్రదంగా అమలు పరచింది. దానివల్ల 2,96,582 ఎకరాల భూమికి ప్రయోజనం చేకూరింది. ఇప్పుడు యీ క్రింది నాలుగు ఆయకట్టు అభివృద్ధి పథకాలు అమలుపరచ్బబడుతున్నాయి.

| పథకం | అభివృద్ధి చేయవలసిన ఆయకట్టు (ఎకరాలు) లక్షలలో) | ఆర్థిక వినియోగం (రూపాయలు లక్షలలో) | 30-11-1970 వరకు పంపిణీ చేసిన మొత్తం (రూపాయలు లక్షలలో) |
|---|---|---|---|
| 1. నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ ఋణపథకం | 0.34 | 100.00 | 106.94 |
| 2. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవ ఋణపథకం | 0.71 | 355.00 | 173.74 |

| | | | |
|---|---|---|---|
| 3. తుంగభద్ర ఎగువకాలవ రెండవదశ | 0.21 | 78.09 | 78.02 |
| 4. పోచంపాడు ప్రాజెక్టు | 0.50 | 250.66 | 9.55 |

పై పథకాలకుతోడు బ్యాంకు నాలగవ ప్రణాళికా కాలంలో అమలు పర్చడం కోసం ఈక్రింది అయకట్టు అభివృద్ధి పథకాలను రూపొందించింది. అవి అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ పరిశీలనలో ఉన్నాయి.

| | | అభివృద్ధి చేయవలసిన ప్రాంతం (ఎకరాలు లక్షలలో) | ఆర్థిక వినియోగం (రూపాయలు లక్షలలో) |
|---|---|---|---|
| నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాల్గవ పథకం | .... | 0.23 | 115.16 |
| తుంగభద్ర ఎగుపకాలవ మూడవదశ పథకం | .... | 0.03 | 9.40 |

ఈ పథకాలను అమలు పర్చడంకోసం అవసరమైన నిధులను ఆరంభంలో ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకు అందజేస్తుంది. దరిమిలా అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషను ప్రభుత్వం డిబెంచర్లను కొనుగోలు చేయడం ద్వారా ఆ మొత్తాలను తిరిగి చెల్లిస్తాయి.

(ii) ప్రాంతం అభివృద్ధి పథకాలు :

ఆయకట్టు అభివృద్ధి పథకాలే కాకుండా దావులు త్రవ్వడం, పంపుసెట్లు నెలకొల్పడం ద్వారా చిన్నతరహా నీటిపారుదల సదుపాయాలు కల్పించడం కోసం అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ సహాయంతో ప్రాంతం అభివృద్ధి పథకాలుకూడ చేపట్టబడుతున్నాయి. చిన్నతరహా నీటిపారుదలను అభివృద్ధి పరచడం కోసం ఇప్పటి వరకు 75 ప్రాంతం అభివృద్ధి పథకాలను అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్‌కు పంపడం జరిగింది. ఈ పథకాల మొత్తం వ్యయం రూ. 32.34 కోట్లు, వీటిమూలాన 2.21 లక్షల ఎకరాలకు నీటిపారుదల సదుపాయం లభిస్తుంది. కార్పొరేషన్ ఇంత వరకు 53 పథకాలను మంజూరు చేసింది. వీటికి రూ. 21.69 కోట్లు వినియోగించబడుతుంది. (రూ. 10.14 కోట్ల వినియోగంతో కూడిన 29 పథకాలు ఆంధ్రప్రాంతానికి చెందినవి. రూ. 11.55 కోట్ల వినియోగంతో కూడిన మిగిలిన 24 పథకాలు తెలంగాణా ప్రాంతానికి చెందినవి).

8-1-1971 నుంచి ప్రారంభమై 2½ సంవత్సరాల కాలమునకు పైగా ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా నీటిపారుదల, భూమి అభివృద్ధి, క్షేత్రాల యంత్రాలు మొదలైన

వాటికోసం 24.1 మిలియను డాలర్లను ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ అభివృద్ధి సంఘం మంజూరు చేసింది. భారత ప్రభుత్వం, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థ, ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖాబ్యాంకు—ఇవి ప్రాజెక్టును అమలుపర్చడంలో బాధ్యత కలిగిన ఏజెన్సీలు.

(iii) ఉత్పాదక కార్యాలకోసం ఋణాలు :

ప్రత్యేక ఆయకట్టు, ప్రాంతం అభివృద్ధి పథకాలే కాకుండా బ్యాంకు, బావుల త్రవ్వకం పంపుసెట్లను నెలకొల్పడం, ట్రాక్టర్లను కొనుగోలు చేయడం మొదలైనటువంటి ఉత్పాదక కార్యాలకోసం మామూలు ఋణాలను ఇస్తుంది. ఈ కార్యాలకోసం 1968-69 లో రూ. 13.19 కోట్లు, 1969-70 లో రూ. 13.62 కోట్లు, 1970-71 లో రూ. 15.28 కోట్లు ఋణాలుగా జారీచేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఇదివరకటి అప్పులను తీర్చే నిమిత్తం ఋణాలను జారీ చేయడం నిలిపివేసింది.

## వాటా మూలధన విరాళం

ఆంధ్రప్రదేశ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు తగినంత అప్పుచేయు శక్తిని కలిగి ఉండడానికి వీలుగాను, తాత్కాలిక ఆర్థిక సహాయం క్రిందను ఇటీవల కాలం వరకు ప్రభుత్వం వాటా మూలధనం ఇస్తున్నది. ప్రభుత్వం ఇంతవరకు మొత్తం రూ. 106 లక్షలను విరాళంగా ఇచ్చింది.

ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల ఆంతరిక వనరులను పటిష్టం చేయడం కోసం వాటికి సంబంధించిన వాటా మూలధనంలో కూడ ప్రభుత్వం పాల్గొనాలని అఖిల భారత గ్రామీణ పరపతి సమీక్షా సంఘం సిఫారసు చేసింది. 1970-71లో 78 భూమి తనఖా బ్యాంకులకు రూ. 16.05 లక్షల విరాళం ఇవ్వబడింది. 1971-72లో 58 భూమి తనఖా బ్యాంకులకు రూ. 11.45 లక్షల మొత్తాన్ని ఇవ్వడానికి సంకల్పించబడింది.

## సహకార వ్యవసాయ సంఘాలు

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 2.50 కోట్ల వినియోగంతో దాదాపు 1,700 సహకార వ్యవసాయ సంఘాలను ప్రారంభించాలని సంకల్పించబడింది. రాష్ట్రంలో 657 సహకార వ్యవసాయ సంఘాలు వున్నాయి. తూర్పుగోదావరి జిల్లాలోని కోనసీమ ప్రాంతానికి చెందిన బృహత్ ప్రణాళిక క్రింద ప్రారంభించిన 147 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు, కృష్ణాజిల్లాలోని దివిసీమ ప్రాంతానికి చెందిన బృహత్ ప్రణాళిక క్రింద యీ సంవత్సరం ప్రారంభించిన 210 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు వీటిలో చేరి వున్నాయి.

తూర్పు గోదావరి జిల్లా కోనసీమ ప్రాంతంలోని ప్రభుత్వ లంక, బంజరు భూము

లలో 147 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు ప్రారంభించబడ్డాయి. వీటిలో 10,205 మంది సభ్యులు న్నారు. వీరు చెల్లించిన వాటా మూలధనం రూ. 2,55,436 ఇందులో రూ. 2.11 లక్షల ప్రభుత్వ వాటా మూలధన విరాళం చేరివుంది. ఈ సంఘాలు 12,652 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాయి. ఈ భూములు సంఘాలకు 10 ఏళ్ళ పాటు కౌలుకు ఇవ్వబడినాయి. ఈ ప్రాంతములో మరో 62 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలను ప్రారంభించాలని సంకల్పించబడింది. 124 సంఘులకు ఆర్థిక సహాయం క్రింద రూ. 11.11 లక్షల మొత్తం మంజూరు చేయబడింది.

కృష్ణా జిల్లా దివిసీమ ప్రాంతంలోని ప్రభుత్వ లంక బంజరు భూములలో 210 సహకార సమిష్టి వ్యవసాయ సంఘాలు ప్రారంభించబడినాయి. వీటిలో 4,282 మంది సభ్యులున్నారు. వీరి చెల్లించిన వాటా మూలధన విరాళం రూ. 1.08 లక్షలు. ఇందులో రూ. 0.42 లక్షల ప్రభుత్వ వాటా మూలధన విరాళం చేరిఉంది. వీటిలో 104 సంఘాల ఆధీనంలో 5,496.44 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని సంఘాలకు పదేళ్ళ కాలంపాటు కౌలుకివ్వడం జరిగింది. ఇంతవరకు ఈ సంఘాలకు రూ. 6.66 లక్షల మేరకు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది.

ప్రభుత్వ బంజరు భూములను. సేద్యార్హం చేయడానికిగాను కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద ఇంతవరకు 57 సహకార సంయుక్త వ్యవసాయ సంఘాలు ప్రారంభించబడినాయి. 66 సంఘాలను ప్రారంభించాలని సంకల్పించబడింది. 1971-72 సంవత్సరంలో ఈ పథకం క్రింద రూ. 4.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

ఈసహకార వ్యవసాయ సంఘాలపని వివరాలను పరిశీలించడానికిగాను ప్రభుత్వం శ్రీ జి. శివయ్య అధ్యక్షులుగా కొంతమంది ఇతర అధికారులు, అనధికారులతో (కొందరు శాసనసభ్యులతో సహా) సంఘాన్ని ఏర్పాటుచేసింది. ప్రస్తుతం ఆసంఘం ఈ పనిని నిర్వహిస్తున్నది.

## సహకార మార్కెటింగు

రాష్ట్రంలోని మార్కెటింగ్ సంఘాలు మూడు దశలలో—మండి లేదా తాలూకా, జిల్లా. రాష్ట్ర స్థాయిలందు నిర్వహించబడుతున్నాయి. ఆయా స్థాయిలలో 217 ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘాలు, 247 ప్రాథమిక సహకార సంఘాలు, 20 జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు, 47 ఏక సరుకు సంఘాలు, ఆంధ్రప్రదేశ రాష్ట్ర మార్కెటింగ్ సమాఖ్య ఒకటి పనిచేస్తున్నాయి.

## సహకార ప్రాసెసింగు యూనిట్లు

సహకార మార్కెటింగ్ సంఘాలు తమ సభ్యులు పండించు ఫలసాయాన్ని సమర్థవంతంగా మార్కెటింగు చేయగలగడానికీ, పరపతిని మార్కెటింగుతో జోడించే పథకాన్ని విజయవంతంగా అమలు పరచడానికీ, సభ్యుల ఫలసాయాన్ని వాస్తవంగా విక్ర

యించేందుకు ముందుగా ప్రాసెస్ చేయడం అవసరం. అందువల్ల సహకార మార్కెటింగు సంఘాలు తమ సభ్యుల ఫలసాయాన్ని ప్రాసెస్ చేయడానికిగాను బియ్యం మిల్లులు, వేరు శెనగ డికార్టికేటర్లు, ప్రత్తి మిల్లులు, నూనె మిల్లులు మున్నగునటు వంటి ప్రాసెసింగు ప్లాంట్లు ఎంతైనా అవసరం. 1971 మార్చి, 31 వ తేదీ వరకు, 144 బియ్యం మిల్లులు ఏర్పాటు కొరకు సహకార సంఘాలకు రూ. 300.58 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. ఇందులో తాడేపల్లి గూడెంలో ఒక అధునిక బియ్యం మిల్లు, ఒక పార్-బాయిలింగ్ యూనిటు, 19 వేరు శనగ డికార్టి కేటర్లు, 11 ఆయిలు ఎక్స్పెల్లర్లు, 5 ప్రత్తి జిన్నింగు యూనిట్లు, 2 పప్పు మిల్లులు, 3 ఇతర రకాల యూనిట్లు కూడా చేరి ఉన్నాయి. ఇవి 3 సంకర జాతి విత్తనాల ఉత్పత్తి అమ్మకం సంఘాల నిర్వహణ, అభివృద్ధికి ఆదనం సహాయము పొందిన ప్రాసెసింగు యూనిట్ల ఏర్పాటు క్రింద విధంగా వున్నవి :

| | సహాయము పొందినవి | స్థాపించినవి | స్థాపనలో వున్నవి | ఇంకను చేపట్టనివి |
|---|---|---|---|---|
| (ఎ) బియ్యం మిల్లులు | ....144 | 138 | 6 | — |
| (బి) వేరు శనగ డికార్టి కేటర్లు | ....19 | 19 | — | — |
| (సి) అయిలు ఎక్స్పెల్లర్లు | ....11 | 10 | 1 | — |
| (డి) ప్రత్తి జిన్నింగు యూనిట్లు | .... 5 | 5 | — | — |
| (ఇ) పప్పు మిల్లులు | .... 2 | 2 | — | — |
| (ఎఫ్) చెఱకు గానుగలు | .... 2 | 2 | — | — |
| (జి) జనపనార బేళ్ళ ప్రెస్సులు | .... 1 | 1 | — | — |
| (హెచ్) పార్ బాయిలింగ్ యూనిట్లు | ....1 | — | — | 1 |
| | 185 | 177 | 7 | 1 |

విజయవాడలో ఆంధ్రప్రదేశ, సహకార సంఘాల మార్కెటింగ్ ఫెడరేషను లిమిటెడుచే రూ. 20.21 లక్షల పెట్టుబడి వ్యయంతో 25 నుంచి 30 టన్నుల శక్తిగల తవుడునుండి ఆయిలు తీసే ఫ్యాక్టరీ స్థాపింప బడుచున్నది. ఇంతవరకు రూ, 12.00 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వబడింది, నిర్మాణం కొనసాగుచున్నది.

## సహకార నిల్వలు

ప్రాసెసింగును అభివృద్ధి పరచడానికి, తగినన్ని నిల్వ సౌకర్యాలు అవసరం. రాష్ట్రంలో 1,144 గిడ్డంగుల నిర్మాణాన్ని చేపట్టేందుకు సహకార సంఘాలకు, ఇంత

వరకు రూ. 190.14 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. 897 గిడ్డంగులు నిర్మించ బడ్డాయి. మిగిలిన వాటికి సంబంధించిన పని కొనసాగుచున్నది. ఈ మొత్తం గిడ్డంగుల నిల్వచేసే శక్తి షుమారు 2.16 టన్నులు.

## రాష్ట్ర వాటా మూలధనం విరాళం

సహకార మార్కెటింగు సంఘాల ఆర్థిక పరిస్థితిని, వాటి రుణసేకరణ శక్తిని పెంపు చేసేందుకు, ప్రభుత్వం వాటికి మ్యాచింగు పద్ధతి మీద వాటా మూల ధన విరాళాన్ని ఇస్తూవున్నది. అది ఆంధ్ర ప్రాంతంలో 1:1 నిష్పత్తిలో, తెలంగాణా ప్రాంతానికి 3:1 నిష్పత్తిలోను వుంటుంది. 1971 మార్చి, 31 వ తేదీ వరకు వివిధ ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలకు, జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు ఫెడరేషనుకు వాటా మూలధనం విరాళం క్రింద ప్రభుత్వం రూ. 69.76 లక్షల మొత్తాన్ని విరాళంగా ఇచ్చింది.

## ధాన్యపు సేకరణ

ధాన్యం కొనుగోలు చేసే కార్యక్రమంలో 1970-71 వ సంవత్సరంలో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు ఫెడరేషనును భారత ఆహార సంస్థ ఏజెంటుగా నియమించడం జరిగింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఫెడరేషను అనేక ప్రాథమిక సహకార సంఘాలకు సహాయం చేస్తుంది. సహకార సంఘాలు రాష్ట్రంలో 149 కొనుకోలు కేంద్రాలను తెరచినవి. రూ. 2.25 కోట్ల విలువగల 44,600 టన్నుల ధాన్యం సేకరించింది. ఇందుకుగాను, భారత ఆహార సంస్థ, ప్రభుత్వ హామీతో సేకరణకుగాను ఫెడరేషనుకు రూ. 2.00 కోట్లు అడ్వాన్సుగా ఇచ్చింది.

## సహకార మార్కెటింగు సంఘాలద్వారా రసాయనిక ఎరువుల పంపిణీ

డీలర్లు, సంస్థలకు వుంచిన కోటానుండి ఎరువుల నిల్వలు విడుదల చేయుటకు సంబంధించి భారత ప్రభుత్వ ఆదేశాలలో జరిగిన మార్పులదృష్ట్యా కన్సయిన్‌మెంటు క్రెడిట్ ప్రాతిపదికమీద సహకార సంఘాలకు రసాయినిక ఎరువుల కొనుగోలు, పంపిణీలకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రభుత్వ 1970 వ సంవత్సరంలో పునరుద్ధరించింది.

(1) కన్సయిన్‌మెంటు-క్రెడిట్ ప్రాతిపదికపై సహకార సంఘాలకు రసాయనిక ఎరువుల సరఫరా పథకాని రద్దుచేయడానికి ఆదేశించింది.

(2) మంచి రికార్డుగల జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు, అవి దరఖాస్తు చేసుకున్న విధంగా రసాయనిక ఎరువులు కేటాయించబడాలి.

(3) సహకార సంఘాలు, సహకార కేంద్ర బ్యాంకులు, షెడ్యూల్డు బ్యాంకుల

నుండి రుణాలు పొందవలసి వుంటుంది.

(4) లాభాన్ని, మంచి రికార్డువున్న జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు ఇవ్వాలి.

(5) జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు చేసే సరఫరాలు, షెడ్యూల్డు బ్యాంకులు లేక సహకార కేంద్ర బ్యాంకులనుండి క్రెడిటు పత్రం సమర్పణపై 45 రోజులపాటు నిలిపియుంచబడిన చెల్లింపు ప్రాతిపదిమీద చేయబడాలి. నిల్వలకు ఇండెంటు పెట్టిన సమయంలో ఎరువుల విలువలో 2½ శాతం హామీగా జిల్లా సహకార మార్కెటింగు సంఘాలనుంచి ముందుగానే వసూలు చేయబడుతుంది.

ఇప్పుడు, 1971 ఖరీఫ్ పంటనుంచి ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషను పంపిణీని చేపట్టిన శ్రీకాకుళం, విశాఖపట్నం, కడప, వరంగల్లు, హైదరాబాదు జిల్లాలు తప్ప మిగతా జిల్లాలన్నిటిలోను జిల్లా సహకార మార్కెటింగు సంఘాలే రసాయనిక ఎరువులను పంపిణీ చేస్తున్నవి. పైన తెలిపిన 5 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు సక్రమంగా పని చేయడంలేదు.

1970-71 వ సంవత్సరంలో లాభం క్రింద జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రూ. 30.00 లక్షలు అందజేసింది. సదరు మొత్తంనుండి రూ. 10.00 లక్షలు ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు ఫెడరేషనుకు, మిగిలింది జిల్లా సహకార మార్కెటింగు సంఘాలకు, రసాయనిక ఎరువుల కొనుగోలు నిమిత్తం, సహకార కేంద్ర బ్యాంకులు లేక షెడ్యూల్డు బ్యాంకులనుండి ఆర్థిక సహాయం పొందేందుకు మంజూరు చేయబడింది.

ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కార్పొరేషనులో రాష్ట్రంనుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సహకార సంస్థల తరపున వాటా మూల ధనం క్రింద పెట్టుబడి పెట్టేందుకుగాను ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర సహకార మార్కెటింగు ఫెడరేషనుకు 1970-71 సంవత్సరంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రూ. 9.895 లక్షలు మంజూరు చేసింది.

జిల్లా సహకార మార్కెటింగు సంఘాలు, 1970-71 సంవత్సరంలో ఎరువులను యీ క్రింది మొత్తాలలో తీసుకొని పంపిణీ చేశాయి :

| | పరిమాణం (మెట్రిక్ టన్నులలో) | విలువ (లక్షల రూపాయలలో) |
|---|---|---|
| 1. స్వీకరించిన నిల్వలు .... | 20,564 | 136.26 |
| 2. పంపిణీ చేసిన నిల్వలు .... | 1,13,199 | 721.40 |

ప్రస్తుతం 52,261 మెట్రిక్ టన్నుల పరిమాణం ఉన్నది. దీని విలువ రూ. 380.48 లక్షలు. ఇది జిల్లా సహకార మార్కెటింగు సంఘాలువద్ద ఉన్నది.

## వినియోగదారుల సహకార స్టోర్లు

ధరలను అదుపులో పెట్టడానికి, భారత ప్రభుత్వం సమకూర్చిన ఆర్థిక సహాయం తో మన రాష్ట్రప్రభుత్వం అనేక చర్యలను తీసుకున్నది. ఇందుకోసం నగరాలు, పట్టణ, పట్టణ సదృశ్య ప్రాంతాలలో వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయటం జరిగింది. 1-7-1971 తేదీనాటికి రాష్ట్రంలో 24 సహకార కేంద్ర స్టోరులు ఉన్నాయి. హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలు, విశాఖపట్నం, కర్నూలు, గుంటూరు, విజయవాడ, వరంగల్లులలో శాఖీయ స్టోర్లు (డిపార్టుమెంటల్ స్టోర్లు) స్థాపింప బడ్డాయి. కాకినాడలోని డిపార్టుమెంటల్ స్టోర్సు ఇటీవల ప్రారంభించబడినది. రాజ మండ్రిలోని డిపార్టుమెంటల్ స్టోర్సు త్వరలోనే పనిచేయడం ప్రారంభిస్తుందని ఆశించ బడుతున్నది.

రాష్ట్రంలో 24 ప్రభుత్వోద్యోగుల వినియోగదారుల సహకార సంఘాలు ఉన్నాయి. ఇవి కృష్ణాజిల్లా విజయవాడలో ఒకటి. (క్రొత్తగా ఏర్పడిన ఒంగోలు జిల్లా మినహా యించి) 20 జిల్లా ప్రధాన కార్యస్థానాలలో ఒక్కొక్కటి వంతున ఉన్నాయి. ఇవిగాక జంటనగరాలలోని ప్రభుత్వోద్యోగుల కాలనీలలో మూడు స్టోర్సు ఉన్నాయి.

ప్రభుత్వోద్యోగుల వినియోగదార్ల సహకార స్టోర్లలో జిల్లా పరిషత్తులు, పంచా యితీ సమితులు, మున్సిపాలిటీలలోని ఉద్యోగులుకూడా సభ్యులుగా చేర్చుకోబడ్డారు. బ్లాకు స్థాయిలోనూ, తాలూకా స్థాయిలోనూ ఉద్యోగుల వినియోగదార్ల స్టోర్ల నిర్వహణ గిట్టుబాటుగా వుండగల పక్షంలో వాటి ఏర్పాటును ప్రోత్సాహించడంకోసం ఆదేశాలు కూడా జారీ చేయబడ్డాయి. 2.97 లక్షల సభ్యులతోటి 797 ప్రాథమిక వినియోగదార్ల సహకార స్టోర్లు వున్నాయి. రాష్ట్రంలో 300 లేక అంతకు ఎక్కువ మంది కార్మికులు పనిచేసే పారిశ్రామిక సంస్థలు అన్నిటిలోను వినియోగదార్ల సహకార స్టోర్లు ఏర్పాటు చేయబడ్డాయి. వాటా మూల ధనం, నిర్వాహణ మూల ధనం. యాజమాన్యపు సబ్సిడి మున్నగు రూపాలలో ఆర్థిక సహకారం అందజేయవలసిందిగా యాజమాన్య వర్గాలను కోరడం జరిగింది. ఇంతవరకు పారిశ్రామిక సంస్థలలో 88 వినియోగదార్ల సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి.

## గ్రామీణ ప్రాంతంలో వినియోగ వస్తువుల పంపిణీ

ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకంయొక్క లక్ష్యా లను అనుసరించి, దేశం మొత్తంమీద ధరల స్థాయిని నిలకడమీద వుంచే ప్రయత్నం లో ఒకానొక భాగంగా గ్రామీణ ప్రాంతాలలో వినియోగ కార్యకలాపాలను సహకార ప్రాతిపదికమీద నిర్వహించవలసి ఉన్నది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వినియోగ సామగ్రిని మార్కెటింగు సంఘాలు, గ్రామీణ పరపతి సంఘాలు పంపిణీ చేస్తున్నాయి.

ఈ కార్యం నిమిత్తం మార్కెటింగు సంఘాలు నియమించిన అదనపు సిబ్బం

దికి అయ్యే వ్యయాన్ని భరించడంకోసం, వాటికి మూడేండ్లపాటు రూ. 5,000 సబ్సిడీ అందజేయబడుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ సామగ్రి యొక్క పంపిణీ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించడంకోసం, ఈ సంఘాల వాటా మూలధనాన్ని పటిష్ఠవంతం చేయడానికై వాటికి వాటా మూలధనం సమకూర్చడం జరిగింది. కేంద్ర వినియోగదార్ల స్టోర్లలో, ప్రాథమిక సహకార మార్కెటింగు సంఘాలను విలీనం చేయడంద్వారా, పట్టణ వినియోగదార్ల స్టోర్లకు గ్రామీణ వినియోగ కార్యకలాపాలకు నడుమ పటిష్ఠవంతమైన అనుబంధాన్ని నెలకొల్పడం కోసం తగు చర్యలుకూడా తీసుకోబడుతున్నాయి.

## సమాజంలోని బలహీన వర్గాల సముద్ధరణ

పట్టణ ప్రాంతాలలో సమాజానికి ఉపయోగకరంగా వుండే టాక్సీ డ్రయివర్లు, రిక్షాలు లాగేవారు, మున్నగు సమాజంలోని బలహీన వర్గాలయొక్క సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం సహకార సంఘాలు రిజిష్టరు చేయబడ్డాయి. వానికి రుణాలు, సబ్సిడీలు, వాటా మూలధనానికి విరాళం మున్నగు రూపాలలో ఆర్థిక సహాయం చేయబడింది.

## టాక్సీ డ్రయివర్ల సహకార సంఘాలు

పట్టణ ప్రాంతాలలో టాక్సీ డ్రయివర్లకు సహాయం చేసే వుద్దేశంతో టాక్సీ డ్రయివర్ల సహకార సంఘాలను ఏర్పాటు చేసే పథకం ఒకటి 1964-65 లో చేపట్టబడి నాలుగు సంఘాలు ఏర్పాటుచేయబడ్డాయి. ఈ సంఘాలు టాక్సీలు కొనుగోలు చేయటానికి, షెడ్డులు నిర్మించుకోడానికి రుణాలు, వాటా మూలధనం, సబ్సిడీ రూపాలతో ప్రభుత్వం 1968-69 వరకు మొత్తం రూ. 9.33 లక్షల పైగాన్ని సహాయం చేసింది. ఈ సంఘాలు ఎక్కువమంది సభ్యులకు ఎక్కువసేవ చేయడం కోసం సహకార పరిధిలోనికి 500 మంది టాక్సీడ్రయివర్లను తీసుకురావడం కోసం 1969-70 లో ఒక బృహత్తర ప్రణాళిక రూపొందించబడింది. 1969-70 లో 90 టాక్సీలు కొనుకోలు చేయబడ్డాయి, ఈ 90 టాక్సీలకు అయ్యే వ్యయంలో 10% భరించడం కోసం ప్రభుత్వం రూ. 2.55 లక్షలు మంజూరు చేసింది, వాటా మూలధనం క్రింద ఒక్కొక్క సభ్యుడు రూ. 1,000 చెల్లిస్తాడు. ఈ 90 వాహనాలకు సంబంధించిన 85% వెల క్రింద స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా రూ. 17.16 లక్షలు మంజూరు చేసినది. ఈ 90 బండ్లు పనిచేస్తున్నాయి. ఈ బండ్లను సభ్యులకు అద్దె కొనుగోలు పద్ధతిమీద కేటాయించడం జరిగింది.

1970-71 లో మరి 100 బండ్లకు సంబంధించిన 10% వెల క్రింద ప్రభుత్వం రూ. 2.80 లక్షలు మంజూరు చేసింది. తమ 85% వాటా క్రింద రుణాన్ని సమకూర్చవలసిందిగా స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాను కోరడం జరిగింది. 1971-72 లో రూ, 39 లక్షల ఖర్చుతోటి మరి 150 టాక్సీలను కొనుగోలు చేయడం కోసం

ప్రభుత్వం రూ. 3.90 లక్షల సహాయం చేయటానికి సంకల్పించింది.

## రిక్షా లాగేవారి, ఆటోరిక్షా డ్రయివర్ల సహకార సంఘాలు

రిక్షా లాగేవారి సహకార సంఘాలు మొట్టమొదటిసారిగా 1962-63 లో ఏర్పాటు చేయబడ్డాయి. అప్పటినుంచి 23 రిక్షాలు లాగేవారి సంఘాలు రిజిష్టరు చేయబడ్డాయి. ఇంతవరకు 20 సంఘాలకు రూ. 8.70 లక్షల మేరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.

బర్మా నుంచి స్వదేశానికి వచ్చిన వారితో ఏర్పడిన విశాఖపట్నంలోని ఆటో రిక్షా డ్రయివర్ల సహకార సంఘానికి 1968-69 లో ఋణం, వాటా మూలధనం, సబ్సిడీ రూపంలో రూ. 70,000 మంజూరు చేయబడింది. ఆటో రిక్షా డ్రయివర్లు అందరిని సహకార పరిధిలోనికి తీసుకొని రావటానికి ఒక బృహత్తర ప్రణాళిక రూపొందించబడింది. ఈ బృహత్తర ప్రణాళిక మొదటి దశలో 200 ఆటోరిక్షాల యొక్క 10% వెలను భరించడం కోసం ప్రభుత్వం 1969-70 లో రూ. 1.80 లక్షల ఋణం మంజూరు చేసింది. బండ్ల యొక్క 85% వెలను హైదరాబాదులోని స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా భరిస్తుంది. పోతే సభ్యుడు తన వాటా మూలధనం క్రింద రూ. 500 లు మాత్రమే చెల్లిస్తాడు. 200 ఆటోలను విడుదల చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

హైదరాబాదు లోని రెండు సంఘాలకు టాక్సీల కోటా నుంచి రాష్ట్ర ప్రభుత్వం 15 ఆటోలను విడుదలచేసింది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఈ సంఘాలకు 106 ఆటోలను విడుదలచేసింది. ఇందులో మొత్తం 55 బండ్లు పనిచేస్తున్నాయి. 55 బండ్ల వెలలో 85% ను స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా భరించింది. పోతే ఈ 55 బండ్ల వెలలోను 10% రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కొక్క సభ్యుడు తన వాటా మూలధనం క్రింద రూ. 500 మాత్రమే చెల్లించారు. ఈ బండ్లను అద్దె కొనుగోలు పద్ధతి మీద కేటాయించడం జరిగింది.

బండ్ల వెలలో 10 శాతం క్రింద ఒక లక్ష రూపాయిల మొత్తంతో 1971-72 లో యింకా 100 ఆటోరిక్షా డ్రైవర్లకు సహాయం చేయడానికి సంకల్పించబడింది.

## రజకుల సహకార సంఘాలు

రజకుల సహకార సంఘాల యేర్పాటుకు పథకం 1964-65 లో మొదటిసారిగా ప్రవేశ పెట్టబడింది. ఇంతవరకు 11 సంఘాలు రిజిష్టరు చేయబడినాయి. 6 సంఘాలకు రూ. 1.08 లక్షలమేరకు ఆర్థికసహాయం మంజూరు చేయబడింది. 1971-72 లో రజకుల సహకార సంఘాలకు రూ. 0.10 లక్షల మొత్తం సమకూర్చడానికి ప్రతిపాదించబడింది.

## ముద్రణ సంఘాలు,

1964-65 నుంచి, 12 సహకార ముద్రణ సంఘాలు రిజిష్టరు చేయబడినాయి.

ఋణం, పెట్టుబడి వాటామూలధనం, విరాళం, నిర్వహణ సబ్సిడీకిగాను యింతవరకు రూ. 2.12 లక్షల మేరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది. నిర్వహణ సబ్సిడీకిగాను 1970-71 లో విజయనగరంలోని ఒక ముద్రణ సంఘానికి రూ. 1,000 ల మొత్తం మంజూరు చేయబడింది. 1971-72 లో ముద్రణ సంఘాలకు సహాయం చేయడానికి రూ. 1.00 లక్ష మొత్తం కేటాయించడానికి ప్రతిపాదించబడింది.

## అనాథలు, వితంతువులు మున్నగువారికోసం సహకార సంఘాలు

1971-72 లో రూ. 3.60 లక్షల మొత్తంతో అనాథలకు, వితంతువులకు, వికలాంగులకు సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించబడింది.

## శ్రామిక సహకార సంఘాలు

తగు వేతనాలపై కూలిపనివారు నియమించబడగల పనుల నిర్వహణకోసం కంట్రాక్టులను సంపాదించడంద్వారా, సమాజంలో అధికసంఖ్యలో వున్న బడుగు వర్గాలలోని శ్రామికుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి శ్రామిక సహకార సంఘాల కార్యక్రమం రూపొందించబడింది. శ్రామికులకు తగు వేతనాలను యివ్వడానికి, కంట్రాక్టర్లకు ఇప్పుడు లాభంగా వస్తున్న మొత్తాన్ని శ్రామికులకు ప్రభుత్వానికి లభ్యమయ్యేలా చేయడానికి పబ్లిక్ వర్క్స్ నిర్వహణలో వున్న కంట్రాక్టు పద్ధతిని క్రమంగా మార్చివేయడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది.

గుంటూరు జిల్లాలోని ప్రాథమిక శ్రామిక కంట్రాక్టు సహకార సంఘాల కార్యకలాపాలను సమన్వయీకరించడానికి, పథకాన్ని సమర్థవంతంగా అమలుపరచడానికి వీలుకల్పించే నిమిత్తం మాచర్లలో ప్రధాన కార్యాలయంగల శ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఒకటి రిజిస్టరు చేయబడింది. రూ 0.33 లక్ష సభ్యత్వంతోను, రూ. 5.66 లక్షల చెల్లించిన వాటామూలధనంతోను హైదరాబాదు, కర్నూలు, వరంగల్లు, మాచర్లలోని 4 సమాఖ్యలు కాక, 488 ప్రాథమిక పనివారల సహకార సంఘాలు వున్నాయి. 1971-72లో క్రొత్త సంఘాల యేర్పాటుకు ప్రతిపాదించబడుతున్నది. గుంటూరు జిల్లాలోని పైలెట్ సిబ్బందిపై వ్యయానికిగాను రూ. 0.20 లక్ష నిర్వహణ సబ్సిడీ క్రింద రూ. 20 లక్ష కేటాయింపుకు 1971-72కు ప్రతిపాదించబడింది.

## సామూహిక జీవిత భీమా పథకం

సహకార సంఘాల సభ్యులకు, ఉద్యోగులకు సాంఘిక భద్రతను చేకూర్చే ఉద్దేశంతో సహకార సంఘాల రిజిస్ట్రారు భారత జీవితభీమా సంస్థ సహకారంతో నాలుగు సామూహిక జీవితభీమా పథకాలు రూపొందించారు. అవి—

1. ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార గృహనిర్మాణ సమాఖ్యనుండి ఋణ గ్రహీతలకు సామూహిక జీవితభీమా పథకం :

2. టాక్సీ, ఆటోరిక్షా యజమానుల సంఘాలనుండి ఋణగ్రహీతలకు తప్పనిసరి తనఖా విడుదల భీమా.

3. సహకార రంగంలోని ఉద్యోగులకు తప్పనిసరి సామూహిక గ్రాట్యుయిటీ జీవితభీమా పథకాలు.

4. ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార తనఖా బ్యాంకునుండి ఋణగ్రహీతలకు స్వచ్ఛంద తనఖా విడుదల భీమా పథకం.

మొదటి పథకం క్రింద గృహనిర్మాణ సంఘాలనుండి ఋణములను తీసుకునే సభ్యులందరూ ఈ పథకంలో చేరతారు. అందువలన అప్పు చెల్లించు కాలములో సభ్యులు చనిపోవడం జరిగితే, వారి కుటుంబ సభ్యులకు గృహనిర్మాణ ఋణభారం వుండదు. అటువంటి సందర్భంలో జీవితభీమా సంస్థ మిగిలిన ఋణమును సమాఖ్యకు తిరిగి చెల్లించవలసి వుంటుంది.

రెండవ పథకం క్రింద, ప్రభుత్వంచేత, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియాచేత సమ కూర్చబడిన నిధులనుండి సహకార సంఘాలచే అద్దె కొనుగోలు పద్ధతిపై టాక్సీలను పొందిన ప్రతి టాక్సీడ్రైవరూ, స్వల్ప భీమా ప్రీమియం చెల్లిస్తారు. ప్రమాదం, లేక చనిపోవటం జరిగినపుడు సభ్యుని పేర మిగిలివున్న ఋణ మొత్తాన్ని జీవితభీమా సంస్థ అ సంఘానికి చెల్లిస్తుంది. దీనివలన చనిపోయినవారి న్యాయరీత్యా వారసులకు ఋణమును తిరిగి చెల్లించు భారం వుండదు. తమ సభ్యులందరి తరఫున సంఘాలు మొదటి ప్రీమియంలను చెల్లిస్తాయి.

మూడవ పథకం, సహకార సంఘాల ఉద్యోగులకు పదవీ విరమణ మొదలైన సందర్భములలో సకాలంలో గ్రాట్యుయిటీ చెల్లించే నిమిత్తం జీవితభీమా సంస్థచే రూపొందించబడింది. దీనివల్ల ఇప్పటివరకూ గ్రాట్యుయిటీ నిధులను ఏర్పరచని సహకార సంఘాలకు సహాయం లభిస్తుంది.

నాలుగవ పథకం, భూమి తనఖా బ్యాంకుల ఋణగ్రహీతలయొక్క న్యాయ సంబంధమైన ప్రతినిధులకు సహాయపడుతుంది. ఋణం పూర్తిగా చెల్లించకముందే ఋణగ్రహీతలు చనిపోయిన యెడల, మిగిలిన బాకీ జీవితభీమా సంస్థ చెల్లించగలదు.

సహకార సంఘాల సభ్యులకు, వారి కుటుంబాలకూ ఈ పథకాలు ఎంతో సహాయ పడగలవని ఆశించబడుతున్నది.

## సహకార విద్య, శిక్షణ

(1) శాఖీయ, అనధికార ప్రైవేట్ వ్యక్తుల శిక్షణ :- సహకారోద్యమం విజయవంతం కావటానికి సహకార సంఘాలలో పనిచేసే సిబ్బందికి తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించటానికి సహకార శిక్షణ, విద్య ఎంతో అవసరం. జూనియర్ సహకార అభ్యర్థులకు బేసిక్ శిక్షణను ఇవ్వటానికి రాష్ట్రంలో నాలుగు జూనియరు సహకార శిక్షణ కేంద్రాలున్నాయి. హైదరాబాదు, రాజమండ్రి, విజయవాడ, అనంత పురంలలో వున్న ఈ నాలుగు శిక్షణ కేంద్రాలు ప్రతి సంవత్సరం జులై ఒకటవ తేదీ

నుండి తరువాత సంవత్సరం మే 31 వరకు 11 మాసాలపాటు కోర్సును నడుపుతున్నాయి. ఈ నాలుగు శిక్షణ కేంద్రాలుగాక నేరుగా ఉద్యోగాలలో చేర్చుకోబడిన శాఖలోని జూనియరు ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ ఇవ్వడానికి హైదరాబాదులో కేంద్ర సహకార సంస్థకూడ ఉన్నది. 1970-71 వ సంవత్సరంలో 810 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు.

(2) సభ్యుల విద్యాపథకం :- ఈ సభ్యుల విద్యాపథకం హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్‌చే అమలు జరుపబడుచున్నది. రాష్ట్రంలో 60 సంచార యూనిట్లు ఉన్నాయి. ఒక్కొక్క యూనిటు ఒక శిక్షకుని అజమాయిషీ క్రింద పనిచేస్తున్నది. ఈ విద్యా శిక్షకులు సభ్యులకు, కార్యవర్గ సభ్యులకు, స్థానిక నాయకులకు సహకారం గురించి బోధిస్తారు. ఇంకా ఉపయోగకరంగా ఉండేందుకై ఈ పథకం సవరించబడింది.

## ఉద్యోగవసతి, ఉత్పత్తి సాధించే సహకార సంఘాలు

ప్రస్తుతం విద్యావంతుల నిరుద్యోగం చాల ఎక్కువగా ఉన్నది. దీన్ని ఎదుర్కొనడానికి వివేకవంతము, శక్తివంతమైన మార్గము లాలోచించాలి. ఈ లక్ష్య సాధనలో సహకార సంఘాలుకూడ తమ పాత్ర తప్పక నిర్వహించాలి. సాంకేతిక విద్యాభివృద్ధితో సమంగా పారిశ్రామికాభివృద్ధి జరుగలేదు. చాలమంది సాంకేతికజ్ఞులు కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. ఎక్కువ సంఖ్యలోగల వీరికి ఉద్యోగాలివ్వటం ప్రభుత్వానికి, ఇతర యజమానులకు సాధ్యం కానందున స్వయంః ఉద్యోగముద్వారా భృతి సమకూర్చడానికి ప్రయత్నాలు జరగాలి. ప్రభుత్వ ఏజన్సీచే మార్గదర్శకత్వము వహించబడి, ఈ ముఖ్యమైన సాంఘిక కార్యక్రమ దృష్టిగల ఏజెన్సీ ఆర్థిక పుష్టి కల్గించినట్లయితే సహకార సంఘాలకు సాయంచేసే వీలుంటుంది. అట్టి సహకార సంఘాలలో ఒకే విధమైన నేర్పరితనం గల వ్యక్తులవసరంలేదు. సమర్థవంతమైన కార్యచరణ సమూహాలు ఏర్పరచడానికి వివిధమైన నేర్పరితనం గలవారిని, తెలివి తేటలుగల సభ్యులను కూడ గట్టవలసిన ఆవసరమున్నది. దీన్ని విశదీకరించాలంటే, నిరుద్యోగులైన మెరైన్ ఇంజనీర్లు, రిఫ్రజరేషన్ నిపుణుడు, మత్స్య పరిశ్రమ నిపుణుడు, కేనింగు నిపుణుడు. నిరుద్యోగి అయిన ఓడ కెప్టెను సభ్యులుగాగల సంఘానికి చేపలు పట్టే ట్రాలరు సరఫరా చెయ్యాలి. వీరందరిని కూడగట్టవలసిన బాధ్యత మార్గదర్శక ఏజన్సీది. అట్టి వ్యక్తులు ట్రాలరు యజమాన్యం కల్గి ఉండుటయే కాకుండా దానిపైనుండే ఉద్యోగాలను వారు నిర్వహిస్తారు, అట్టి పథకం జీతాలు, లాభాలుకూడా కల్పిస్తుంది. అదే విధంగా పబ్లిక్ రంగ సంస్థల ఉత్పత్తులకు ఏజన్సీలను నిరుద్యోగులైన పట్టభద్రుల, సాంకేతికజ్ఞుల సంఘాలకు ఇవ్వవలెను.

ఆంధ్రప్రదేశ్‌లోని సహకారశాఖ పరిశ్రమలు, మత్స్యశాఖ, పశు సంవర్ధన, పాల కమీషనరుశాఖ వారిని క్రొత్త బలహీన వర్గాలైన నిరుద్యోగులైన విద్యావంతులకు సాయంచేసే ఉద్దేశంతో అట్టి సహకార సంఘాలు స్థాపించే అవకాశాలగూర్చి సంప్రదిస్తోంది,

పరిశీలనలో ఉన్న కొన్ని పథకాలు :

| | | |
|---|---|---|
| 1. | నాన్-మెట్రిక్యులేట్లకు .... | .... యంత్రాలు అమర్చిన లాగుడు బండ్ల సరఫరా. |
| 2. | రిక్షాలు తొక్కటం లేక ఇతర చిన్న చిన్న పనులు చేసే మెట్రిక్యులేట్లకు | .... ఆటో రిక్షాలు లేక 3 చక్రాల పికప్ వాన్ల సరఫరా. |
| 3. | ఆటో ఇంజనీరింగులోను, ఎలక్ట్రికల్ ఇంజనీరింగులోను, మెకానికల్ ఇంజనీరింగు మున్నగు వాటిలో లైసెన్సు పొంది నిరుద్యోగులుగా వున్నవారు. | .... వర్కు షాపులు, మిని బస్సులు. |
| 4. | సాంకేతిక పట్టభద్రులు | .... వారిపై పుణ్యము పయోగపడే పరిశ్రమలు, |
| 5. | వ్యవసాయ, పశు సంవర్థక పట్టభద్రులు | .... భూమి కేటాయింపు, కోళ్ళ పరిశ్రమ, పందుల పెంపకం, పాల పథకాలతోసహా సాంద్ర వ్యవసాయానికి మొత్తం సహాయం. |
| 6. | మత్స్య పరిశ్రమ. ఇతర అనుబంధ పరిశ్రమలలో నిపుణులు. | .... చేపలుపట్టే ట్రాలరు. |

దీని ఉద్దేశమేమిటంటే ఉత్పత్తి సాధన సహకార సంఘాలన్నింటిని ఒక సమాఖ్యగా ఏర్పరచి జీవితభీమా సంస్థ. ఆర్థిక సంస్థలు మున్నగు వాటినుంచి సహాయం కోరటం.

## శాఖ పునర్వ్యవస్థీకరణ, పాలనావ్యవస్థ

1-7-1970 నుండి సహకారశాఖ పాలనావ్యవస్థ పునర్వ్యవస్థీకరించబడింది. ఈ క్రొత్త వ్యవస్థలో ప్రతి తాలూకా కార్యస్థానంలోగల సహకార సంఘాల సబ్ రిజిష్ట్రారు తాలూకా సహకార సంఘ అధికారి అని పిలువబడుతారు. డివిజను స్థాయిలో (రెవిన్యూ డివిజను) గల సహకార సఘాంల డిప్యూటీ రిజిష్ట్రారు డివిజనల్ సహకార సంఘ అధికారి అని పిలువబడతారు. జిల్లా స్థాయిలోగల సహకార సంఘాల ప్రత్యేక తరగతి డిప్యూటీ రిజిష్ట్రారు జిల్లా సహకార సంఘాల అధికారి అని పిలువబడతారు. వ్యవస్థ ఈ విధంగా పునర్వ్యవస్థీకరించిన తదుపరి రాష్ట్రంలో సహకార రంగంలోని వివిధ రంగాలలో గణనీయమైన అభివృద్ధి కన్పించింది. సహకార రంగంలో ప్రభుత్వ విధానాలను ప్రత్యేకంగా సంఘంలో బలహీన వర్గాలవారికి తగినంత ఋణాలు

సకాలంలో అందజేసే అంశాన్ని జిల్లా స్థాయిలోని అధికారులకు తెలియచెప్పేందుకై 1971, సెప్టెంబరులో అన్ని జిల్లాల సహకారశాఖ అధికారుల సమావేశం జరపాలని తలపెట్టబడింది.

## సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలు, పేదరైతుల, వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థలు

భారత ప్రభుత్వం రెండు పథకాలను ప్రతిపాదించింది. అందులో ఒకటి సన్నకారు రైతుల అభివృద్ధి నిమిత్తం. రెండవది పేదరైతుల. వ్యవసాయ కూలీల అభివృద్ధి నిమిత్తం పనిచేస్తాయి.

ఈనాడు సన్నకారు రైతులకు వ్యవసాయం అర్థికంగా గిట్టుబాటుగాలేదు. అది వారికి తగిన జీవనాధారం సమకూర్చలేకపోతున్నది. అయితే వారి పొలాలకు కొన్ని అభివృద్ధి పనులు జరిగినట్లయితే, మేలురకం ఎరువులు సాంకేతిక పద్ధతులు ఉపయోగించి వారు అధిక దిగుబడినిచ్చే రకాలలో సాంద్ర సేద్యం చేసినట్లయితే వారికి పరపతిపొందే స్తోమతు సులభంగా చేకూరుతుంది. సన్నకారు రైతుల అభివృద్ధి పథకంలో ఈ రైతులకు అదనపు పరపతి కలుగజేయబడుతుంది. నాల్గవ ప్రణాళికా కాలంలో ఒక్కొక్క ప్రాజెక్టుకు అయ్యే సగటు వ్యయం రూ. 150.00 లక్షలు. ఆయా ప్రాజెక్టుకు ఉద్దేశించిన నిధులను భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక సంస్థకు అప్పగిస్తుంది. ఈ సంస్థను సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ అని వ్యవహరిస్తారు. ప్రతి ప్రాజెక్టు ప్రాంతంలోను పథకాన్ని అమలుపరచే నిమిత్తం ఈ సంస్థను ఏర్పాటు చేస్తారు. సాంద్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే నిమిత్తం సన్నకారు రైతులకు అదనపు పరపతి సమకూర్చడానికి అవసరమైన నిధులు ఇప్పుడున్న సహకార సంఘాలు, వాణిజ్య బ్యాంకువంటి పరపతి నిచ్చే సంస్థలద్వారా అందవలసి ఉన్నవి. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థకు కేంద్ర ప్రభుత్వంవారు కేటాయించిననిధులు ముఖ్యంగా, సహకార సంఘాల ఆపదనిధి, సహకార సంస్థలు మొదలైన వాటి సిబ్బంది సబ్సిడీ, సన్నకారు రైతుల అభివృద్ధిసంస్థ సిబ్బంది వీటికయ్యే ఖర్చుకోసం లభింపజేయబడతాయి.

శ్రీకాకుళం, నల్గొండ, కడప జిల్లాలలో సన్నకారు రైతుల అభివృద్ధి పథకాన్ని అమలుపర్చాలని ఆంధ్రప్రదేశ ప్రభుత్వం నిర్ణయించింది. 2.5 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు మాగాణి, 2.5 ఎకరాలనుంచి 8 ఎకరాల వరకు. కొన్ని మినహాయింపు సందర్భాలలో 10 ఎకరాల వరకు మెట్టభూమిని కలిగిఉన్న వ్యక్తిని ఈపథకం క్రింద సన్నకారు రైతుగా గుర్తించడం జరుగుతుంది.

పేదరైతులు, వ్యవసాయ కూలీలకు సంబంధించిన పథకం ప్రధాన ఉద్దేశం ఏమిటంటే పేద వ్యవసాయదారులు తోటల పెంపకం, పశువుల పెంపకం, పాడిపరిశ్రమ మొదలైన వాటిని చేపట్టడంద్వారా తమ చిన్న కమతాలను గరిష్ఠ పరిమితి వరకు ఉపయోగించుకోవడంలో వారికి సహకరించడమే. ఈ కార్యకలాపాలకు పరపతిని, మేలు

రకపు వ్యవసాయ పరికరాలను సమకూర్చడం ద్వారా అధిక ఆదాయాన్ని సంపాదించు కోవడానికి కృషిచేయడం జరుగుతుంది. వచ్చే నాలుగు సంవత్సరాలలో దేశమంతట 40 ప్రాజెక్టులను ప్రారంభించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ప్రాజెక్టుకు రూ. 100.00 లక్షల కేంద్రసహాయం లభిస్తుంది. ఈ ప్రాజెక్టులు ప్రధానంగా మార్కెటు ప్రాతిపదికగా పాడకందారు గిరాకీఉన్న ప్రాంతాలచుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. దాని వల్ల ఉత్పత్తి అభివృద్ధికి అవకాశం ఉంటుంది. ఒక హెక్టారు (2.5 ఎకరాలు) కంటె ఎక్కువ కమతంలేని పేదరైతులు. పొలంలోకి ఉండి తమ ఆదాయంలో 50 శాతం లేదా అంతకు ఎక్కువ ఆదాయాన్ని వ్యవసాయ కూలిద్వారా సంపాదించే వ్యవసాయ కూలీలు ఈ పథకం క్రిందికి వస్తారు. ప్రతి ప్రాజెక్టుకు, సంఘాల రిజిస్ట్రేషను చట్టం క్రింద చేర్చవలసిన ప్రత్యేక సంస్థ ఒకటి వుంటుంది. ప్రతి ప్రాజెక్టుకు లభించే నిధులు ఈ సంస్థవద్ద వుంచబడుతాయి. ఈ సంస్థ ముఖ్యంగా ఉపయోగకరమైన పనిని కల్పించడం ద్వారా కార్యక్రమములో పాల్గొనేవారి ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచ డంలో అనుసంధాన కర్తగా వ్యవహరిస్తుంది. విశాఖపట్టణం, నల్గొండ జిల్లాలలో ఈ పథకాన్ని అమలుపర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ రెండు పథకాలను రిజిష్టరు చేయబడిన సంఘాలైన సంస్థలు అమలు జరుపు తాయి. ఈ సంస్థలకు జిల్లా కలెక్టరు చైర్‌మెన్‌గా ఉంటారు. సంబంధించిన జిల్లా అధికారులతోపాటు జిల్లా పరిషత్తు చైర్‌మెన్, లాభానుభోక్తుల ప్రతినిధులు ఇరువురు వీటిలో సభ్యులుగా ఉంటారు. ఆ విధంగా సహకారోద్యమం మన ఆర్థిక కార్యకలపా లన్నిటికి వ్యాప్తమైయున్నది. ఇంతేకాక సహకార రంగానికి సంబంధించిన పెక్కు కార్యకలాపాలు వివిధరకాల వ్యవసాయ పరపతికోసమే ఉద్దేశించబడి కొనసాగుతున్నాయి. మనరాష్ట్రంలో సహకార కార్యకలాపాలు సంతృప్తికరంగా ఉన్నాయి. దీర్ఘకాలిక పరపతికి సంబంధించినంతవరకు అవి మిక్కిలి ప్రోత్సాహకరంగా వున్నాయి. స్వల్ప కాలిక పరపతి విషయంలో కార్యకలాపాలు చురుకుగా సాగటంలేదనే సంగతిని ఒప్పుకో వలసి వున్నది. అందుచేత స్వల్పకాలిక పరపతి వ్యవస్థను పటిష్ఠంచేసి పరపతిస్థాయిని ఇనుమడింప జేయడంకోసం సమైక్యంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇందు నిమిత్తం వాయిదా మీరిన బాకీల పరిస్థితిని మెరుగుపరచవలసి ఉన్నది. సహకార చట్టంలోని 71వ విభాగపు సవరణ గత సంవత్సరం అమలులోనికి వచ్చింది. ఇది బాకీలను సత్వరంగా వసూలు చేయడంలోను వాయిదా మీరిన దాకీలను తీర్చడంలోను ఎంతగానో తోడ్పడగలదు. స్థానిక వనరులను సమీకరించడం కోసం సహకార పరపతి వ్యవస్థను, ఒక శక్తివంతమైన సాధనంగా రూపొందించవలసిన అవసరం ఉన్నాది. సామాజిక, ఆర్థిక పురోగతి సాధించడంలోను మన ధ్యేయమైన సామ్యవాద సరళి సమాజ గమ్యాన్ని చేరుకోవడంలోను సహకార సంస్థలు శక్తివంతమైన క్రియాశీల సాధనాలుగా ఉపకరించేటట్లు చేయాలంటే ఆ సంస్థల నిర్వహణలో ప్రధానంగా నూతనమైన విధానము ఒకటి ప్రవేశపెట్టవలసి వున్నది. సహకారోద్యమం మొట్టమొదట దోపిడీని అంత మొందించేందుకు అనువైన సాధనోపాయంగా ఎంచుకొన్నప్పటికి అది దోపిడీకి దోహద

కారి అయ్యేసాధనంగా పరిణమించింది. కాబట్టి అస్తవ్యస్తమైన ఈ పరిస్థితిని తొలగించి, ఆర్థిక పురోగతి, సాంఘిక న్యాయమువంటి లక్ష్యసాధనకై ఉపకరించే మహత్తరమైన సాధనంగా సహకార సంస్థలను తీర్చిదిద్దే ప్రయత్నానికి అంకితమైపోయి మనమంతా మనః పూర్వకంగా కృషి చేయవలసి వున్నది.

సహకార చట్టంలో కొన్ని సవరణలుచేసి గత సంవత్సరంనుంచి అవి అమల్లోనికి తేబడినవి. ముఖ్యంగా యెవరైనా ఒక వ్యక్తి వరుసగా రెండుసార్లు సంఘం డైరెక్టరుగా వుంటూ మూడవ పర్యాయం ఆ పదవికి జరిగే ఎన్నికల్లో పోటీ చేయరాదనే నిబంధన కొందరు మాత్రమే సహకార సంస్థలను తమ గుత్తాధిపత్యం క్రింద వుంచుకోవాలనే ధోరణిని అరికట్టడానికి తోడ్పడగలదు.

అయితే సహకార సంఘాలు సమాజమందలి బడుగువర్గాల ప్రయోజనాలకు తోడ్పడేటట్లు చూడడంలో మరికొన్ని చర్యలు ఏవైనా అవసరమౌతాయా అనే విషయాన్ని దృష్టియందుంచుకొని మనం పరిస్థితిని సమీక్షించవలసి వున్నది. ఆదిలో పై లక్ష్యానికి దోహదంచేసిన నిబంధనలను కొన్నింటిని తిరిగి పరిశీలించవలసి వున్నది. ఉదాహరణకు తగు అర్హతలుగల వ్యక్తిని ఎవ్వరినైనా సభ్యుడుగా చేరుటకు సంఘము నిరాకరించరాదనే నిబంధన ఏదైనా సహకారసంఘం ఒకానొక వర్గంయొక్క ప్రయోజనాలను మాత్రమే తీర్చే సంస్థగా పనిచేయాలనే లక్ష్యానికి అవరోధం కాగలదు. అయినప్పటికి ఇటీవల పరిణామాల దృష్ట్యా ఏదైన ఒక ప్రత్యేకమైన ప్రయోజనం లేదా కార్యం నిమిత్తం అంటే రిక్షా నడుపువారు, రజకులు, నేతపనివారు మొదలైనటువంటి బడుగు వర్గాలకోసం లేదా కొన్ని ప్రజలులను నడపడంకోసం సహకార సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లయితే వారి ప్రయోజనాలను పరిరక్షించేందులకు సంఘ సభ్యత్వాన్ని ఈ ప్రత్యేక వృత్తులవారికి లేదా బడుగు వర్గాలకు మాత్రమే పరిమితం చేయడం అవసరం కాగలదు.

శాసన నిబంధనలను ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణంగా మలచుకొన్నప్పటికి అవి సహకార వ్యవస్థకు ఆధారభూతంగా మాత్రమే ఉపకరించగలవు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తూ తగు పర్యవేక్షణ జరిపే సాధనంగా తోడ్పడగలదు. ఈ రెండు విషయాలలోను ఇంకా ఎంతో కృషి చేయవలసి వున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చును. ఇందునిమిత్తం ప్రభుత్వం సర్వదా కృషిచేస్తూనే ఉండగలదు. ప్రభుత్వం పై విధంగా చేసినప్పటికీ కొన్ని స్థూలమైన సాంఘిక లక్ష్యాలు సాధించడంలో సహకార వ్యవస్థ జయాపజయాలు చివరకు అందులో సభ్యులుగా వున్న వారి కృషి, దీక్షపై ఆధారపడి వుండగలవు. ఏ పక్షానికి చెందిన వారైనా, ఏ స్థాయిలో పనిచేస్తున్నవారైనా, ప్రజానాయకులు ఈ విషయంలో ప్రత్యేకమైన, గురుతరమైన బాధ్యత వహించవలసి వున్నది. వారి సహకారంతోనే మనం సహకారోద్యమాన్ని మరింత పటిష్ఠంచేసి, బలహీన వర్గాలకు తోడ్పడేందుకు అనువైన నూతన విధానాని రూపొందించడానికి వీలుకాగలదని ఆశిసున్నాను.